వాసులే
గత వారంరోజుల్లో వెలువడ్డ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

ఆర్సీబీ అతివల్లే 'చిన్నస్వామి' తొక్కిసలాట

125 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్: బీహార్ సిఎం

5

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 167 పేజీలు: 10+4 వెల: 6.50

# విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్టు

కెటిఆర్ డ్రగ్స్ బ్యాచ్‌పై విచారణ జరుగుతోంది..

లోకేశ్‌తో మీటింగ్ సంగతేమిటి?

కెసిఆర్‌ను కాపాడేందుకు కిషన్‌రెడ్డి చూస్తుండు

మాజీసిఎం అసెంబ్లీకి వచ్చి సూచనలు ఇవ్వాలి

బిసి రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుంది

ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్

క్షమాపణ చెప్పు రేవంత్..
లేదంటే కోర్టుకు లాగుతా
-కెటిఆర్ 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లాగా తాము ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేయలేదని, చేయబోమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ఏం జరిగిందో వారి కుటుంబసభ్యులే బయటికి వచ్చి చెప్తున్నారని, తన సొంత ప్రయోజనాల కోసం కాకుండా తెలంగాణ ప్రయోజనాల కోసమే తాను ఢిల్లీకి వెళ్తున్నానని చెప్పు కొచ్చారు. రాష్ట్ర సమ స్యల పరిష్కారం కోసం ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్ హౌస్‌కి వెళ్లాలా? అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి >>2



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన సిఎం రేవంత్, మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు తదితరులు

2

## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

నూతన రైలు మార్గాలు మంజూరు చేయండి: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సిఎం రేవంత్ విజ్ఞప్తి



ఆ 14 గ్రామాల్లో ఎన్నికలు

## జరిగేనా?

అవి తమవేనని ప్రకటించిన మహారాష్ట్ర సర్కారు

సందిగ్ధంలో ఆదిలాబాద్ జిల్లా వాసులు

**హైదరాబాద్,జులై 17,ప్రభాతవార్త:** తెలంగాణలోని 14 గ్రామాలు తమవేనంటూ మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ చేసిన ప్రకటన సంచలనంగా మారింది. త్వరలో పంచాయితీ ఎన్నిలకు ఇటు ప్రభుత్వం ఇటు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో ఆదిలాబాద్ జిల్లాలోనని 14 గ్రామాలు మావే మహారాష్ట్రం సీఎం చేసిన ప్రకటనతోన అక్కడ స్థానిక ఎన్నికలు జరుగుతాయో లేదో అనే సందిగ్దత ఏర్పడింది. పూర్వం ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఈ గ్రామాలపై 1987 నుంచే వివాదం నడుస్తోంది. ఆ గ్రామాల్లో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పథకాలు అమలు చేస్తున్నాయి. ఈ వివాదంపై గతంలో కేకే నాయుడు కమిషన్ వేసినా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి చంద్రశేఖర్ బావన్కులే కీలక ప్రకటన చేశారు. 14 గ్రామాలను తమ రాష్ట్రంలో విలీనం చేసే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా విడిపోయిన తర్వాత ఆంధ్రా, తెలంగాణ మధ్య పలు గ్రామాలకు సంబంధించిన వివాదం ఇంకా నడుస్తూనే ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ముంపునకు గురయ్యే >>2

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతుల

## ఆత్మహత్యలు

పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు కృషి చేయాలి

కిసాన్ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బిజెపి చీఫ్ రాంచందర్ రావు



**హైదరాబాద్, జూలై 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, రైతుల సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్యంల్ల వల్ల రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు హాజరు అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర స్థాయి పదాధికారులు, జిల్లా ఇంఛార్జులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ రైతుల సమస్యల గురించి పట్టించుకోలేదని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్నాయని రైతుల శ్రేయస్సు గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన రైతు భరోసాను పూర్తిగా అమలు చేయలేదు. ధరణిని భూభారతిగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులకు ఉపశమనంగా మారాల్సిన ఈ వ్యవస్థను సమస్యల కూపంగా మార్చిందన్నారు. హైకోర్టు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాల నుంచి పంట నష్టపోయిన రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కానీ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను బహిర్గతం చేయాలని, రానున్న పంచాయతీరాజ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలంటూ పిలుపునిచ్చారు.



హ్యూస్టన్ క్వారంటైన్ కేంద్రం వద్ద భార్యతో శుభాంశు శుక్లా

## ఆనందం.. ఉద్విగ్నం.. అద్భుతం!

హ్యూస్టన్ క్వారంటైన్ వద్ద శుభాంశును కలిసిన భార్య, కుమారుడు

ఆయన ఇంటికి రాగానే ఇష్టమైన వంటలు చేస్తా: కామ్నా

**హ్యూస్టన్,జూలై 17:** 18 రోజుల పాటు అంతరిక్ష యాత్రను చేసిన వ్యోమగామి శుభాంశు శుక్లా ఎట్టకేలకు తన కుటుంబాన్ని కలుసుకున్నారు. హ్యూస్టన్‌లోని పునరావాస కేంద్రంలో భార్య కామ్నా, కుమారుడు కైశ్‌ను కలిసి ఆనందంతో వారిని హత్తుకున్నారు. అక్కడే జులై 23 వరకు క్వారంటైన్‌లో ఉండే శుభాంశు శుక్లా ఇంటికి వచ్చాక తనకు ఇష్టమైన ఆహారాన్ని వండేందుకు ఇప్పటికే ప్లాన్ చేసుకున్నట్లు ఆయన భార్య కమ్నా తెలిపారు. ఇప్పుడు శుభాంశు సురక్షితంగా భూమిపైకి తిరిగి వచ్చినందుకు >>2

పునరుత్పాదక ఇంధనమే

## ప్రత్యామ్నాయం



పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు, ఇతర ఇంధన ప్రాజెక్టుల అమలుకు ప్రాధాన్యమివ్వండి

మూడేళ్లలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు అవకాశం

రాష్ట్ర సర్కార్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** సౌర మరియు పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి గణనీయమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేయడంలో మద్దతు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలు రాబోయే మూడు సంవత్సరాలలో రూ.10,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలవని ఆయన అన్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ముఖ్యంగా కోల్ ఇండియా, ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ తెలంగాణ ప్రభుత్వంతో గణనీయమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేయడంలో భాగస్వామ్యం కావడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అయన లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌరఇన్సోలేషన్ జోన్‌లను ఉపయోగించి సౌరవిద్యుత్‌ప్లాంట్ల అభివృద్ధి, గ్రిడ్ స్థిరత్వం మరియు ఇంధన విశ్వసనీయతను పెంపొందించడానికి అధునాతన బ్యాటరీ శక్తి నిల్వ వ్యవస్థల విస్తరణ, ప్రీ ఫీజిబిలిటీ అధ్యయనాలు మరియు కీలకమైన బ్యాలెన్సింగ్ సామర్థ్యాన్ని అందించడానికి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల అమలు, రాష్ట్ర పిఎస్‌యులతో లేదా బొగ్గు కంపెనీలతో స్వతంత్ర ప్రాతిపదికన జాయింట్ వెంచర్ నమూనాలను ఏర్పాటు చేయడం వంటి కీలక ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ప్రాజెక్టు అమలును వేగవంతం చేయడానికి, స్థానిక ఆర్థిక ప్రయోజనాలను పెంచడానికి, ఈ ప్రాజెక్టులను విద్యుత్తుకు సరఫరా చేసే విద్యుత్తుకు ముందస్తు సాధ్యాసాధ్యాలు అవసరమని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులన్నింటికీ భూమిని సేకరించడం, వాటికి కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వ మద్దతు అవసరమని పేర్కొన్నారు. ఇదేసమయంలో ఈ ప్రాజెక్టులు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, మెరుగైన గాలి నాణ్యత, స్థిరమైనసహజ వనరుల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అంతేకాకుండా ఇవి ఉద్యోగ సృష్టి, నైపుణ్యాభివృద్ధి, మెరుగైన ఇంధన భద్రత మరియు సరసమైన విద్యుత్ యాక్సెస్, సమ్మిళిత వృద్ధిని మరియు అందరికీ మెరుగైన జీవననాణ్యతను అందించడంవంటి గణనీయమైన సామాజిక,ఆర్థిక ప్రయోజనాలను కూడాఅందిస్తాయని వివరించారు. ఈప్రాజెక్టులను ఫలవంతం చేయడానికి, రాష్ట్ర ప్రభుత్వం మరియు పియుసిల మధ్య నిర్మాణాత్మక మరియు సజావుగా సమన్వయం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ యొక్క గణనీయమైన పునరుత్పాదక ఇంధన సామర్థ్యం, కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుకూల వృద్ధికి అచంచలమైన నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని, ఈ సహకారం రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు, భారతదేశ స్థిరమైన ఇంధన పరివర్తనలో తెలంగాణను కీలక సహకారిగా ఉంచడానికి అవకాశాన్ని అందిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఎసిబి దాడులు

21 మంది ఏజెంట్లు గుర్తింపు


**హైదరాబాద్,జూలై17,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం ఏకకాలంలో దాడులను నిర్వహించింది. బీబీనగర్, సదాశివపేట, జడ్చర్లతో పాటు ఆయా జిల్లాల్లో కూడా తనిఖీలు చేపట్టారు. అయితే బీబీనగర్‌లో ఆధారాలులేని రూ.61,400లు టేబుల్‌డ్రాలో గుర్తించి స్వాధీనం >>2

## బనకచర్లపై రేవంత్, చంద్రబాబు కుట్ర

హామీలు అమలు చేయని కాంగ్రెస్: కెటిఆర్



**సిరిసిల్ల బ్యూరో, జూలై 17, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో నా కోసం మీరు పని చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకోసం పని చేస్తానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులతో స్థానిక సంస్థల ఎన్నికలపై కెటిఆర్ సమావేశం నిర్వహించి దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలో ఎవరు కూడ సంతోషంగా లేరని ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడ అమలు చేయలేదని ఆరోపించారు. బనకచర్లపై చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలు కలిసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బనకచర్ల మీటింగ్ అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కారని వారి కార్యాలయం ప్రకటించిన తరువాత కొద్దిపేటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బనకచర్లపై రేవంత్‌రెడ్డి అంగీకరించారని ప్రకటించినట్లు తెలిపారు. గురు శిష్యులు బాబు, రేవంత్‌లు నీళ్ల విషయంలో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. స్థానిక >>2



'స్థానిక' షెడ్యూల్‌లోగా

## మహిళలకు రూ.2500

ఆర్థిక భరోసా పథకం

**హైదరాబాద్,జులై 17,ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి కనిపిస్తోంది. అంతే కాకుండా బుధవారం స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు కూడా జారి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పెండింగ్ లో ఉన్న పథకాలను అమలు చేసే దిశగా అధికారులు కూడా కసరత్తు చేస్తున్నారు. దీనిలో భాగంగానే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్థిక భరోసా కింద ఇచ్చే రూ.2500కూడా సర్పంచ్ ఎన్నికల కంటే ముందే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆరు గ్యారెంటీలను వేగంగా అమలు చేస్తోంది. ఈ క్రమంలో.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే.. 18 ఏళ్లు నిండిన మహిళల ఖాతాల్లోకి నెలకు రూ.2500 ఆర్థిక సహాయం జమ చేసే కీలక పథకాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు >>2



## మురళీధర్‌రావుపై ఎసిబి విచారణ

**హైదరాబాద్,జూలై17, ప్రభాతవార్త:** అక్రమ ఆస్తులు కూడబెట్టాడనే ఆరోపణలపై మూడు రోజుల క్రితం అరెస్ట్ అయిన ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సీ మురళీధర్‌రావును మరింత లోతుగా విచారించాలి. ఏడురోజుల పాటు కస్టడి కోరుతూ.. గురువారం నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో పిల్ దాఖలు చేసింది. దీంతో శుక్రవారం విచారించనున్నట్లు సమాచారం. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. అయితే ఇటీవల ఏసీపీ సోదాల్లో ఆయన బినామీ ఆస్తులను గుర్తించడంతో >>2

## బనకచర్లపై అవినీతి 'మేఘా'లు!

మేఘా కృష్ణారెడ్డి జేబు కోసమే ఆ ప్రాజెక్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** రెండు తెలుగు రాష్ట్రాల్లో నీటి చుట్టూ రాజకీయ మంటలు రాజుకుంటున్నాయి. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏలాంటి ప్రయోజనం లేదని, కాంట్రాక్టర్ మేఘాకృష్ణారెడ్డి జేబులు నింపేందుకు గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును తెరమీదకు తీసుకొచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మేఘాకృష్ణారెడ్డి కోసమే బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకొచ్చారని, బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి లాభం లేదని,మేఘాకృష్ణారెడ్డి చేతికి బనచర్ల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టు అని వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల ప్రాజెక్టును తెర మీదకు తీసుకురావడం వెనుక మెఘాకృష్ణారెడ్డికి కాంట్రాక్టు ఇచ్చేందుకేనని, ఈ ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ప్రయోజనం లేకపోగా కేవలం >>2



గురువారం హైదరాబాద్‌లో మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత

ఎపికి ఎలాంటి ప్రయోజనంలేని బనకచర్ల

ఢిల్లీ మీటింగ్‌లో మొదటి చర్చ దానిపైనే

గోదావరి జలాలను రేవంత్ చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇచ్చిండు

టెలిమెట్రీస్టేషన్లు ఇదివరకే ఉన్నాయి

తెలంగాణ ప్రజల హక్కులను తాకట్టుపెడితే సహించం

అవసరమైతే ఢిల్లీలో పోరాటం: జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



అగ్నివీర్ కింద ఇండియన్ ఆర్మీలో నియామకం కోసం గురువారం భోపాల్‌లో నిర్వహించిన శారీరక పరీక్షల్లో పాల్గొన్న యువకులు

## ఆనందం.. ఉద్విగ్నం.. అద్భుతం!

>> సంతోషంగా ఉంది. ఇప్పుడు మేం భూమిపై మునుపటి జీవితాన్ని కొనసాగించడంపైనే దృష్టి పెడతాం. ఈ అద్భుత ప్రయాణం తర్వాత మేం మళ్లీ కలుసుకోవడమే మాకు పెద్ద పండుగ లాంటిది. అంతరిక్షంలో ఉన్నప్పుడు శుక్లా ఇంటి ఆహారాన్ని ఎంతగా మిస్ అయ్యాడో నాకు తెలుసు. ఇంటికి వచ్చాక తనకు ఇష్టమైన వంటకాలను చేసేందుకు నేను ఇప్పటికే సిద్ధం ప్లాన్ చేసుకున్నా అని కమ్నా తెలిపారు. శుభాంశు 18 రోజుల అంతరిక్షయాత్రలో తనతో మాట్లాడిన ఫోన్‌కాలే అత్యంత ఆనందగా అనిపించిందని కమ్నా తెలిపారు. స్పేస్ స్టేషన్‌కు చేరిన వెంటనే వచ్చిన శుభాంశు కాల్ అద్భుతంగా అనిపించింది. ఆయన స్వరం వినడం, సురక్షితంగా ఉన్నాడని తెలుసుకోవడం నాకు అన్నింటికంటే గొప్ప విషయం. లక్నోలోని త్రివేణి నగరంలో ఉన్న శుభాంశు ఇంటి చుట్టూ ఆయన ఫొటోలతో అభినందన సందేశాలతో పోస్టర్లు నిండి ఉన్నాయి. ఆయన కుటుంబ సభ్యులు ఆనందంతో ఉన్నారు. ఇదే మా సెలబ్రేషన్స్. దేశం నలుమూలల నుంచి వచ్చిన ఆదరణకు, ప్రేమకు మేం ఎంతో కృతజ్ఞతగా ఉన్నామని కామ్నా చెప్పారు. హూస్టన్‌లోని పునరావాస కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లా, బుధవారం సాయంత్రం తన కుటుంబాన్ని కలుసుకున్నారు. తన కుటుంబాన్ని కలుసుకోవడం ఇంటికి తిరిగి వచ్చిన అనుభూతి వచ్చిందని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. తన భార్యను, కుమారుడి హత్తుకున్న ఫొటోలను షేర్ చేశారు. ఇది సవాలుతో కూడిన ప్రయాణం. అందుకోసం నేను రెండు నెలలు క్వారంటైన్‌లో గడిపాను. క్వారంటైన్‌లో ఉన్న సమయంలో నా కొడుకు 8 మీటర్ల దూరంలో ఉండాల్సి వచ్చింది. నీ చేతులపై క్రిములు ఉంటాయని తన తండ్రిని తాకకూడదని నా కుమారుడికి చెప్పేవారు. నా దగ్గరకు వచ్చిన ప్రతిసారి నాన్నను తాకడానికి నేను చేతులు కడుక్కోవచ్చా అని అడిగేవాడు. అది చాలా కష్టంగా అనిపించేది. కొన్నిసార్లు మనం బిజీగా ఉంటాం. మన జీవితాల్లోని వ్యక్తులు ఎంత ముఖ్యమైన వారో మర్చిపోతుంటాము. ఈ రోజు నాకు ఎంతో ఇష్టమైన వారిని కలిశాను. అంతరిక్ష ప్రయాణాలు మాయాజాలంగా అనిపిస్తాయి. అయితే మనుషుల వల్లే అవి అలా మారాయని శుభాంశు రాసుకొచ్చారు.

## రేవంత్, చంద్రబాబు కుట్ర

>> ఎన్నికలు నిర్వహించాలంటే కాంగ్రెస్ భయపడుతుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడ సంతోషంగా లేదని కాంగ్రెస్ వాళ్లు కూడ గెలుస్తామని అనుకోలేదని అనుకోకుండ వచ్చిన అధికారంతో ఆగం అవుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎరువుల దుకాణాల ముందు చెప్పులు పెట్టి నిలుచుండే పరిస్థితి మళ్లీ వచ్చిందని గతంలో కెసిఆర్ సమయానికి ఎరువులను సిద్దంగా ఉంచారని గుర్తు చేశారు. కెసిఆర్ ఉన్నపుడు మధ్యమానేరు బ్రిడ్జి కింద కూడ నీళ్లు ఉండేవని ప్రస్తుతం ఎడారిని తలపిస్తుందన్నారు. కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలతో భూముల దరలు విపరీతంగా పెరిగాయని కెసిఆర్ ఇచ్చిన హామీలలో ఒకటికి రెండింతలు ఇస్తామని అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని పెర్కొన్నారు. తాను సిరిసిల్లకు వస్తే సంతోషపడుతానని ఒక్క రూపాయి పంచకుండ, మందు ఇవ్వకుండ గెలుపొందడం గర్వంగా ఉందని కెటిఆర్ తెలిపారు. పరిపాలన పరంగా సిరిసిల్లలో జరిగిన అభివృద్ది చారిత్రాత్మకమని చెప్పారు. సిరిసిల్లలో ఏ ఎన్నికయిన తిరుగులేదని ప్రతి కార్యకర్తకు, నాయకునికి అండగా ఉంటానని కెటిఆర్ భరోసా ఇచ్చారు. ప్రజలంత కెసిఆర్ నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారని ఇలాంటి పనికిమాలిన నాయకులు ఉంటారని తెలిస్తే అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రభుత్వాన్ని రీకాల్ చేసే అంశం పెడుతుండేనని తెలిపారు. బిఆర్ఎస్‌ను వదిలి పోయిన ఎమ్మెల్యేలు వస్తామంటే కెసిఆర్ తీసుకోవడం లేదని వెల్లడించారు. ప్రతి ఎంపిటిసీ, జడ్పిటిసీ అన్ని స్థానాల్లో మనమే గెలువాలని పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 269 జడ్పిటిసీ స్థానాల్లో బిఆర్ఎస్ గెలువబోతుందని ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజాశక్తికి భయపడాల్సిందేనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి సీటు కోసం పోటీ నడుస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్ బాక్స్‌లు తెరిస్తే కాంగ్రెస్ నాయకుల గుండెలు అదరాలన్నారు. అధికార పార్టీకి దీటుగా పని చేయాలని మన గెలుపే వారి బలుపుకు సమాదానం అన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలున్నాయని వాటిపై పోరాటు చేయాలని పిలుపునిచ్చారు. బిసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ బిసీ సోదరులను మళ్లీ మోసం చేస్తుందని పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది సాద్యమవుతుందని కెటిఆర్ తెలిపారు. బిసీలకు లక్ష కోట్లు పెడుతామని అనేక హామీలిచ్చి మర్చిపోయారని విమర్శించారు. బండి సంజయ్ బిసీ రిజర్వేషన్ల నుంచి మస్లీంలను తీసివేయాలని అంటున్నారని జనగణనతో పాటు కుల గణన చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ ఎంత సేపు మత విద్వేషాలు లేపడం తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో మనమే ప్రధాన ప్రతిపక్షమని బిసీ డిక్లరేషన్‌పై అందరికి అవగాహన కల్పించాలని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు నా కోసం పని చేశారని ఇపుడు మీ గెలుపు కోసం నేను పని చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, నాయకులు కొండూరి రవీందర్‌రావు, జిందం చక్రపాణి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షమాపణ చెప్పు రేవంత్.. లేదంటే కోర్టుకు లాగుతా: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి ఫైరయ్యారు. తనపై సిఎం తప్పుడు ఆరోపణలు చేశారని.. అందుకు క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో సిఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌ల పేరుతో అబద్దాలు ఆడుతున్నాడు. నాపై చేసిన అసత్య ఆరోపణలపై క్షమాపణ చెప్పాలి.. లేదంటే కోర్టులకు లాగుతా. చిట్‌చాట్‌లో నా మీద ఆధారాలు లేని ఆరోపణలు చేయడానికి ఢిల్లీకి వెళ్తున్నాడు. నా మీద డ్రగ్స్ కేసుల్లో దర్యాప్తు జరుగుతోందని చెప్పాడు. రేవంత్ రెడ్డిని నేను సూటిగా అడుగుతున్నా.. నా మీద ఏదైనా డ్రగ్స్ కేసు అయ్యిందా?, నీ దగ్గర కనీసం ఒక చిన్న రుజువు అయినా ఉందా?. నాకు డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్నట్లు ఏమైనా ఆధారాలు ఉన్నాయా?.. దమ్ముంటే వాటిని బయటపెట్టాలని సిఎం రేవంత్ కు సవాల్ చేస్తున్నా. చట్టపరమైన జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి రేవంత్ రెడ్డి ఈ చిట్‌చాట్‌ల ముసుగులో వ్యక్తిత్వ విధ్వంసానికి పాల్పడుతున్నాడు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మహిళలకు రూ.2500

>> విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇది ప్రభుత్వ ప్రధాన హామీలలో ఒకటైన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాబోయే ఉప పథకం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది మహిళలకు గణనీయమైన ఆర్థిక భరోసాను అందించడంతో పాటు, రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలాన్ని చేకూర్చనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమ హామీలను అమలు చేయడంపై దృష్టి సారించింది. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్) వంటి పథకాలు అమల్లో ఉన్నాయి. ఇటీవల.. ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా ప్రారంభమై, పలువురు లబ్ధిదారులకు మొదటి విడత నిధులు అందాయి. రెండో విడతలో స్థలం లేని వారికి అవకాశం కల్పిస్తారు. వీటితో పాటు.. ఇప్పుడు మహిళలకు నేరుగా ఆర్థిక సాయం కింద నెలకు రూ.2500 అందించే పథకం అమలుపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ పథకానికి 18 నుంచి 55 ఏళ్లు నిండిన మహిళలు అర్హులు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన కుటుంబాల్లోని మహిళలను ఈ పథకానికి ఎంపిక చేయనున్నారు. అయితే.. ప్రభుత్వ పింఛను (వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛను వంటివి) పొందని కుటుంబాల్లోని మహిళలకే ఈ సహాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## ఎసిబి విచారణ

>> మురళీధర్‌రావును వాటిపై ఆరా తీయాలని భావించింది. విచారణలో మరెన్నో అక్రమ ఆస్తులు వెల్లడయ్యే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంజనీర్‌గా ఉన్న సమయంలో కోట్లాది రూపాయాలు అవినీతికి పాల్పడ్డారని కోర్టుకు వివరించారు. ఆయనతో పాటు బంధువుల నివాసాల్లో 11 ప్రాంతాల్లో ఏసీబీ దాడులు చేయడంతో డ్యాకుమెంట్లు, కీలకాధారాలు లభ్యమయ్యాయని పేర్కొంది. స్థిరాస్తులు, విలువైన వస్తువులు వెలుగుచూశాయి. సుమారు రూ. మూడు కోట్ల విలువైన కొండాపూర్‌లోని విల్లా, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ, బేగంపేట,కోకాపేటతో పాటు ఆయా ప్రాంతాల్లో కోట్ల విలువైన ఫ్లాట్లు సమాకూర్చుకున్నారని తెలిపారు. ఇంకా కోదాడలో అపార్టుమెంట్, హైదరాబాద్‌లో నాలుగు రెసిడెన్సియల్ ఓపెన్ ప్లాట్లు, వరంగల్‌లో భారీ నిర్మాణం,జహీరాబాద్‌లో సోలార్ ప్రాజెక్టు,మోకిలాలో 6,500వేల గజాలభూమి ఉందని వెల్లడించారు. విచారణలో మరెన్నో ఆస్తులు వెలుగులోకి రావొచ్చని ఏసీబీ భావిస్తుంది.

### వారం - వర్జ్యం

18-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
అష్టమి సా.5.00
అశ్వని రా.2.13
వర్జ్యం : ఉ.11.10-12.40
దు.ఉ.8.20-9.12, 2) మ.12.40-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**వృషభం :** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**మిథునం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**సింహం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**కన్య :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** బంధువులతో అకారణంగా విరోధాల ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**ధనుస్సు:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మకరం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

## కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

### కేంద్ర ఐటి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సిఎం రేవంత్ విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (ఏఎస్ఐపి) ప్రాజెక్ట్, మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్‌కు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైల్ భవన్‌లో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు నిలీది 2.0 పథకం కింద తెలంగాణ వినతిని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

**రీజినల్ రింగ్ రైలు.. డ్రైపోర్ట్‌బందరు ఓడ రేవు అనుసంధాన మార్గాలు**

తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని... ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను సీఎం రేవంత్ కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు,ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్ ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సీఎం అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలు మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా వికారాబాద్-కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు, కల్వకుర్తి-మాచర్ల (100 కి.మీ.అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు, డోర్నకల్-గద్వాల (296 కి.మీ.అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్-మిర్యాలగూడ (97 కి.మీ.అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్టు

>> హస్తిన పర్యటన రెండోరోజు కొనసాగింది. గురువారం ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ చిట్‌చాట్‌లో కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దుబాయ్‌లో మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడు కేదార్ డ్రగ్స్ తీసుకుని చనిపోయాడని సీఎం రేవంత్ అన్నారు. దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టును తెలంగాణకు తెప్పించినట్లు తెలిపారు. కేటీఆర్ గంజాయిబ్యాచ్అని.. అతని చుట్టూ ఉండేవాళ్లు డ్రగ్స్ తీసుకుంటారని ఆరోపించారు. డ్రగ్స్ తీసుకునే కేటీఆర్‌తో తానేం మాట్లాడతానని ఎద్దేవా చేశారు. వైట్ ఛాలెంజ్ విసిరితే పారిపోయిన వ్యక్తి కేటీఆర్ అంటూ చురకలు అంటించారు. డ్రగ్స్ పై మాట్లాడకుండా కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకుంది కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు. గంజాయ్ బ్యాచ్‌కు నేను భయపడను, భయపడి ఉంటే నేను రేవంత్‌రెడ్డి అవుతానా? అని విరుచుకుపడ్డారు. ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేష్ ను కేటీఆర్ రహస్యంగా ఎందుకు కలిశారు?, అర్ధరాత్రి వేళ లోకేష్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు చేశారు?.. ఇలా లోకేష్ తో మూడుసార్లు కేటీఆర్ ఎందుకు కలవాల్సి వచ్చింది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కాపాడేందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని తేల్చి చెప్పారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని ఆరోపించారు. బేతుకమ్మ చీరలు, కెసిఆర్ కిట్ మినహా పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు రాయడం ఆపేసి, ఒక ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ముస్లిం రిజర్వేషన్లను స్వాతంత్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయని, ముస్లింలకు బిసిఇ గ్రూపులో రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. బిజెపి రాష్ట్రాల్లోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, గుజరాత్, యూపి, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు ఉన్నాయని చెప్పారు. బిజెపి రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేసిన తర్వాతే కిషన్ రెడ్డి మాట్లాడాలని సూచించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని వెల్లడించారు. కిషన్ రెడ్డి లేఖలు రాయడం కాదని ప్రణాళికతో ముందుకు రావాలని, కిషన్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. సిఎంల భేటీలో 3 అంశాల పరిష్కారానికి వచ్చాయని, బనకచర్ల సహా అన్ని అంశాలపై అధ్యయన కమిటీ వేశామని చెప్పారు. కమిటీ పరిష్కరించలేని అంశాలపై సిఎంలం మళ్లీ చర్చిస్తామని, నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని అన్నారు. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధించాలనే ప్రతిపాదన ఉందని పేర్కొన్నారు. కాగా, ప్రతిపక్షనేత పదవీ ఇవ్వాలని కెసిఆర్ ను కెటిఆర్ అడుగుతున్నారని తెలిపారు. కెటిఆర్ కోరికను కెసిఆర్ ఒప్పుకోవడం లేదని, సొంత వివాదలతోనే కెసిఆర్ కుటుంబానికి సరిపోతుందని, కెటిఆర్ నాయకత్వాన్ని ఎమ్మెల్సీ కవిత ఒప్పుకోవడంలేదని పేర్కొన్నారు. ముందు ఆయన కుటుంబం అంతా ఒక తాటిపైకి రావాలని, ఆ తర్వాత రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించాలని హితవు పలికారు. ఇడి కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పాలని పేర్కొన్నారు. కేసుల విషయంలో తాను అనవసర హడావుడి చేయబోనని, కానీ కేంద్రం ఈ విషయంలో తలదూర్చుతూ అడ్డ పడుతోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని తాము అధికారంలోకి వచ్చాకే అరెస్టులు చేస్తున్నామని అన్నారు. విలన్లు క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారని, ప్రతిపక్ష నేతగా మాజీ సిఎం కెసిఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చునని, రాష్ట్రం కోసం కెసిఆర్ పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు పేర్కొన్నారు. శాఖపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావు అని ఓ ప్రశ్నకు సమాధానంగా అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మా వ్యూహం మాకు ఉంది అని రేవంత్ పేర్కొన్నారు. 2018లో కెసిఆర్ పంచాయితీరాజ్ చట్టంలో మార్పులు చేశారని, 50 శాతం రిజర్వేషన్లు వద్దని చట్టంలో మార్పులు చేశారని ధ్వజమెత్తారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని, ఆర్డినెన్సుపై అవగాహన లేకుండా చాలామంది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్‌ను కాపాడేందుకు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అందుకే కాళేశ్వరంతోపాటు ఫోన్ ట్యాపింగ్ కేసులను సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని,ప్రస్తుతం 65 కార్పొరేషన్లను రెండేళ్ల పదవీకాలంతో నియమించామని తెలిపారు.



భారీ వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలతో అమర్‌నాథ్ యాత్రను నిలిపివేశారు. ఈ క్రమంలో అనంతనాగ్ జిల్లా అమర్‌నాథ్ యాత్ర మార్గంలో బారీ కేడ్లను ఏర్పాటు చేసిన భద్రతా సిబ్బంది.

## బనకచర్లపై అవినీతి 'మేఘా'లు!

>> మేఘా కృష్ణారెడ్డి ప్రయోజనం కలిగించే ప్రణాళిక ఉందన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా...మీ సోదరిగా ఆంధ్రా పొలాలకు సాగునీరు అందాలని కోరిక నాకూ ఉంది, కానీ బనకచర్ల ప్రాజెక్టు ఇప్పటికే నీళ్లు వస్తున్న ఆయకట్టుకు మళ్లీ నీళ్లు ఇచ్చేటటువంటి ప్రాజెక్టును డిజైన్ చేశారు తప్ప ఇందులో కొత్తదనం లేదన్నారు. ఏపీలో ఇప్పటికీ కూడా నీళ్లు రానటువంటి ప్రాంతాలకు నీళ్లు రావాలని సోదరిగా నేను కోరుకుంటున్నాని చెప్పారు. కానీ ఈ బనకర్ల ప్రాజెక్టు ఓ కుట్రపూరితమైన ప్రాజెక్ట్, కాంట్రాక్టర్ల కోసం కడుతున్న ప్రాజెక్టు.దాంట్లో వచ్చేటటువంటి కమీషన్ల కోసం కడుతున్న ప్రాజెక్టు అని చెప్పారు. ఇవ్వాల నేను సవాల్ విసురుతున్నానని, కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టు మేఘాకృష్ణారెడ్డికి ఇవ్వడం జరుగుతుందన్నారు. మేఘాకృష్ణారెడ్డి కంపెనీ నుంచి తనకు వచ్చేటటు వంటి వాటా కోసం మన భవిష్యత్తును గోదావరి జలాల మొత్తాన్ని తాకట్టు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ వచ్చారని పేర్కొన్నారంటూ ఢిల్లీలో ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశంపై వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లింది మేఘా కంపెనీ కోసం మేఘా కంపెనీ రూ.85వేల కోట్ల ప్రాజెక్టులో తనకు వచ్చే వాట కోసమేనని పేర్కొన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు,పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఇవన్నీ కూడా బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫీజుబులిటీ రిపోర్ట్‌ను రిజెక్ట్ చేశాయని, అయినా సిఎంల సమావేశానికి రేవంత్‌రెడ్డి వెళ్లి, తర్వాత బయటకు వచ్చి ఇదంతా అనధికార సమావేశం, ఇదంతా వట్టిదేనంటున్నారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణ హక్కులను కాలరాస్తున్నాడని, ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి గోదావరి నీళ్లను చంద్రబాబు గిఫ్ట్‌గా ఇచ్చారని కవిత మండిపడ్డారు. ఢిల్లీ మీటింగ్ లో బనకచర్లపై అసలు చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చ జరిగిందే బనకచర్ల మీద అని తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. రేవంత్ రెడ్డి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి అని, తెలంగాణ హక్కులను కాలరాస్తోన్న ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తన స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్ లో అని సీఎం చెప్తుంటారని, ఇంకా కాలేజీలోనే ఉన్నాననుకొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను కట్టబెట్టారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో శాలువాలు కప్పుకొని సన్మానం చేయించుకొని రేవంత్ రెడ్డి బలికా బక్రా అయ్యారని, ఆయన ఏం అయినా నష్టం లేదు కాని ఇక్కడ బలి అయ్యేది తెలంగాణ ప్రయోజనాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మీటింగ్ లో నాలుగు విజయాలు సాధించానని రేవంత్ చెప్పుకుంటున్నారని.. అందులో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని.. కేఆర్ఎంబీ ఏపీలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.చంద్రబాబుకు రేవంత్ సద్దిమోస్తున్నారని, తెలంగాణ జాగృతి పక్షాన న్యాయపోరాటం చేసి బనకచర్లను ఆపితీరుతామన్నారు.బనకచర్లపై చర్చించేందుకు ఢిల్లీకే వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ అఫీషియల్ మీటింగ్ కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం బనకచర్లపై సరైన రీతిలో చర్యలు తీసుకోకుంటే కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామన్నారు. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని.. బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జనాభా లెక్కల నుంచి తీసేశానని.. ఆయన ఎవరో తనకు తెలియదన్నారు. ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు.

## కార్యాలయాలపై ఎసిబి దాడులు

>> చేసుకున్నారు. అదేవిధంగా జడ్చర్లలో రూ. 30,900, సదాశివపేటలో రూ.5500లు గుర్తించారు. వీటిపై ఎలాంటి ఆధారాలు చూపడం లేదని ఏసీబీ అధికారులు తెలిపారు. ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 21మంది ఏజెంట్లు ఉంటున్నట్లు గుర్తించారు. వీరితో రాయబారాలు చేస్తూ అవినీతికి పాల్పతున్నట్లు ప్రాథమికంగా ఏసీబీ వెల్లడించింది.

## గ్రామాల్లో ఎన్నికలు జరిగేనా?

>> అవకాశం ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారు. ఇది వివాదానికి కారణమైంది. ఈ గ్రామాల ప్రజలు తిరిగి తెలంగాణలో కలపాలని కోరుతున్నారు. గత కొన్నాళ్ల నుంచి ఈ వివాదం నడుస్తూనే ఉంది. ఇదిలా ఉంటే ఇప్పుడీ జాబితాలోకి మహారాష్ట్ర వచ్చి చేరింది. తెలంగాణలోని ఆ 14గ్రామాలు మావే అంటూ తాజాగా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అంతటితో ఆగక.. మహారాష్ట్ర అటవీశాఖ మంత్రి వాటిని విలీనం చేసే ప్రక్రియ ప్రారంభం అయ్యిందంటూ సంచలన ప్రకటన చేశారు. ఆ వివరాలు.. తెలంగాణమహారాష్ట్ర సరిహద్దులోని 14 వివాదాస్పద గ్రామాల అంశం మరోసారి తెర మీదకు వచ్చింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ.. ఆ గ్రామాలు మహారాష్ట్ర పరిధిలోకి వస్తాయని ప్రకటించారు. వాటిని మహారాష్ట్రలో విలీనం చేయాలని కోరారు. ముంబైలో బుధవారం జరిగిన అధికారుల సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. దీంతో ఈ 14 గ్రామాల అంశం మరోసారి తెర మీదకు వచ్చింది. ఇప్పటికే తమ ప్రభుత్వం విలీన ప్రక్రియ ప్రారంభించిందని.. ఆ 14 రాష్ట్రాల ప్రజలకు సంబంధించిన రికార్డులు తమ దగ్గర ఉన్నాయని మహారాష్ట్ర అటవీశాఖ మంత్రి చంద్రశేఖర్ బవాంకులే తెలిపారు. విలీన ప్రక్రియ గురించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. పూర్వం ఆదిలాబాద్ జిల్లాలో (ఇప్పటి కుమురంభీం జిల్లా) కెరమెరి మండలంలోని ముకద్దంగూడ, కోట, అంతాపూర్, పరందోలి, గౌరీ, బోలాపటార్, లెండిగూడ, ఏసాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, పాల్సగూడ, నారాయణగూడ, మహారాజ్ గూడ, శంకర్‌లోధి అనే 14 గ్రామాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఆ ప్రాంతం తమకు అనుకూలంగా ఉందని భావించిన మహారాష్ట్ర ప్రభుత్వం.. 1987లో ఈ గ్రామాలను చంద్రపూర్ జిల్లాలోని జివితి తాలూకాలో కలపడంతో వివాదం మొదలైంది.అప్పటి నుండి ఆ గ్రామాల్లో తెలంగాణ, మహారాష్ట్ర రెండు ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. ఒక్కో గ్రామానికి ఇద్దరు సర్పంచులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నారు. ఆ గ్రామాల ఓటర్లు రెండు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో ఓటు వేస్తారు. ఈ వివాదం పరిష్కరించడానికి రెండు ప్రభుత్వాలు కలిసి కేకే నాయుడు కమిషన్‌ని వేశాయి. ఆ కమిషన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు కూడా..ఆ 14 గ్రామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనివే అని చెప్పారు. దీంతో ఈ వ్యవహారంపై మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం ఈ కేసు పెండింగ్‌లో ఉంది.తాజాగా ఆ గ్రామాలు మహారాష్ట్ర పరిధిలోకి వస్తాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ వ్యాఖ్యానించడంతో మరోసారి ఈవివాదం తెర మీదకు వచ్చింది. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) ఎంపీ సంజయ్ రౌత్ స్వాగతించారు. కర్ణాటకమహారాష్ట్ర సరిహద్దులో ఉన్న 672 గ్రామాల విషయంలో కూడా మహారాష్ట్రలోకి తీసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు. మహారాష్ట్ర సీఎం వ్యాఖ్యల గురించి ఆదిలాబాద్ కలెక్టర్‌ని ప్రశ్నించగా.. ఆయన తనకు ఈ వ్యాఖ్యల గురించి సమాచారం లేదని తెలిపారు. మరి మహారాష్ట్ర సీఎం వ్యాఖ్యలపై తెలంగాణ సర్కార్ ఎలా స్పందిస్తుందో చూడాలి.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ విభాగం

జిల్లా కలెక్టర్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
**ఫారం-VI**
**ప్రాథమిక ప్రకటన**
(చట్టం 30/2013 నందలి సెక్షన్ 11(1) యొక్క రూల్ 19లోని సబ్ రూల్ (1) చూడగలరు)

LAO ఫైల్ నెం.: D/583/2024 తేది: .07.2025
ఫైల్ నం. G2/782/2024 తేది: 10.07.2025
గెజిట్ నం. MMD.10 తేది: 11.07.2025

ఇది ఇలా ఉండగా మేడ్చల్ మరియు గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్ మధ్య గేట్ నం. 247 వద్ద మనుష్య నిర్వహణలోని లెవెల్ క్రాసింగ్ కాకుండా రోడ్ అండర్ బ్రిడ్జి (RUB) నిర్మాణానికి ప్రజా ప్రయోజనార్థం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి గ్రామంలోని మొత్తం 504చ.మీ. (602.08 చ.గజాలు) భూమి అవసరమైనదని తెలంగాణ ప్రభుత్వం/మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ వారు భావించనైనది.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వారు ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పునర్నాశ్రయ ప్రయోజనం కోసం అడ్మినిస్ట్రేటర్‌గా నియమింపబడినారు. అందువలన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి గ్రామంలోని పైన పేర్కొనబడిన ప్రాజెక్ట్ కొరకు ఎక్కువ లేదా తక్కువగా 504 చ.మీటర్లు (602.08 చ.గజాలు) కొలత భూమి యొక్క ప్రామాణిక కొలత, దేని సవివర వివరణ ఈ క్రింది విధంగా ఉన్నదో ఆ భూమి భూసేకరణ నిమిత్తం అవసరమైన వాటి వివరాలు దిగువ ఇవ్వబడినవి.

**షెడ్యూల్**

జిల్లా : మేడ్చల్-మల్కాజ్‌గిరి మండలం : మేడ్చల్ గ్రామం : గుండ్లపోచంపల్లి

| క్ర. సం. | సర్వే నెం. | టైటిల్ యొక్క రకం | భూమి రకం | సేకరణ క్రింద ఏరియా | ఆసక్తి గల వ్యక్తుల పేరు మరియు చిరునామా | సరిహద్దులు (సర్వే నం.) ఉ | ద | తూ | ప | చెట్లు రకం | సంఖ్య | నిర్మాణాలు రకం | సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 28 | పట్టా | మెట్ట | 504 చ.మీ. (602.08 చ.గజాలు) | విజయ్‌కుమార్ షా | 28 | 28 | 28 | 27 | - | - | - | - |

భూసేకరణ పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం నెం.30/2013 యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల క్రింద సంబంధితులందరికి ఈ ప్రకటన జారీచేయడమైనది.

సదరు భూమి యొక్క ప్లానును జిల్లా కలెక్టర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, కీసర డివిజన్ కార్యాలయము నందు ఏదేని పని దినమున పనివేళల్లో తనిఖీ చేసుకోవచ్చును.

సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో ఇతర పనులను చేయటానికి రెవిన్యూ డివిజనల్ అధికారి, కీసర డివిజన్ మరియు వారి సిబ్బందికి భూమిలో ప్రవేశించి మరియు భూమి సర్వే, ఏ భూమిఅయిన లెవెల్స్ తీసుకోవడానికి త్రవ్వడానికి లేదా సబ్ సాయిల్‌లో బోరుకు మరియు ఇతర అవసరమైన అన్ని ఇతర చర్యలు చేయడానికి వారి పనికి సంబంధించిన సరైన విధంగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు అమలుకు సదరు చట్టం ప్రకారం తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్ అధికారమిచ్చారు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) ననుసరించి కలెక్టర్ గారి నుండి ముందస్తూ అనుమతి లేకుండా ఈ నోటిఫికేషన్ ప్రచురణ తేది నుండి సదరు భూమికి సంబంధించి ఏవేని వ్యవహారాలు, అనగా, అమ్మకం/కొనుగోలు వగైరాలను జరవరాదు లేదా ఎట్టి ఎన్‌కాంబరెన్స్‌లను సృష్టించరాదు.

ఈ భూసేకరణ పట్ల ఏదేని ఆక్షేపణ గల ఎవరేని ప్రయోజనం గల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద పొందుపర్చబడిన విధంగా ఈ నోటిఫికేషన్ ప్రచురణ తేది నుండి 60 (అరవై) రోజులలోపు తమ ఆక్షేపణలను జిల్లా కలెక్టర్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా/రెవెన్యూ డివిజనల్ అధికారి, కీసర డివిజన్ వారి సమక్షంలో దాఖలు చేయవలెను.

సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి కీసర డివిజన్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
సం/- కలెక్టర్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా

DIPR RO.NO: 391/LA/PP/Advt/Pub/2025-26

# గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే దేశానికి ఆరోగ్యం

## సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ అంటే కేవలం చిన్న గ్రూప్ కాదు, అధిక విప్లవం.. దేశ మహిళా శక్తి విప్లవం: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి / హుస్నాబాద్ రూరల్ / కోహెడ, జూలై 17, ప్రభాతవార్త:** నేటికీ అత్యధిక జనాభా గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తున్నారని...గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే మనం దేశం ఆరోగ్యంగా ఉంటుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా మంత్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకు, ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలలో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు రూ.28.95 కోట్ల చెక్కులను మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, కొండా సురేఖతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉంటే పరిసరాలు పచ్చదనంగా ఉండవన్నారు. ప్రతి మహిళ నాయకురాలుగా ఎదగాలన్నారు. సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ అంటే కేవలం ఒక చిన్న గ్రూప్ కాదని అధిక విప్లవం..భారత దేశ మహిళా శక్తి విప్లవం అన్నారు. ఎస్‌హెచ్‌జిని ఒక చిన్న సంస్థగా పరిగణించకండి అది ఒక ఉద్యమం అన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణలో ఊపందుకుంటుందన్నారు. నేను సిఎం రేవంత్‌రెడ్డి జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ మహిళల శక్తి సామర్థ్యాలు చూశానని పేర్కొ న్నారు. మానవ సేవ చేయాలని సంకల్పించినప్పుడు అదొక ఉద్యమంగా మారుతుందన్నారు. మానవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదుగా వస్తాయన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ రాజ్ భవన్‌లో స్టీల్ బ్యాంకుపై చెప్పినప్పుడు చాలా నచ్చిందన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను దూరం పెడితేనే అందరం ఆరోగ్యంగా ఉంటామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణ మంత్రి ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తూ రోడ్ల మీద ఎక్కడ చెత్త లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్‌ను దూరం పెట్టేలా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమన్నారు.

### ఎవరు అనారోగ్యం బారిన పడొద్దనే స్టీల్ బ్యాంక్ పంపిణీ: మంత్రి పొన్నం

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యం బారిన పడ కుండా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టానని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. ప్లాస్టిక్ విని యోగాన్ని దూరం పెడితే ఆరోగ్యా లను దూరం పెట్టినట్లేనని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం మంచి కాదని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చూపిస్తున్నా మన్నారు. ఎక్కడికి వెళ్లినా హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పైనే నాదృష్టి ఉంటుం దన్నారు. నియోజకవర్గంలో 160 గ్రామాలు ఉన్నాయి అన్ని గ్రామాలకు స్టీల్ బ్యాంకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గవర్నర్ రాజా కుటుంబం నుంచి వచ్చిన అలా ప్రవర్తించారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సేర్ప్ సీఈవో దాన కిషోర్, కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఆర్డీఓ రామ్మూర్తి, దివ్యా దేవరాజన్,పమేలా సత్పతి స్నేహ శబరీష్, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం గవర్నర్ మంత్రులు, మొక్కలు నాటారు.



స్టీల్ బ్యాంకును మహిళా సంఘాలకు పంపిణీ చేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు

# నేడు ఎప్‌సెట్-2025 మొదటి విడత సీట్ల కేటాయింపు

## మాక్ సీట్ అలకేషన్‌లో 77,154 మందికి కేటాయింపు
## అనంతరం వెబ్‌ఆప్షన్లలో 44,553 మార్పు
## 95,256 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు
## 94,354 మంది వెబ్‌ఆప్షన్లు

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభు త్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటిసారి విడత సీట్ల కేటాయింపు నేడు(శుక్రవారం) చేయనున్నారు. ఇందుకు సంబంధించి మొదటిసారిగా ఎప్ సెట్ అధికారులు మాక్ సీట్ అలకేషన్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మాక్ సీట్ అలకేషన్‌ను ఈ నెల 12న. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 77,154 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మాక్ సీట్ అలకేషన్‌లో సీటు పొందిన వారు తమ వెబ్‌ఆప్షన్లను మార్చుకోవడానికి ఈ నెల 15 వరకు అవకాశం కల్పించారు. మాక్‌సీట్ అలకేషన్‌లో భాగంగా సీటు పొందిన వారిలో 44,553 మంది తమ వెబ్ ఆప్షన్లలో మార్పులు చేసుకున్నారు. ఎప్ సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 6 నుంచి 10 వరకు కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా 94,354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఈ నెల 8తో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా.. సర్టిఫికెట్ వెరిఫికేషన్ గడువు ముగిసే నాటికి 95,256 మంది హాజరయ్యారు. గడువు ముగిసే లోపుగా 97,533 మంది స్లాట్ బుక్ చేసుకున్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన 94,354 మంది 59,31,279 వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రాష్ట్రంలో 83,054 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా వాటిలో మాక్ సీట్ అలకేషన్‌లో భాగంగా 77,154 సీట్లను కేటాయించారు. మరో 5900 సీట్లు ఖాళీగా ఉన్నాయి. సీట్ల కేటాయింపులో ఒక గవర్న మెంట్ కాలేజీలో 195 సీట్లు ఉండగా.. 119 సీట్లను (61.03శాతం) కేటాయించారు. 20 యూనివర్సిటీ కాలేజీల్లో 6108 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 5163 సీట్లను(84.53శాతం) కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1367 సీట్లు ఉంటే వాటిలో 1357 సీట్లను(99.26శాతం) కేటాయించారు. 149 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 75,384 సీట్లు అందుబాటులో ఉండగా70,515 సీట్లను(93.54శాతం) కేటాయించారు. మొత్తం 172 కాలేజీల్లో 83,054 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 77,154 సీట్లు(92.89 శాతం) కేటాయించారు. మరో 5900 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 16,905 మందికి సీట్లు కేటాయించ లేదని అధికారులు ప్రకటిం చారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 6021 మందికి సీట్లను కేటాయించారు. నేడు మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యా ర్థులు ఈనెల 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుం దని.. ఇప్పటికే అధికారులు ప్రకటించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# సిఎంకు వ్యతిరేకంగా భారీ ఫ్లెక్సీలతో కలకలం




## డిఆర్‌ఎఫ్, పోలీస్‌ల సహకారంతో తొలగింపు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూలై 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏటూజెడ్ అక్రమాలు అంటూ తీవ్రమైన ఆరోపణలతో కూడిన అంశాలతో బుధవారం అర్ధరాత్రి సికిందరాబాద్ జూబ్లీ బస్టేషన్ చౌరస్తాలో గుర్తు తెలియని వ్యక్తులు భారీ ఫ్లెకీ స ఏర్పాటు చేసి హోర్డింగ్‌కు తరలించారు. విష యం తెలుసుకున్న మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్ ఘటనా స్థలా నికి చేరుకొని పర్యవేక్షించారు. డి. ఆర్. ఎఫ్. టీమ్ సహకారంతో ఫ్లెక్సీని తొలగించారు. ముఖ్యమంత్రి సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా ఫ్లెక్సీని ఎవరు ఏర్పాటు చేశారని పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## హైబ్రిడ్ వరి విత్తనోత్పత్తిపై వ్యవసాయ 'వర్సిటీ సైంటిస్ట్‌కు ఫిలిప్పీన్స్ పేటెంట్

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిశోధనా డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మరాఠీ బలరాం పరిశోధనలకు గుర్తింపు లభించింది. హైబ్రిడ్ వరి విత్తనోత్పత్తిపై ఆవిష్కరణలకు ఫిలిప్పీన్స్ ప్రభుత్వ పేటెంట్ దక్కింది. ఇప్పటికే ఆయనకు భారత్‌తోపాటు, అమెరికా పేటెంట్ హక్కులు లభించాయి. ఫిలిప్పీన్స్‌లోని అంత ర్జాతీయ పరిశోధన సంస్థలో చేసిన పరిశోధ నలకు ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ ఆవిష్కరణ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు హైబ్రిడ్ వరి విత్తనాల ఉత్పత్తి పెంపునకు అవకశాం ఏర్పడుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) కార్యాలయం, సౌత్ బిల్డింగ్స్ డివిజన్, ఖైరతాబాద్, హైదరాబాద్
నిట్ నం. 12/2025-26/EE/PA to EE/D1/SBD/1084 తేది: 11.07.2025
పనిపేరు: 1. హైదరాబాద్, హైకోర్ట్ ప్రాంగణంలో వున్న ఎ-బ్లాక్ బిల్డింగ్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్ వద్ద మహిళల టాయిలెట్‌కు మరమ్మతులు మరియు పునర్నిర్మాణం (టరన్‌కీ) ECV: రూ.2,84,772.00. బయానా: రూ.2,848.00. (2) హైదరాబాద్, ఖైరతాబాద్, సౌత్ బిల్డింగ్స్ డివిజన్ ప్రాంగణంలో ఎస్టేట్ అధికారి యొక్క ఛాంబర్‌లో కలరింగ్ మరియు ఫాల్స్ సీలింగ్, టాయిలెట్ పునర్నిర్మాణం (టరన్‌కీ) (2వ పిలుపు) ECV:రూ. 2,45,277.00, బయానా: రూ.2,453.00. డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 11.07.2025 నుండి సా.6.00గం. ఆఫై. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 17.07.2025 మ.3.00గం. వరకు. బిడ్ తెరచు తేదీ, సమయం: 17.07.2025 మ.3.15గం. ఆఫై. EE (R&B) పేరు, చిరునామా: శ్రీమతి ఆర్.మాధవి, I/c EE (R&B) సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్. తదుపరి వివరాలు 'ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.eprocurement.gov.in in telangana వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.NO. 5173-PP/CL/ADVT/1/2025-26 తేది: 17.07.2025

# క్లీన్ ఎనర్జీ భవిష్యత్తుకు కేంద్ర, రాష్ట్రాల పరస్పర సహకారం అవసరం

## రాష్ట్రంలో క్లీన్, గ్రీన్‌ఎనర్జీ పాలసీని తీసుకొచ్చాం: మంత్రి శ్రీధర్

### ఢిల్లీలో ఉర్జా మంథన్‌లో పాల్గొన్న మంత్రి

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** భారతదేశ క్లీన్ ఎనర్జీ విషయంలో కేంద్రరాష్ట్రాల పరస్పర సహకారం అవసరం ఉందని పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జా మంథన్ 2025 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు.తెలంగాణ ప్రభుత్వ తరఫున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్(సిజిడి)లపై దృష్టి సారించి ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపాదనలు చేశారు. నగర గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్‌ల విస్తరణ విషయంలో హైదరాబాద్ నగరమే కాకుండా ద్వితీయ శ్రేణి పట్టణా లలో సిజిడిల నెట్‌వర్క్‌లను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. ఎల్ ఎన్‌జి స్టేషన్ల సంఖ్యను పెంచాలని, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలన్నారు. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీఅర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సిఎన్‌జి, ఎల్‌ఎన్‌జి టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహనిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణ వ్యవసాయ వ్యర్థాల సామర్థ్యాన్ని పెంచుకోవడం తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సిబిజి) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయ పడ్డారు. సిబిజి, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సిబిజి యూనిట్లను ఏర్పాటు చేయాలని అభిప్రాయ పడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పుపశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టుబడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని శ్రీధర్‌బాబు పునరుద్ఘాటించారు. ప్రోయాక్టివ్ విధానాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, పారిశ్రా మిక సంసిద్ధతతో, భారతదేశం క్లీన్ ఎనర్జీ పరివర్తనకు నాయకత్వం వహించడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.



# అళగేశన్ డిమోట్‌కు దారితీసిన బనకచర్ల వ్యతిరేకత

## అవినీతి, లైంగిక ఆరోపణలు వెల్లువెత్తినా గతంలో ఆయనకు బాసటగా కేంద్ర జలశక్తి

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** గోదావరి నది యాజమాన్య బోర్డు మెంబర్ సెక్రటరీ అళగేశన్ రంగస్వామిని ఎట్టకేలకు టెక్నికల్ మెంబర్‌గా డిమోట్ చేస్తూ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. అళగేశన్ రంగస్వామిపై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా కూడా ఆయనను కేంద్రజలశక్తి మంత్రిత్వ శాఖ కానీ, సిడబ్ల్యుసి కానీ తొలగించడానికి ససేమిరా అన్నది. అళగేశన్ జిఆర్ ఎంబిలో పనిచేసే మహిళా ఉద్యోగుల పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా వారిని అనేక విధాలుగా హింసిస్తున్నారని ఆరోపణలు కూడా వెల్లువెత్తినా కేంద్ర జలశక్తి శాఖ పెద్దగా స్పందించలేదు. అళగేశన్ అదే దోరణితో ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించడంతో ఆయనపై చర్యలు తీసుకోవడానికి కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ ముందుకు వచ్చింది.

తెలంగాణ మహిళా ఉద్యోగులు ఎందరో బాధితుల ఫిర్యాదు చేసినా లెక్కచేయని కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ భాగస్వామి చంద్రబాబు నిర్మించే ప్రాజెక్టుపై లేఖాస్త్రం సందించడాన్ని జీర్ణించుకోలేకపోయింది. బనకచర్ల నిర్మాణం కారణంగా తలెత్తే ప్రకృతి అసమతుల్యత, పోలవరం ప్రాజెక్టు సామర్థ్యాలు అన్ని మారిపోతాయని, కాబట్టి మళ్లీ అన్ని రాష్ట్రాల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అళగేశన్ లేఖలో ప్రస్తావించడం ఆయనపైచర్య తీసుకోవడానికి కారణమైంది. అదేవిధంగా బనకచర్లకు అనుమతులను వెంటనే నిలిపివేయాలని కేంద్రానికి కూడా వ్యక్తిగతంగా ఓ లేఖ రాశారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును అళగేశన్ రంగస్వామి వ్యతిరేకిస్తున్నారని, అతడిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని కేంద్ర జలశక్తిని డిమాండ్ చేసింది. అయితే, పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగిస్తే తాము తీవ్ర విమర్శలు ఎదురుకోవాల్సి వస్తుందని జిఆర్‌ఎంబి మెంబర్ సెక్రటరీ స్థాయి నుంచి అళగేశన్ రంగస్వామిని టెక్నికల్ మెంబర్ డిమోట్ చేస్తూ కేంద్ర జలశక్తి ఉత్తర్వులు జారీ చేసింది. అళగేశన్ రంగస్వామి స్థానంలో ఆర్ కె కనోడియాను సెక్రటరీగా నియమించారు. ప్రస్తుతం జిఆర్‌ఎంబి మెంబర్‌గా ఆయన ఉన్నారు. గోదావరినది నీళ్ళను పెన్నా బేసిన్‌కు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఇప్పటికే వివాదంగా మారింది. కేంద్రప్రభుత్వం బుధవారం ఇరు ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తేనే తెలంగాణ బనకచర్ల అంశం ఎజెండాలో ఉంటే తాము సమావేశంకు హాజరుకామని ఎజెండాను మార్పుచేయించింది.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O.A. No. 319 of 2025
ICICI BANK LIMITED ...Applicant
AND
VALLAPU ASHOK ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. VALLAPU ASHOKA
S/o. VALLAPU VENKATRAMANA
Age: 35 years; Occ: Private Service House No: 2
Bhasireddingaripalli, Jandrapeta Kamhamvaripalli, Maddipatla Chittoor, Andhra Pradesh - 517213,
Phone No. 9686012081
Also at:
VELLAPU ASHOKA
S/o. VALLAPU VENKATRAMANA
Age:35 years; Occ: Private Service C/o. OTHERS-PUBLICIS SAPIENT
Employee ID: 10142429
Plot No. 5 and 6, Block 45th Floor, Divyasree Trinity, Hitech City Layout Hyderabad-500081
Email Id: vallapuashok@publicissapient.com
Phone No. 9686012081
...Defendants
Please take the summons in the above O.A.No.319 of 2025 filed by the Applicant The Hon'ble for Recovery of money of Rs.27,74,347.22 Ps against you. Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA" Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 14-08-2025 at 10.30 a.m at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 09th of July, 2025
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O.A. No. 459 OF 2025
ICICI BANK LIMITED ...Applicant
AND
PUNAM KUMAR ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
Mr. Punam Kumar S/o. Madan Singh, Age: 44 Yrs; Occ: Pvt. Service, House No. 8-3-231 B, 280, 2nd Floor, Sri Krishnanagar Hyderabad- 500045. Mob: 9917051201, Email: Punamkumar80@gmail.com
Also at:
Punam Kumar S/o. Madan Singh Age: 44 Yrs; Occ: Pvt. Service C/o. Aparna Enterprises Ltd., 8-2-293/82/ A, Plot No. 1214, Road No. 60 Jubilee Hills, Hyderabad-500033. Mob: 9917051201
Also at:
Mr. Punam Kumar S/o. Madan Singh, Age: 44 Yrs; Occ: Pvt. Service, H.No. 12, Vill Sureti Jakhar Mahendragarh, Mahendragarh, Haryana- 123024 Mobile No. 9917051201
...Defendants
Please take the summons in the above O.A. No. 459 of 2025 filed by the Applicant for Recovery of money Rs. 22,67,474/-against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA" Telugu Daily, Hyderabad District Edition newspaper, and posted the matter on 13.08.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants, are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why the relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 13.08.2025 at 10.30 AM at Debts Recovery Tribunal-II, Ist Floor, Triveni Complex, Abids, Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the Application will be heard and determined your absence.
Given under my hand and seal of this Tribunal on this day 09th day of July, 2025.
(By order of the Court)
Asst. Registrar
Debts Recovery Tribunal- II
Hyderabab

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II,
at: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad.
O. A. No. 338 of 2025
Between:
Kotak Mahindra Bank Ltd., ...Applicant
And
Mr. Kumbam Tirupataiah & Anr. ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Mr. Kumbam Tirupataiah, S/o. K.Ramulu, Aged about 57 years, Occ: Business R/o. Plot No.145 SP, Nandhi Hills, Balapur, Hyderabad-500058. Also at: Mr. Kumbam Tirupataiah, R/o. H.No.6-96, Hanuman Temple, Tadoor, Uppunuthala Mandal, Nagarkurnool, Mahabub Nagar-509376.
2. Mrs. Kumbam Anjanamma, W/o. K.Tirupataiah, Aged about 52 years, Occ: House Wife, R/o. Plot No.145 SP, Nandhi Hills, Balapur, Hyderabad-500058. Also at: Mrs. Kumbam Anjanamma, R/o. H.No.6-96, Hanuman Temple Tadoor, Uppunuthala Mandal, Nagarkurnool Mahabub Nagar-509376. ...Defendant/s
Please take the summons in the above O.A. No. 338/2025 filed by the applicant for recovery of money of Rs.20,98,724.92/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 19/08/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 19/08/2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 14th of July, 2025.
(By order of the Court)
Signature of the Officer Authorised to Issue Summons

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II,
at: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad.
O. A. No. 339 of 2025
Between:
Kotak Mahindra Bank Ltd., ... Applicant
And
Mr. Amgothu Shekhar & Ors. ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Mr. Amgothu Shekhar, S/o. Amgothu Dasya, Aged about 32 years, Occ: Business R/o. H.No.18-7-525, Chatrinka New P.S.Kandikalgate, Bandlaguda, Hyderabad-500053. Also at: Mr. Amgothu Shekhar, R/o. H.No.8-6-1029-38/A, Road No.4, Venkata Ramana Colony, Hastinapuram, Hyderabad-500070. Also at: Mr. Amgothu Shekhar, R/o. Plot No.56/A, GFLR Venkataramana Colony Near Sai Baba Temple, Vanasthalipuram, Hyderabad-500070.
2. Mrs. Amgothu Umli, W/o. A.Dasya, Aged about 52 years, Occ: House Wife R/o. Plot No.56/A, GFLR Venkataramana Colony, Near Sai Baba Temple, Vanasthalipuram, Hyderabad-500070.
3. Mr. Amgothu Dasya, S/o. A.Seetyaa, Aged about 57 years, Occ: Business R/o. Plot No.56/A, GFLR Venkataramana Colony, Near Sai Baba Temple, Vanasthalipuram, Hyderabad-500070. ....Defendant/s
Please take the summons in the above O.A. No. 339/2025 filed by the applicant for recovery of money of Rs.40,33,515/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 19/08/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 19/08/2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 14th of July, 2025.
(By order of the Court)
Signature of the Officer Authorised to Issue Summons

వార్త

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది,
నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే!
-జార్జి హెర్బర్ట్

# 'ధరల' పాపం తలా పిడికెడు!

స న్యాయం నోక్కులేకనీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహారిస్తున్న తీరు. అదుపు ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే చెబుతున్నారు తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదేనన్నట్లుగా ఉంది. ముఖ్యంగా పండగ సీజన్‌లలో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఈసారిపండుగలు ఆరంభంకాకముందే ధరలు పెరిగిపోతున్నాయి. మొన్న తొలిఏకాదశి పండుగకు ముందు నుండే ధరలు పెంచేశారు. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్కడానికి కారణలేమిటి? కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలి? చర్యలు ఎవరు తీసుకుంటారు? దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న అన్నదాతలకు ధరవస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ఏమాత్రం గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళ లోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాములకు చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇందుకు ఉల్లిగడ్డ ధరలను ఉదహరించవచ్చు. రైతుల వద్ద ఉన్నప్పుడు పది, పదిహేను రూపాయలకు మించి అమ్ముడుపోకపోతే దళారుల వద్దకు చేరిన తర్వాత కిలో వంద రూపాయలకు చేరుకుంటుంది. రెండువందలకు అమ్మిన సందర్భాలు కూడా ఉన్నాయి. అన్ని సరుకుల ధరల పరిస్థితి అదే. ఇదేదో ఇప్పుడుకొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో ఇదే పరిస్థితి. రాను రాను పెరిగిపోతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. ఏ సరుకు ఎంత ధర అమ్మాలోవారే నిర్ణయిస్తున్నారు. చట్టంప్రకారం లైసెన్సులు పొందిన కొందరు నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యవసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతుల భద్రత కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపుచేయలేకపోవడం కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారంవైపు ప్రయత్నాలు చేయడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీ విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ, రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలోఎన్నిక కావాల్సిన రైతుల ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మొత్తం మీద మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజల చేత తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీచేసే సత్తా లేని వారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దాయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రంగా మిగిలిపోతున్నది. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతరప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇంచుమించు ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టిన రైతుబజార్లు సైతం దళారుల పాలైపోయాయనే చెప్పొచ్చు. ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుతాయో, ఎందుకు అలా జరుగుతుందో చెప్పలేనిపరిస్థితి. వాస్తవంగా గత రెండు, మూడేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో వరి ధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండుతున్నది. అంచనాలకు మించి దిగుబడులు వస్తున్నాయి. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కిలో అరవై రూపాయల వరకు దాటిపోయింది. వాస్తవంగా చూస్తే 2018-23 మధ్య ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారుగా భారత్ గుర్తింపు పొందింది. థాయిలాండ్, వియత్నాం, పొరుగునున్న పాకిస్థాన్ లాంటి తదితర దేశాల్లో బియ్యం ధరలు పెరిగాయంటే అర్థం చేసుకోవచ్చు. అందుకుఎన్నో కారణాలున్నాయి. కానీ సమృద్ధిగా పంటల దిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుపట్టడం లేదు. ఉప్పు, పప్పు, బెల్లాలేకాదు సామాన్యులకు అవసరమైన అన్ని సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పండుగల సీజన్ ముమ్మరం అయితే పరిస్థితి ఎలా ఉంటుందోనని అన్ని వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. మొత్తం మీద పెరిగినా, పెరుగుతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలుకూడా అల్లాడిపోతున్నారు. సమస్యలను ఇలానే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.



ఎవరిని ప్రశంసిస్తున్నాం అన్నది గొప్ప విషయం కాదు. ఎవర్ని నిందిస్తున్నాం అనేదే బాధాకరమైన విషయం.
విలియం ఆస్లర్



అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.
ఆడమ్ స్మిత్

# ప్రజావాక్కు



## ఒత్తిడి లేని శిక్షణా కార్యక్రమాలు జరగాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానోపాధ్యాయులకు జరుగుతున్న స్కూల్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శిక్షణా కార్యక్రమాలలో రిసోర్స్ పర్సన్ అయిన ఒక ప్రధానోపాధ్యాయులు ఒత్తిడికి లోనై గుండె పోటుతో మరణించారు. గతంలోకూడా ఉపాధ్యాయ శిక్షణాకేంద్రాలలో అనేకమంది ఉపాధ్యాయులు మరణించిన విషయం అందరికీ తెలిసిందే. శిక్షణా కార్యక్రమాలకు ఎవరికీ మినహాయింపు లేదు. అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని విద్యాశాఖ అధికారులు హెచ్చరికలు జారీచేయడంతో అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమాలకు హాజరై మృతి చెందుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు తప్పనిసరి చేయరాదు. తమకు ఇష్టమైతేనే ఉపాధ్యాయులు హాజరయ్యేందుకు వీలుగా మార్చాలి. ఉపాధ్యాయులకు ఒత్తిడి లేని శిక్షణా కార్యక్రమాలు జరపాలి. నిర్బంధ శిక్షణ కార్యక్రమాలు రద్దు చేయాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## నివేదికలలో నిజమెంత?

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదికలలో ఆదాయ అసమానతలు తగ్గాయి అని ఒక రిపోర్టు విడుదల చేసింది. మరి ఆ నివేదిక కరెక్ట్ అనుకుందాం. అట్లా అయితే మహారాష్ట్రలో గడిచిన సంవత్సర కాలంగా రైతు ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయి. ఇవ్వాళ దేశంలో ప్రతి రైతు అప్పుల ఊబిలో ఎందుకు కూరుకొని పోతున్నారు? ఇవ్వాళ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత దేశం రూపొందింది అని ప్రభుత్వాలు మీడియా సంస్థలు ఉదరకొడుతున్న నిజం ఆవ గింజ అంత మందం కూడా లేదు అనేది వాస్తవం.

- భారత అవినాష్, జనగామ

## ప్రతినిధులకు విద్యా అర్హతలు

ప్రజా ప్రతినిధులకు విద్యా అర్హతలు నిర్ణయించాలి. ప్రభుత్వ శాఖల పని తీరుపై పరిశీలించడానికి విద్య అవసరం. రాయడం, మాట్లాడడం కోసం విద్యా అవసరం. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాఅవసరం ఉంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ చైర్మన్‌కు విద్యాఅర్హతలు నిర్ణయించాలి. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

## ఫారెక్స్ నిల్వలు ఆర్థిక స్థిరత్వానికి పునాది

భారతదేశం తన ఆర్థిక ప్రయాణంలో మరో కీలక ఘట్టాన్ని చేరుకుంది. ప్రపంచంలో అత్యధిక విదేశీమారక నిల్వలు కలిగిన నాలుగవ దేశంగా భారత్ అవతరించడం దేశ ఆర్థిక బలాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఇటీవల ఆర్బీఐ ప్రకటించిన ప్రకారం, భారత ఫారెక్స్ నిల్వలు మళ్లీ 700 బిలియన్ డాలర్లకు చేరువయ్యాయి. ఇది జీవితకాల గరిష్టానికి మరింత దగ్గరగా ఉందని చెప్పవచ్చు. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువ పెరగడం, బంగారం ధరల పెరుగుదల, ఎగుమతుల వృద్ధి, విదేశీ పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్లలో స్థిరతవంటి అంశాలు ఈ పురోగతికి ప్రధాన కారణాలు. రూపాయి విలువలో స్థిరత్వం, దేశీయ ఆర్థిక వ్యూహాల ప్రభావం కూడా దీనిని బలపరిచాయి. భారీ ఫారెక్స్ నిల్వలు దేశ ఆర్థిక స్థిరతకు పునాది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## తక్షణమే జనాభా పెంచవలసిన పని లేదు

అమెరికా, చైనా వంటి అభివృద్ధి చెందిన, పారిశ్రామిక దేశాల్లో జననాల రేటు, యువత సంఖ్యతగ్గిపోతుంది. గనుక ఆంధ్రప్రదేశ్‌కి ఆ పరిస్థితి రాకూడదనీ, ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ముఖ్యమంత్రి చెబుతున్నారు గానీ భవిష్యత్తులో మనకు ఆ అవసరం ఏర్పడదు. అమెరికా దేశ జనాభా 34 కోట్లు యూపీ, బీహార్ రాష్ట్రాల అంత. అమెరికాలో కూడా నేడు నిరుద్యోగం పెరిగి పోతుందనేకదా, విదేశీయుల ప్రవేశంపై ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ ఎన్నో ఆంక్షలు విధిస్తున్నాడు. ఇక చైనా జనాభా 141 కోట్లు. విస్తీర్ణంలో మాత్రం మన దేశం ఆ దేశాలలో సగం కూడా లేదు. స్వాతంత్ర్యం పిమ్మట 40 కోట్ల లోపు వున్న మన దేశ జనాభా నేడు 143 కోట్లకు పెరిగింది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

## వింత ప్రయోగాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో, ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో వింత వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వం మూడు, నాలుగు, ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. ఇప్పటి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలను ప్రవేశపెట్టారు. పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలలోమార్పులు తీసుకురావాలనిభావించడం, అసలు పదవ తరగతికు ఏడు పేపర్లు, ఏడు సబ్జెక్టులకు ఎగ్జామినేషన్స్ ఎందుకు చేపడుతున్నారో అర్థం కావడం లేదు. దశాబ్దాలుగా ఆరు పేపర్లు ,ఆరు సబ్జెక్టుల విధానమే ఉన్నది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాధ్యత ఎవరిది? వేలెత్తి చూపేదెవరిని?

**రైల్వే భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి. భద్రతా విషయంలో ఎవరు బాధ్యత వహించాలో స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. రైల్వే కార్యాచరణ విభాగం నుండి వేరుగా ఒక స్వతంత్ర భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడం కూడా మంచి ఆలోచన. కొన్నిసార్లు ప్రజలు ప్రమాదకరమైన పనులను కూడా అలవాటుగా చేస్తారు. గేటు తెరిచి ఉన్నప్పుడు చాలా మంది డ్రైవర్లు దూసుకుపోతారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల్లో మార్పు రావాలంటే వారికి సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెప్పాలి. ఈ విధంగా సమగ్రమైన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. కడలూరులో ప్రాణాలు కోల్పోయిన వారిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు.**

డి జె మోహన రావు

త మిళనాడులోని కడలూరు జిల్లాలోని సెమ్మన్‌కుప్పంలో 8 జూలై 2025న రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద పాఠశాల వ్యాన్ ప్యాసింజర్ రైలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు విద్యార్థులు మరణించడం అత్యంత దురదృష్టకరం. ఇది భారతీయ రైల్వే వ్యవస్థలో భద్రతా లోపాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తుంది. ఇలాంటి ప్రమాదాలు మన దేశంలో కొత్తేమీ కాదు. గతంలో కూడా రైల్వే క్రాసింగ్‌ల వద్ద పాఠశాల బస్సులు, వ్యాన్‌లు ప్రమాదానికి గురైన ఘటనలు అనేకం ఉన్నాయి. 2014లో మెదక్ జిల్లాలోని మసైపేట్ ప్రమాదంలో పదహారు మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. కడలూరులో ఇది మానవ సహిత క్రాసింగ్ వద్ద జరిగినప్పటికీ ఇలాంటి ప్రమాదాలకు మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. గణాంకాలు చూస్తే భారతదేశంలో ఎక్కువ రైల్వే ప్రమాదాలు లెవెల్ క్రాసింగ్‌ల వద్దనే జరిగాయని తెలుస్తుంది. ముఖ్యంగా గేట్‌ను పర్యవేక్షించే సిబ్బంది తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించకపోతే ప్రమాదాలు జరుగుతాయి. గేటు వేయాల్సిన సమయంలో నిర్లక్ష్యంగా ఉండటం, నిద్రపోవడం వంటివి ప్రధాన కారణం. పై అధికారులు కూడా తమ సిబ్బంది పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించాలి. కొన్నిసార్లు రైల్వే ట్రాక్‌ల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలైన అండర్‌పాస్‌లు లేదా ఓవర్‌బ్రిడ్జ్‌ల నిర్మాణం ఆలస్యం కావడం కూడా ప్రమాదాలకు దారితీస్తుంది. ఇక రోడ్డు వినియోగదారుల విషయానికి వస్తే వారు కూడా రైల్వే నిబంధనలను తప్పకుండా పాటించాలి. కడలూరు ఘటనలో వ్యాన్ డ్రైవర్ తొందరపాటు ప్రదర్శించాడని కొందరు చెబుతున్నారు. పాఠశాల యాజమాన్యాలు తమ విద్యార్థుల రవాణా కోసం ఉపయోగించే వాహనాలు మంచి స్థితిలో ఉన్నాయో లేదో, డ్రైవర్లకు తగిన శిక్షణ ఉందో లేదో నిర్ధారించుకోవాలి. స్థానిక ప్రభుత్వాలు కూడా రైల్వే భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి. భారతీయ రైల్వే తన భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇప్పటికీ కొన్ని కీలకమైన లోపాలు ఉన్నాయి. మానవ సహిత క్రాసింగ్‌లు ఎక్కువగా మానవ సిబ్బందిపై ఆధారపడటం వల్ల వారి అలసట, ఏమరుపాటు, శిక్షణ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. చాలా లెవెల్ క్రాసింగ్‌లలో ఇంకా చేతితో పనిచేసే గేట్లు ఉండటం మానవ తప్పిదాలకు ఆస్కారం ఎక్కువ. అన్ని మానవ సహిత గేట్లకు సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానం లేకపోవడం కూడా ఒక పెద్ద లోపం. కడలూరులో జరిగిన ప్రమాదంలో ఇదే జరిగింది. గేట్‌కీపర్ల పనితీరును సరిగ్గా పర్యవేక్షించే వ్యవస్థ లేకపోవడం, సరైన కమ్యూనికేషన్ లేకపోవడం (కొన్నిసార్లు భాషా సమస్యల వల్ల), ఆధునిక భద్రతా సాంకేతికతలను పూర్తిగా ఉపయోగించకపోవడం వంటి కారణాల వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి విషా



దాలు జరగకుండా ఉండాలంటే రైల్వే శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా ఉన్న మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లన్నింటినీ తక్షణమే తనిఖీ చేయాలి. అక్కడ ఉన్న గేట్లు, సిగ్నలింగ్ వ్యవస్థలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూడాలి. వీలైనంత త్వరగా అన్ని లెవెల్ క్రాసింగ్‌లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. గేట్ కీపర్లకు, ఇతర సిబ్బందికి భద్రతా నియమాలపై మళ్లీ శిక్షణ ఇవ్వాలి. స్థానిక ప్రభుత్వాలతో కలిసి పెండింగ్‌లో ఉన్న అండర్‌పాస్‌లు, ఓవర్‌బ్రిడ్జ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. పాఠశాల వాహనాలను కూడా తప్పనిసరిగా తనిఖీ చేయాలి. మధ్యకాలికంగా అన్ని మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లను సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానం చేయాలి. ఎక్కువప్రమాదం ఉన్న చోట్ల ఓవర్‌బ్రిడ్జ్‌లు లేదా అండర్‌బ్రిడ్జ్‌లు నిర్మించాలి. ఆధునాతన హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. రిమోట్ మానిటరింగ్ ద్వారా లెవెల్ క్రాసింగ్‌లను పర్యవేక్షించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలుతీసుకోవాలి. దీర్ఘకాలికంగా, ప్రధాన మార్గాల్లో అన్ని లెవెల్ క్రాసింగ్‌లను పూర్తిగా తొలగించాలి. భద్రతా సాంకేతికతను నిరంతరం అభివృద్ధి చేయాలి. రైల్వేలో భద్రతా సంస్కృతిని పెంపొందించాలి. ప్రజలకు కూడా రైల్వే భద్రతపై నిరంతరం అవగాహన కల్పిస్తూ ఉండాలి. లెవెల్ క్రాసింగ్ ప్రమాదాలను తగ్గించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలి. కవాచ్ వంటి స్వదేశీ సాంకేతికతను దేశవ్యాప్తంగా విస్తరించాలి. కృత్రిమ మేధస్సును ఉపయోగించి ప్రమాదాలను ముందుగానే గుర్తించాలి. డ్రోన్‌ల నిఘా ఏర్పాటు చేయాలి. అధునాతన సెన్సార్ల ద్వారా పట్టాలపై అడ్డంకులను గుర్తించాలి. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించవచ్చు. అయితే ఈ సాంకేతికతలను ఉపయోగించడానికి ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. వాటిని నిర్వహించడానికి శిక్షణ పొందిన సిబ్బంది ఉండాలి. భద్రతా వ్యవస్థలు ఎంత బాగున్నా మానవ తప్పిదాలు జరిగే అవకాశం ఉంటుంది. డ్రైవర్లు గేట్లు ఎందుకు వేయరు? గేట్ కీపర్లు ఎందుకు నిద్రపోతారు? అనే విషయాలను అర్థం చేసుకోవాలి. ప్రజల్లో భద్రతా నియమాల పట్ల అవగాహన పెంచాలి. సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావచ్చు. రైల్వే భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి. భద్రతా విషయంలో ఎవరు బాధ్యత వహించాలో స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. రైల్వే కార్యాచరణ విభాగం నుండి వేరుగా ఒక స్వతంత్ర భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడం కూడా మంచి ఆలోచన. కొన్నిసార్లు ప్రజలు ప్రమాదకరమైన పనులను కూడా అలవాటుగా చేస్తారు. గేటు తెరిచి ఉన్నప్పుడు చాలా మంది డ్రైవర్లు దూసుకుపోతారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల్లో మార్పు రావాలంటే వారికి సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెప్పాలి. ఈ విధంగా సమగ్రమైన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. కడలూరులో ప్రాణాలు కోల్పోయిన వారిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు. ●

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం..బాధ్యతతో మెలగుదాం!

డాక్టర్. వై. సంజీవ కుమార్

ప్ర పంచంలోనే అత్యున్నతమైన నగరాలలో హైదరాబాద్ మహానగరం ఒకటి. కోటికిపైగా నివసిస్తున్న ప్రజలు, మరి అలాంటి మేటి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటం, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడం, సిగ్నల్స్ సరిగ్గా పనిచేయకపోవడం వంటి కారణాలు అందులో వాహనదారులు నియమనిబంధనలు పాటించకపోవడం. చాలా ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దుకాణాలు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టడం, తోపుడుబండ్లు రోడ్లపైననే నిలపడం వల్ల పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తుంది. వాహనాలు రోడ్ల మధ్యలో ఎదురెదురుగా నడిపిస్తున్నారు. విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. మరికొన్ని వాహనాలకు రద్దీగా ఉండే ప్రాంత్రాలలో రోడ్ల పక్కనే నిలిపివేస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుంటున్నాము, కొత్త మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్తూనే ఉన్నారు. అమలు ఎప్పుడు అనేది భేతాళుని ప్రశ్నల మిగిలిపోయింది. ట్రాఫిక్ అధికారులు ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెట్టి హెల్మెంట్ లేనివాళ్లకు చలాన్లు విధిస్తున్నారు. మరి ట్రాఫిక్ నియంత్రణకు ఎంత వరకు చర్యలు తీసుకుంటున్నారు అనేది ప్రత్యేక్షంగా చూస్తున్న వాళ్ళకే అర్థం అవుతుంది. ప్రజల నుంచి పన్నులు వసులు చేయడంఎంత ముఖ్యమో, ప్రజలకు అందించాల్సిన విధులు కూడా అంతే అవసరం. వాహనదారులు ఎవ్వరివాళ్ళే ఒకటే పెనాలిటీ కదా, ఎవ్వరు చూడడం లేదు కదా అనే నిర్లక్ష్య ధోరణి ఎన్నో అవాంతరాలకు దారి తీస్తుంది. పెనాలిటీ కట్టే వాళ్ళు ఏదో ఒక రూపంలో ఇతరుల నుంచే వసూలు చేస్తారు. అంటే వాళ్ళుచేసే తప్పులకు ఇతరులకు భారం అవుతుంది అనే ఆలోచన చేయకపోవడం శోచనీయం. అధికారులు ఫొటోస్ తీయడం జరిమానాలు విధించడం, వేసిన జరిమానాలు వసూలు చేయడమే కాకుండా, పది జరిమానాలు ఉన్న వాహనాలను సీజ్ చేయగలిగితే వాహనదారులలో మార్పు వస్తుంది. కేవలం డబ్బే ప్రదానం కాదు, ప్రాణమే ముఖ్యం అనేది ప్రతి ఒక్కరు గుర్తెరగాలి. చిన్నారులను



వాహనాలలో పాఠశాలలు తీసుకెళ్లే తల్లిదండ్రులు ట్రాఫిక్ నియామలకు తగ్గట్టు ప్రవర్తించకపోవడం ఆ చిన్నారులకు పెద్దవాళ్ళు చేసే చర్యలు సరైనవే అనే ఆలోచనలతో పెరుగుతారు. వాళ్ళు అలానే ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ఉంటారు. ఈ చిన్న విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచించకపోవడం పిలల్లకు పెనుశాపంగా మారుతుంది. వాళ్ళ నియంత్రణ కోల్పోయి ప్రయాణం చేస్తారు. అనుకోని ప్రమాదాలు జరిగితే బాధపడటం తప్ప ఇంకా ఏమి మిగలదు. రోడ్లపైన ఉండే జీబ్రా లైన్స్ గురించి కూడా చాలా మందికి అవగాహన లేకపోవడం అనేది ఆశ్చర్యకరమైన విషయాలే. ఉన్నతమైన చదువులు చదివినవాళ్లు, ఉన్నతమైన ఉద్యోగాలుచేస్తున్న వాళ్ళు సైతం జీబ్రా లైన్స్ మీద వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు బస్సు స్టాండ్ వద్ద ఆగకుండా రోడ్ల మధ్యలో నిలిపివేయడం వెనక ఉండే వాహనాలకు ఎంత తీవ్రమైన ఇబ్బంది అనేది గ్రహించకపోవడం కూడా ఆశ్చర్యకరమే అవుతుంది. ప్రజలు బస్సుస్టాండ్‌లో నిలువకుండా రోడ్ల మధ్యలో వచ్చి నిలబడం ఏకాల్సిన బస్సులు రోడ్ల మధ్యలో నిలువడం ఎందరికో ఇబ్బంది అని తెలిసినా కూడా అలానే ప్రవర్తించడం, ఫ్రీ లెఫ్ట్ వద్ద వాహనదారులు నిబంధనలు పాటించకపోవడం, ఎవ్వరికి వాళ్ల విపరీత ధోరణిలో వెళ్లడం ఆందోళన కలిగించే విషయమే. ట్రాఫిక్ అవగాహనా లేకుండా వాహనాలు నడపడం వలన ఇతర దేశాలలో, ఇతర రాష్ట్రాలలో హైదరాబాద్ నగరం మీద దురభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుంది. తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం అందరి నిర్లక్ష్య ధోరణికి అద్దంపడుతుంది. ప్రజలైనా, ప్రభుత్వమైనా వ్యాపార దృక్పథంతోకాకుండా సామజిక దృక్పథంతో ఆలోచిస్తే అనేక రకాల సమస్యలు రాకుండా నివారించే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నగర రోడ్ల అన్నిటికి ఒకవైపు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కలిపించి, మరోవైపు చిరువ్యాపారుల తోపుడుబండ్లకు అవకాశం ఇస్తే చాలావరకు ట్రాఫిక్ సమస్యలు నివారణ అవుతాయి. అన్ని ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సిబ్బందిని అధికంగా నియమించి నిరంతరం ట్రాఫిక్ పర్యవేక్షణ జరిపితే కొంత వరకు ప్రజలలో మార్పు తీసుకరావడానికి అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ నియమాల గురించి చిన్నతరగతి నుంచి కాలేజీ చదువుతున్న వారి అందరికి నిరంతరం ట్రాఫిక్ సమస్యలపట్ల అవగాహనాకలిపిస్తే వాళ్లలో బాధ్యతను పెంపొందించే అవకా శం ఉంటుంది. చిన్న ఆలోచన పెను మార్పులకు దారితీ స్తుంది. ట్రాఫిక్ నియంత్రణ ఎవ్వరికి వాళ్ల తీసుకునే చిన్న మార్పు. ●

# ఎరువుల కొరతకు కారకులెవరు?

డాక్టర్ మోటె చిరంజీవి

రా ష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యా యి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానే వచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేటు డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపరించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. కాంగ్రెస్ సర్కారు ఏడాదిలోనే రైతులకు మళ్లీ ఎరువుల కరువు తెచ్చింది. సరఫరాపై చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు, కుస్తీలు మొదటికొచ్చాయి. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టం చేసింది. ఉమ్మడి పాలనలో ఎరువుల కోసం రైతులు పడ్డ గోసకు గత ప్రభుత్వం చరమగీతం పాడింది. సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నది. సీజన్‌కు ముందే ఎరువులు తెప్పించి జిల్లా కేంద్రాల్లో నిల్వ చేయించి వానలు కురియగానే రైతులకు అందించింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్‌లకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-2024 లో సబ్సిడీని తగ్గించడంతో పాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత ఏడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 330 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఏపి గత ఏడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 540 డాలర్ల కు తగ్గింది. నిరుడు కంటే ఈ ఏడు 42శాతం మేరా తగ్గిందని చెప్పవచ్చు. డీఏపీ ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. పాస్పరిక్ యాసిడ్, అమోనియా ధరలు ఏడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్స రంతో పోలిస్తే ఈ ఏడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పోటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబర్ 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే, ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు



తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కొన్ని ఏళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరిగింది. తద్వారా రసాయన ఎరువుల వాడుకం కూడా పెరిగింది. సేంద్రీయ సాగును ప్రోత్సహించే పీఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బంది పడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ. 1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. ఈ పథకం అమలు ద్వారాక్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశ చూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు, ఎరువుల షాపుల ముందు క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి. ఎరువుల అవసరాలకు సంబంధించిన అంచనాలకు, వాస్తవ పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది. ఈ సీజన్‌లో అన్ని ఎరువులు కలిపి సుమారు 23లక్షల టన్నులు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. 2025 ఏప్రిల్‌నుంచి జూలై వరకు అన్ని ఎరువులు కలిపి 16.52 లక్షల టన్నుల మేర కంపెనీలు సరఫరా చేయాలి. ప్రస్తుతానికి 7.8లక్షల టన్నుల ఎరువులను మాత్రమే సరఫరా చేసిన కంపెనీలు 8.72 లక్షల టన్నులకు కోతపెట్టాయి. యూరియా కొరత రాకుండా గత ప్రభుత్వం రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి, ఆ మేరకు నిల్వ ఉండేలాచర్యలు తీసుకున్నది. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు తగ్గించినట్లు సమాచారం. అందుకే గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రములో ఇప్పుడున్న ప్రభుత్వం వ్యవసాయ విస్తీర్ణం పెరిగింది అని చెప్పుతున్నప్పటికీ అందులో వాస్తవం లేదు. ప్రస్తుత ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేది కాదు. ఏది ఏమైనాప్పటికీ కూడా లైన్లో నిలబడటం గాని, చెప్పులుపెట్టి ఎరువుల కోసం ఎదురు చూడటం గత ప్రభుత్వ హాయంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకు అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉండదు. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారాన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని మొసలి కన్నీరు కారుస్తుంది కేంద్రప్రభుత్వం. ఈఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మల్లుతున్నట్టువిశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ●

# ఆర్సీబీ అతివల్లే 'చిన్నస్వామి' తొక్కిసలాట




## కర్ణాటక హైకోర్టుకు సర్కారు నివేదిక

**బెంగళూరు, జూలై 17:** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ సభకు పోలీసుల అనుమతి తీసుకోకుండానే ప్రజలను ఆర్సీబీ ఆహ్వానించినట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు కర్ణాటక ప్రభుత్వం నివేదిక సమర్పించింది. 2009 నాటి నగర ఉత్తర్వుల ప్రకారం, పబ్లిక్ ఈవెంట్స్‌కు ముందుగా పోలీసుల నుంచి అధికారిక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆర్సీబీ కేవలం పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చింది. అనుమతి కోరలేదు. అందుకే పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పలుమార్లు పోస్టు పెట్టింది. జూన్ 4న ఉదయం 7:01 గంటలకు తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఆ తర్వాత ఉదయం 8 గంటలకు మళ్లీ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. అదేరోజు 8:55 గంటలకు, విరాట్ కోహ్లీ వీడియో సందేశం ద్వారా బెంగళూరు వాసులను వేడుకలకు ఆహ్వానించారు. 3:14 గంటలకు చివరి పోస్టులో విజయోత్సవ ర్యాలీ విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం దాకా సాగుతుందని పేర్కొన్నారు. ఇందులోనే ఆర్సీబీలో ఉచిత పాస్‌లు లిమిటెడ్ ఎంట్రీలో అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

అంతకు ముందు పోస్టులు ఆధారంగా చూస్తే ఈవెంట్‌కు అందరికీ ఉచితం విషయం అర్థమవుతోందని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో కర్ణాటక సర్కార్ వెల్లడించింది. ఆర్సీబీ చేసిన ఆ పోస్టలకు విపతరీతమైన స్పందన లభించిందని నివేదికలో పేర్కొంది. మొదటి పోస్టుకు 16 లక్షలు, రెండవ పోస్టుకు 4.26లక్షలు, మూడవ పోస్టుకు 7.6 లక్షలు, నాలుగోవ పోస్ట్‌కు 17 లక్షల వ్యూస్ వచ్చాయి. అంచనాలకు మించి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చారు. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు రద్దీ ఎక్కువగా ఉంది. అదే సమయంలో నిర్వాహకులు అకస్మాత్తుగా పాసులు అవసరమని ప్రకటించారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్నవారు గందరగోళానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో వేడుక నిర్వాహకులు గేట్లుతెరిచే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఆర్సీబీ, ఈవెంట్ నిర్వహణ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక క్రికెట్ అసోషియేషన్ మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణం అని నివేదికలో పేర్కొంది. ఈ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం జూన్ 5న ఉన్నతాధికారులను సస్పెండ్ చేసింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు.



# బిజెపి పక్షపాతి ఎన్నికల సంఘం: -రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,జూలై 17:** కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఎన్నికల సంఘం బిజెపికి పక్షపాతంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. బీహార్‌లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట ఓట్లను తొలగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇసి ఎలక్షన్ కమిషన్‌లా కాకుండా పూర్తిగా బిజెపి ఎలక్షన్ చోరీబ్రాంచ్‌గా మారిపోయిందని విమర్శించారు. అజిత్ అంజుమ్ అనే యూట్యూబర్ బీహార్ ఓటర్ జాబితాపై నిర్వహిస్తున్న సిరీస్‌ను పోస్ట్‌చేశారు. ఓటర్లకు సంబంధించిన వివరాలు తెలుసుకోకుండానే సంతకం చేసి జాబితా నుంచి తొలగిస్తున్న అధికారుల దృశ్యాలను అందులో షేర్ చేశారు. కాగా కేవలం 6.85శాతం ఓటర్లు మాత్రమే ఎన్యూమరేషన్ పత్రాలను నింపేవారు మిగిలి ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసి, ఎన్యూమరేషన్ పత్రాలను ఎన్నికల సంఘానికి సమర్పించేందుకు ఇంకా 9 రోజుల సమయం ఉందని చెప్పింది. బీహార్‌లోని మొత్తం 7.89 కోట్ల మంది ఓటర్లలో 6.99 కోట్లకు పైగా ఓటర్లు పత్రాలను సమర్పించినట్లు వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ 9 రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో ఈ ప్రకటన విడుదలచేసింది. ఇప్పటి వరకు 88.65 శాతం ఓటర్ల వివరాలను సేకరించినట్లు చెప్పింది. వీరితోపాటు మొత్తం ఓటర్లలో 1.59 శాతం మంది ఓటర్లు మృతిచెందగా, 2.2 శాతం మంది రాష్ట్రం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయినట్లుగాగుర్తించింది. మరో 0.73 శాతం మందికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నట్లు ఇసి తెలిపింది.ముసాయిదా ఓటర్ జాబితాను 2025 ఆగస్టు 1న ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ ప్రక్రియలో పాల్గొన్న ఓటర్లకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ధన్యావాదాలు తెలిపారు.




## భారత్ దౌత్యంవల్లనే నిమిష మరణశిక్ష వాయిదా

**న్యూఢిల్లీ,జూలై 17:** కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియకు జులై 16న యెమన్‌లో విధించాల్సిన మరణశిక్ష వాయిదా పడిందని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. తాము నిరంతరం జరుపుతున్న దౌత్యం వల్లే ఇది సాధ్యమైందని ఎంఇఎ తెలిపింది. నిమిష ప్రియ కుటుంబానికి, యెమన్‌కు చెందిన బాధిత కుటుంబానికి మధ్య పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు జరుపుతున్న చర్చల వల్లే మరణశిక్షను వాయిదా వేశారని పేర్కొంది. ఇది సున్నితమైన అంశమని, నిమిష ప్రియ కుటుంబానికి భారత ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉందని, చేయూతను అందిస్తోందని విదేశాంగశాఖ వెల్లడించింది. న్యాయవాదిద్వారా న్యాయ సహాయాన్ని అందించడంతో పాటు అక్కడి అధికార యంత్రాంగంతో, నిమిష ప్రియ కుటుంబీకులతో భారత రాయబార కార్యాలయ సిబ్బంది నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు తెలిపింది. ఈఅంశంపై యెమన్‌కు సన్నిహితంగా ఉండే కొన్ని మిత్రదేశాలతోనూ సమన్వయం చేసుకుంటున్నట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది.

# అమెరికా పౌరసత్వం ఉన్న చిన్నారికి భారత్‌లో దత్తత హక్కులు ఇవ్వలేం

## పిటిషన్ తిరస్కరించిన బాంబే హైకోర్టు



**ముంబయి,జూలై 17:** అమెరికా జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకునే ప్రాథమిక హక్కు భారతీయులకు లేదని బొంబాయి హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. సంరక్షణ, భద్రత అంశాలు లేదా చట్టపరమైన వివాదం లేని సమయంలో బంధువులైనా సరే దత్తతకు అవకాశం లేదని తెలిపింది. జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, భద్రత) చట్టం, దత్తత నిబంధనల ప్రకారం ప్రస్తుత కేసులోని చిన్నారి వీటి పరిధిలోకి రాదని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ రేవతి మొహితే దేరే, జస్టిస్ నీలా గోఖలేతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పును ఇచ్చింది. జన్మతః అమెరికా పౌరుడైన తమ బంధువుల చిన్నారిని దత్తత తీసుకునేందుకు అనుమతించాలంటూ భారతీయ జంట దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. విదేశీ పౌరసత్వం కలిగిన చిన్నారిని బంధువులైనా సరే దత్తత తీసుకోవడానికి జువెనైల్ జస్టిస్ చట్టంలో లేదా దత్తత విధానంలో ఎలాంటి నిబంధన లేదు. ఆ చిన్నారికి సంరక్షణ అవసరమని భావించినప్పుడు తప్పితే దత్తతకు అవకాశం ఉండదు అని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే దత్తతకు అనుమతి ఇచ్చేందుకు తన అసాధారణ అధికార పరిధిని వాడేందుకు కూడా ధర్మాసనం నిరాకరించింది. అమెరికన్ జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకోవడానికి పిటిషనర్లకు ప్రాథమిక హక్కు లేదని తేల్చి చెప్పింది.

**అక్కడ దత్తత తీసుకున్నాకే ఇక్కడికి**

ఈ కేసుకు సంబంధించిన చిన్నారి 2019లో అమెరికాలో జన్మించింది. పిటిషన్ దాఖలు చేసిన జంట నెలల సమయంలోనే చిన్నారిని భారత్‌కు తీసుకువచ్చారు. అప్పటి నుంచి చిన్నారి వారితోనే నివసిస్తుండగా, తాజాగా అతడిని దత్తత తీసుకునేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అయితే, అమెరికన్ చట్టాలు, నిబంధనల ప్రకారం అక్కడి జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకోవడానికి అవసరమైన ప్రక్రియను పిటిషనర్ జంట పూర్తి చేయాల్సి ఉంటుందని ధర్మాసనం తెలిపింది. అక్కడ దత్తత పూర్తయ్యాకే ఆ విదేశీ బిడ్డను దేశానికి తీసుకురావడానికి కావాల్సిన ప్రక్రియను చేపట్టాలని హైకోర్టు పేర్కొంది. అమెరికా జాతీయుడైన చిన్నారిని దత్తత తీసుకునేందుకు సరైన నిబంధనలు లేని కారణంతో పిటిషనర్ జంట పేరును చేర్చేందుకు సెంట్రల్ అడాప్షన్ రీసోర్స్ ఏజెన్సీ నిరాకరించింది. చిన్నారికి సంరక్షణ, భద్రత లేదా చట్టంతో వివాదం నడుస్తున్న సమయంలోనే దత్తత తీసుకునేందుకు జువైనల్ చట్టం అనుమతి ఇస్తుందని తెలిపింది. ఈ క్రమంలోనే అమెరికా చట్టాల ప్రకారం చిన్నారిని అక్కడ దత్తత తీసుకోకుండా భారత్‌లో దత్తత తీసుకునేందుకు అనుమతి ఇవ్వలేమని హైకోర్టుకు చెప్పింది. దీంతో దత్తతకు అనుమతించడానికి తాము సుముఖంగా లేమని పేర్కొంటూ బొంబాయి హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.

# షాపింగ్‌మాల్‌లో అగ్నిప్రమాదం

## 61 మంది మృతి

**బాగ్దాద్, జూలై 17:** ఇరాక్‌లోని షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఆ దుర్ఘటనలో 61మంది ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువమంది ఉన్నారు. కుట్ నగరంలో బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, కట్ నగరంలో బుధవారం రాత్రి నూతనంగా ప్రారంభమైన ఐదంతస్థులు భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో చాలా మంది ఊపిరాడక మరణించారు. వారిలో 14మంది మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. భవనంలో చిక్కుకున్న 45 మందిని అధికారులు కాపాడగలిగారు. మరికొందరి ఆచూకీ లభించడం లేదు. 48 గంటల్లో ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఈ ఘటన నేపథ్యంలో ఆభవనం, షాపింగ్ మాల్ యజమానులపై పలు కేసులు నమోదయ్యాయి. భవనం నిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇరాక్‌లో తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరోవైపు అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికివెళ్లి దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఇరాక్ ప్రధానమంత్రి మహ్మద్ షియా అల్‌సుదానీ తెలిపారు. ఇదిలా ఉండగా, దేశవ్యాప్తంగా మూడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించినట్లు ప్రావిస్ గవర్నర్ వెల్లడించారు. అగ్నిప్రమాదానికి గల కారణం గురించి విచారణ జరుగుతోందని తెలిపారు. ఈ దుర్ఘటనకు బాధ్యులైనవారిపై కఠినంగాచర్యలు తీసుకుంటామని గవర్నర్ స్పష్టం చేశారు. అయితే ఈ షాపింగ్ మాల్‌ను కేవలం ఒక వారం క్రితమే ప్రారంభించారు. దీనిలో రెస్టారెంట్, సూపర్ మార్కెట్‌లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో మాల్‌లో చాలాభాగం మంటల్లో చిక్కుకుపోయినట్లుకనిపించింది. భవననిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇరాక్‌లో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు అంటున్నారు. 2021 జులైలో ఇరాక్ నగరం సిరియాలోని ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో 60 నుంచి 92 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.

# అలస్కాలో 7.3 తీవ్రతతో భూకంపం

## సునామీ హెచ్చరికలు

**వాషింగ్టన్, జూలై 17:** అమెరికాలోని అలస్కా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.3 తీవ్రతగా దీన్నిగుర్తించారు. దీంతో యుఎస్ జియోలాజికల్ సర్వే సునామీ హెచ్చరికలు చేసింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ముందస్తు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని అధికారులు సూచనలు జారీ చేశారు. అక్కడి కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.37 గంటలకు ఇది చోటుచేసుకుంది. 20 కి.మీ. దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. స్యాండ్ పాయింట్ సిటీకి 87 కి.మీ. దూరంలో దీని ఎపిసెంటర్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. దక్షిణ అలస్కా, అలస్కా పెనిన్సులా ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. గంట తర్వాత హెచ్చరికలు విరమించుకున్నారు. భూకంపాలు తరుచుగా వచ్చే పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో అలస్కా ఉంది. 1964లో ఈ ప్రాంతంలో 9.2 తీవ్రతతో భూకంపం వచ్చింది. దీంతో 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# 125 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్

## బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఎన్నికల వరాలు



**పాట్నా,జూలై 17:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గురువారం రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రకటించారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున నితీష్‌కుమార్ ఒక్కొక్కటిగా ఎన్నికల వరాలు ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్‌లో ఎన్నికలు జరగవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే సిఎం రాష్ట్ర ప్రజలపై వరాలజల్లు కురిపించారు. మేము ప్రారంభం నుంచి చౌకధరకే విద్యుత్తును అందిస్తున్నాము. 2025 ఆగస్టు 1 నుంచి, అంటే జులై బిల్లు నుండే, రాష్ట్రంలోని అన్ని గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని బీహార్ ముఖ్యమంత్రి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్‌చేశారు.

రాష్ట్రంలోని మొత్తం 1 కోటి 67 లక్షల కుటుంబాలకు ఈపథకం ప్రయోజనం చేకూరుస్తుంది. అలాగే గృహ వినియోగ దారుల సమ్మతితో ఇంటి పైకప్పులపై లేదా సమీపంలోని బహిరంగ ప్రదేశాలలో సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గురించి కూడా ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈనిర్ణయం రాబోయే మూడు సంవత్సరాలలో అమలు చేయడం జరుగుతుందని సిఎం నితీశ్ కుమార్ చెప్పారు. కుటిర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటుంబాలకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది, మిగిలిన వాటికి తగిన సహాయాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించి, ఉపాధ్యాయ నియామక పరీక్షను వీలైనంత త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని నితీశ్ కుమార్ బుధవారం విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యుల ఖాళీలను గుర్తించి, అర్హత పరీక్షను త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని విద్యా శాఖకు ఆదేశాలు జారీ చేశాం. ఈ నియామకాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ల ప్రయోజనం బీహార్ నివాసితులకు ఇవ్వబడుతుం దని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిందని సీఎం బుధవారం తన సోషల్‌మీడియా ఖాతాలో వివరించారు.

# ఉత్తరాదిలో భారీ ఎత్తున మిల్క్ మిక్సింగ్

## ఎఫ్ఎస్ఎస్ఎఐ భారీ దాడులు, పలు ఉత్పత్తులు స్వాధీనం


**అహ్మదాబాద్,జూలై 17:** గుజరాత్‌లో పాల కల్తీ పెచ్చుమీరిపోతోంది. తరచూ పాలల్లో 20శాతం నీళ్లుకలపడంవల్ల ఆహార ఉత్పత్తుల తయారీలో కొంతమేర వ్యయభారం తగ్గుతుందని వ్యాపారులు, అధిక మొతాదులో విక్రయించుకునేందుకు పాలడీలర్లు కూడా ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అంచనా. కొంతమంది తినుబండారాల తయారీదారులు కూడా వ్యయం తగ్గించుకోడంతోపాటు ఇలా పాలల్లో మిక్సింగ్ వల్ల మరింత ఆకర్షణీయంగా చేయవచ్చని వీటికి పాల్పడుతున్నారు. నీళ్లుకలిపితే పర్వాలేదు కానీ ఇతరత్రా కల్తీలు జోడిస్తుండటంతో అధికారులు మాటువేసి వీరిని కట్టడిచేసారు. ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) కూడా ఇటీవలే దేశవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరంచేసింది. ప్యాకేజింగ్, ఉత్పత్తి, విక్రయాల్లోకూడా భద్రతా ప్రమాణాలు తగ్గితే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇటీవలే ఉత్తరప్రదేశ్ ఎఫ్ఎస్‌డిఎ అధికారులు అక్రమ పాలమిక్సింగ్ ఆపరేషన్ కొనసాగుతుంటే ఆగ్రాపరిసరాల్లో దాడులుచేసి పట్టుకున్నారు. ట్యాంకర్‌నుంచి నేరుగాపట్టుకున్న పాలను పారబోయిస్తున్న ట్యాంకర్ల చిత్రాలను కూడా ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారులు విడియోలు వైరల్‌చేసారు. దర్యాప్తు పూర్తిఅయ్యాక వారిపై చర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్‌డిఎ వెల్లడించింది.

# ఉత్తరాఖండ్ ప్రభుత్వ స్కూళ్లలో విధిగా గీతాపఠనం!

**డెహ్రాడూన్,జూలై 17:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీతపఠనం చేయాలని ఉత్తరాఖండ్‌ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఉదయం పూట పాఠశాలకు వచ్చినవెంటనే ముందు భగవద్గీత శ్లోకాలను పఠించాలని వివరించారు. స్వీయక్రమశిక్షణ; నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతోపాటు విద్యార్థినీ విద్యార్థుల్లో ఉద్వేగభరిత లక్షణాలను నియంత్రించుకునేందుకు భగవద్గీత పఠనం తప్పనిసరి అని వెల్లడించింది. మాధ్యమిక విద్యాశాఖ డైరెక్టర్ డా.ముకుల్‌కుమార్ సతి ఈమేరకు ఈనెల 14వ తేదీనే ఆదేశాలు జారీచేసారు. ప్రతిరోజు ఒక గీతాశ్లోకం చదవాలని ఆయన ఆలేఖలో వివరించారు. ఆశ్లోకం శాస్త్రీయ వివరణను కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలన్నారు. అలాగే ఈ వారం శ్లోకం అని టీచర్లు ఎంపికచేసి పాఠశాల నోటీసు బోర్డులో వాటిని ప్రదర్శించాలని దీనివల్ల విద్యార్థులు గీతాపఠనంపై దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. ఆతర్వాత ఫీడ్‌బ్యాక్ కూడా ప్రభుత్వానికి నివేదించాలనిసూచించారు.

# దొంగతనాలు, దోపిడీలు చేస్తే శాశ్వత ఆంక్షలు తప్పవు

## అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరిక



**వాషింగ్టన్, జూలై 17:** యుఎస్ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారిని ఉద్దేశిస్తూ భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తాజా హెచ్చరికలు జారీ చేసింది. చోరీలు, దోపిడీలు వంటి నేరాలకు పాల్పడేవారు అగ్రరాజ్యానికి వచ్చే అవకాశం లేకుండా శాశ్వత ఆంక్షలకు గురవుతారని హెచ్చరించింది. అమెరికాలో ఓ భారత టూరిస్ట్..దుకాణంలో చేస్తూ దొరికిపోయిన నేపథ్యంలో ఎంబసీ ఈ పోస్టు చేసింది. 'అమెరికాలో దాడులు, చోరీలు, దోపిడీలు వంటి నేరాలకు పాల్పడితే న్యాయపరమైన సమస్యలే కాదు.. దానివల్ల మీ వీసా రద్దయ్యే ప్రమాదం ఉంది. అంతేకాదు.. భవిష్యత్తులో అగ్రరాజ్య వీసాలకు దరఖాస్తు చేసుకునే అర్హతను కోల్పోతారు. శాంతి భద్రతలకు అమెరికా అత్యంత విలువనిస్తుంది. విదేశీయులు కూడా అమెరికా చట్టాలను తప్పనిసరిగా పాటించాలని ఆశిస్తుంది' అని యుఎస్ ఎంబసీ తమ పోస్టులో రాసుకొచ్చింది.

భారత్‌కు చెందిన ఓ పర్యాటకురాలు ఇల్లినాయిస్ స్టోర్‌లో చోరీ చేస్తూ దొరికిపోయింది. స్థానికంగా ఉన్న 'టార్గెట్' రిటైల్ స్టోర్‌కు వెళ్లిన ఆమె.. దాదాపు 7 గంటలపాటు అక్కడే తిరుగుతూ కన్పించింది.

అనుమానం వచ్చిన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపు ఆమె వెనకవైపు ఉన్న గేటు నుంచి వెళ్లేందుకు ప్రయత్నించింది. కానీ, పోలీసులు అప్పటికే అక్కడికి చేరుకుని ఆమెను పట్టుకున్నారు. దాదాపు 1300 డాలర్ల విలువైన (రూ. 1.11 లక్షలు) వస్తువులను ఆమెను స్టోర్ నుంచి చోరీ చేసేందుకుయత్నించింది. ఆమెను అరెస్టు చేసిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆ పర్యాటకురాలిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సంక్షిప్తంగా

## బిఎల్ఏ దాడిలో 27 మంది పాక్ సైనికులు హతం




**ఇస్లామాబాద్, జూలై 17:** బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి ఆడనివ్వడం లేదు. గత రెండురోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బిఎల్ఎకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటుచేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఇడి పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బిఎల్ఎ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఇడి పేల్చి నలుగురు సైనికులను, బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు బిఎల్ఎ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు చెప్పింది.

## దుబాయ్‌లో పెళ్లికోసం ప్రత్యేక సెలవులు

**దుబాయ్, జూలై 17:** సాధారణంగా చాలా కంపెనీలు మాతృత్వపు సెలవులు, పితృత్వపు సెలవులు ఇస్తుంటాయి. ఇప్పుడు పెళ్లికోసం కూడా ప్రత్యేకంగా సెలవులు ఇస్తోంది దుబాయ్ ఉద్యోగుల సంక్షేమం, కుటుంబ విలువలను ప్రోత్సహించే దిశగా ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల పెళ్లికి 10 రోజుల వేతనంతో కూడిన సెలవులు ప్రకటించింది. ఈ మేరకు దుబాయ్ పాలకుడు, యుఎఇ ప్రధానమంత్రి షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తుమ్ దీనిపై డిక్రీ జారి చేశారు. అయితే ఈ కొత్త పాలసీ ఈ యేడాది జనవరి నుంచే అమల్లోకి వచ్చినట్లు అందులో పేర్కొన్నారు. వర్క్,లైఫ్ బ్యాలెన్స్, సమాజ ఐక్యతను పెంపొందించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దుబాయ్ అన్ని ప్రభుత్వ విభాగాలు, న్యాయసంస్థలు, మిలిటరీ సిబ్బంది, దుబాయ్ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్ తదితర డిపార్ట్‌మెంట్‌లలో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ సెలవులు వర్తించనున్నట్లు ఆ డిక్రీలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇతర విభాగాలకు కూడా దీన్ని విస్తరించాలని నిర్ణయించారు.

## కన్నడ నటి రన్యారావుకు యేడాది జైలు శిక్ష!



**బెంగళూరు, జూలై 17:** అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన కన్నడనటి రాన్యారావు కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండారు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షాకాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు జైల్లోనే ఉండాల్సి ఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది.

## ఎరువుల కోసం డిమాండ్, రైతుపై లాఠీచార్జి!

**లక్నో, జూలై 17:** ఎరువుల కోసం డిమాండ్ చేసిన రైతుపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. కర్రలతో అతడ్ని కొట్టారు. ఆ రైతు తల్లిపై కూడా పోలీసులు దాడి చేశారు. ఈ విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఈ జిల్లాకు చెందిన చిన్నకారు రైతులు ప్రభుత్వ ఎరువుల షాపుల వద్ద బారులు తీరారు. తమకు యూరియా అందలేదని వాపోయారు. ధనిక రైతులకు ఎరువులతో నిండిన లారీలు పంపుతున్నారని ఆరోపించారు. రోడ్డును దిగ్బంధించి నిరసన తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జి చేశారు.

# కొత్త గ్రామాల కోసం అభ్యర్థనలు

## పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ శాఖ

### ఎన్నికల నోటిఫికేషన్‌లోగా ఖరారయ్యే అవకాశం

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొత్తగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ వస్తోంది. ఈ మేరకు పలు జిల్లాల్లో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు అభ్యర్థనలు వస్తున్నాయి. వాటిని పరిశీలించడానికి పంచాయతీరాజ్ శాఖ సమాయత్తం అవుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపుగా గ్రామ పంచాయతీల సంఖ్యపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే రాష్ట్రంలో గత పంచాయతీ ఎన్నికలు జరిగినప్పటికీ కంటే ఇప్పుడు గ్రామ పంచాయతీల సంఖ్య తగ్గింది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో గ్రామాల విలీనమైన నేపథ్యంలో గతంలో కంటే ప్రస్తుతం గ్రామాల సంఖ్య తగ్గింది. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు ఊపందుకున్నాయి. తాజాగా ప్రభుత్వం లోకల్ ఎలక్షన్లను సెప్టెంబర్ 30, 2025 నాటికి పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో 31 జిల్లా పరిషత్‌లు(జెడ్పిలు), 566 జెడ్పీటీసీలు, ఎంపీపీ స్థానాలు ఉన్నాయని.. వాటితోపాటు 5,773 ఎంపీటీసీ స్థానాలను అధికారులు ఖరారు చేశారు. రాష్ట్రంలో 12,778 గ్రామ పంచాయతీలు ఉండగా.. వాటిలో 1,12,694 వార్డులు ఉన్నట్లుగా లెక్క తేల్చారు. ఆ లెక్కల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహిస్తామని పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ సృజన కూడా స్పష్టం చేశారు. అయితే 2019 ఎన్నికలతో పోలిస్తే, జెడ్పీటీసీ సీట్లు 539 నుంచి 566కి పెరిగాయి. జిల్లా పరిషత్‌ల సంఖ్య 32 నుంచి 31కి తగ్గింది. ఎంపీటీసీ సీట్లు 5,817 నుంచి 5,773కు తగ్గాయి. ఇందుకు కారణం 71 గ్రామ పంచాయతీలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు ఇతర మున్సిపాలిటీలు, నూతనంగా ఏర్పడిన మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనం అవ్వడమే. ఈ నేపథ్యంలోనే పంచాయతీ ఎన్నికలపై మరో కీలక అప్డేట్ వచ్చింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు కొన్ని గ్రామాలు, వార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. కొత్త గ్రామాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వస్తుండటంతో వాటిని పరిశీలించి ఓ నిర్ణయం తీసుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఒకవేళ అదే జరిగితే పంచాయతీ ఎన్నికల నోటీపికేషన్ వచ్చే లోపు రాష్ట్రంలో ప్రస్తుతం ప్రకటించిన గ్రామాల సంఖ్య కంటే అదనంగా పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.




అవార్డు అందుకుంటున్న వైస్‌ఛాన్సలర్ రాజిరెడ్డి

# కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయానికి ఉత్తమ అవార్డు

**హైదరాబాద్ (అత్తాపూర్) జూలై 17, ప్రభాతవార్త :** ఉచిత, ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్ ఫర్ ఎడ్యుకేషన్ ఫాస్సీ జిఐఎస్ ప్రాజెక్ట్, ఐఐటీ ముంబై జియోస్పేషియల్ చొరవలు మరియు క్రియాశీల భాగస్వామ్యం గురించి అవగాహన వ్యాప్తి చేయడంలో వారి ఆదర్శప్రాయమైన మద్దతుకు గుర్తింపుగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, తెలంగాణ ఉత్తమ విశ్వవిద్యాలయ అవార్డును అందుకుంది. ఫాస్సీని ప్రాజెక్ట్ యొక్క చొరవ అయిన నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02) లో భాగంగా, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, ఐసీటీ ద్వారా నేషనల్ మిషన్ ఆన్ ది ఎడ్యుకేషన్ ( ఎన్ ఎం ఈ ఐ సీ టి) ఆధ్వర్యంలో అవార్డును గురువారం ఐఐటీ బాంబేలో జరిగిన ఓపెన్‌సోర్స్ జి ఐ ఎస్ దినోత్సవ వేడుకలు మరియు నేషనల్ జియోస్పేషియల్ అవార్డు 2025లో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఎస్ కె ఎల్ టి జి హెచ్ యూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అందుకున్నారు. ఈ అవార్డును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇఎస్ ఆర్ఓ) మాజీ చైర్మన్ శ్రీ కిరణ్ కుమార్ అందజేశారు. వైస్‌ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి, తెలంగాణలో ఉద్యానవన రంగంలో భౌగోళిక సమాచార వ్యవస్థ, జిఐఎస్ మ్యాపింగ్ యొక్క ప్రాముఖ్యతను మరియు ఉద్యానవన రంగానికి పరిష్కారం అందించడంలో దాని అనువర్తనాన్ని పునరుద్ఘాటించారు. ఉద్యానవన రంగంలో జిఐఎస్ అప్లికేషన్‌లో ఎస్‌కెఎల్‌టి జిహెచ్‌యూ ముందుంటుందని మరియు ఇప్పటికే ఉద్యానవన తోటలను మ్యాపింగ్ చేయడం ప్రారంభించిందని మరియు తెలంగాణ రైతు ఉద్యానవన రంగంలో జిఐఎస్ అప్లికేషన్ ప్రయోజ నాలను పొందాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో విశ్వవిద్యా లయం విశ్వవిద్యాలయంలో జిఐఎస్ హ్యాకథాన్‌ను కూడా నిర్వహిస్తుంది. రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే, ఫాస్సీకి తన నిరంతర సహకారానికి ఎస్‌కెఎల్‌టి జిహెచ్‌యూ కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజ నేయులకు ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ ఇన్ ఔట్రీచ్ అవార్డును ఫాస్సీ ప్రదానం చేసింది.

# బిఆర్‌ఎస్ అవినీతిపై నోరువిప్పని బిజెపి

## కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు

**హైదరాబాద్, జూలై 17,ప్రభాతవార్త:** బిఆర్ ఎస్ అవినీతిపై బిజెపి నోరు విప్పదు కాళేశ్వరం లో బిఆర్ ఎస్ నేతల అవినీతి పై ప్రజలు ఆలోచించాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రం లో బీఆర్ ఎస్ అవినీతి కళ్ళకి కట్టినట్టు కనపడుతుందని చెప్పారు. అధికార కాంగ్రెస్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖచ్చితం గా 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తుందని అన్నారు. బీహార్‌లో ఎలా గెలవాలి అని మోదీ ఆలోచిస్తుంటే రాహుల్ గాంధీ ప్రజలకి ఎలా న్యాయం చెయ్యాలి అని ఆలోచిస్తున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చెయ్యాలని రాహుల్ తపన పడుతున్నారని ఆయన చెప్పారు.

అందుకే ఆయన బిసిఅడ్వైజరీ కౌన్సిల్‌ఏర్పాటు చేశారు రాహుల్ గాంధీ సిద్ధరామయ్య నాయకత్వంలో బెంగళూర్‌లో మీటింగ్ జరిగిందని ఆ మీటింగ్ వివరాలు వివరించారు. మీటింగ్ కి సీనియర్ నాయకులు అటెండ్ అయ్యారు యావత్ భారత్ దేశం లో కాస్ట్ సెన్సెస్ జరగాలి అనేది రాహుల్ గాంధీ స్టాండ్ అని ఆయన అన్నారు.

# నూతన డిసిసి అధ్యక్షుల నియామకానికి ఎఐసిసి ఇన్‌చార్జిగా చల్లా వంశీచంద్‌రెడ్డి



**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామక ప్రక్రియకు ఎఐసిసి ఇంచార్జీగా తెలంగాణాకు చెందిన మాజీ శాసనసభ్యులు, సి.డబ్ల్యూ.సి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డిని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నియమించారు. 2014లో కల్వకుర్తి నుంచి బిజెపి అభ్యర్థి తల్లోజి ఆచారిపై 78 ఓట్లతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2012-14లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. విద్యార్థి దశనుంచి రాజకీయాలపై ఉండటంతో 2005-06లో ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శిగా 2006-10వరకు ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన సేవలు అందించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తిచేసేందుకు జూలై 7న వంశీచంద్‌రెడ్డిని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్‌గా ఇటీవలే నియమించారు.

# మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యం




సమావేశంలో ప్రసంగిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 17. ప్రభాతవార్త:** మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడు లింగ వివక్ష సమస్య నివారించే అవకాశం ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఏడాది మహిళా సంఘాలకు 20 వేల కోట్లు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని చెప్పా రు. నిజాం కళాశాల, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కోసం లింగ సమానత్వం-లింగ స్పష్టతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యా సంస్థలు లింగ సమానత కలిగిన సమాజాన్ని నిర్మించ డంలో కీలక పాత్రను పోషిస్తున్నాయని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ కృషి వల్ల నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ న్యాయ శాఖ మంత్రిగా ఉండి హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టడం వల్లనే జెండర్ ఈక్వాలిటీతో పాటు ఈక్వల్ రిజర్వేషన్‌లు, డౌరి ప్రొహిబిషన్ చట్టాలు అమలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మహిళల సాధికారత రక్షణ, సమగ్ర అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను కలిగియున్నదని ఆయన గుర్తు చేశారు. మహిళల సాధికారత కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న దృఢమైన చర్యలను ఆయన వివరించారు. ముఖ్యంగా స్వయం సహాయ సంఘాల ప్రోత్సహం మహిళలకు ఆర్టీసీ బస్‌లలో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడం, సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో 20 వేల కోట్ల రూపాయలు కేటాయించడం, ఆర్థిక స్వాలంబన నిజమైన సాధికారతకు కీలకమన్నారు. అన్ని రంగాలలో మహిళలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తాను నిజాం కళాశాల పూర్వ విద్యార్థినని నాటి రోజులను ఆయన గుర్తు చేసుకున్నారు. దేశానికి గుర్తింపు తీసుకువచ్చిన శాస్త్రవేత్తలు, ఐఎఎస్‌లు, రాజకీయ నాయకులు, సినీ నటులు, సామాజిక ఉద్యమకారులు, ఇతర నాయకులను తయారు చేసిన సంస్థగా నిజాం కళాశాలకు చరిత్ర ఉందన్నారు. తన మాతృ విద్యా సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదలకు సిఎం రేవంత్‌రెడ్డితో చర్చించి విడుదల చేస్తానని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రా ష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నెరెళ్ల శారద, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.వి.రాజశేఖర్, డా.ఫర్జానాఖాన్, ఉదయరాణి, సుధామలక్ష్మి, కె.రేవతి, జి.పద్మ, ఉమాదేవి, ఈశ్వరీబాయి, షాహిన్, అఫ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షల దరఖాస్తు గడువు

## అపరాధ రుసుంతో 28వ తేదీ వరకు అవకాశం

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(టిజిసిపిజిఈటి)-2025 పరీక్షల దరఖాస్తు గడువు గురువారం(జులై 17)తో ముగిసింది. ఇప్పటి వరకు 56 వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. అపరాధ రుసుం లేకుండా గురువారంతో దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ.. అపరాధ రుసుంతో ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలను ఆగస్టు 4 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి సబ్జెక్టు వారీ పరీక్షల షెడ్యూల్‌ను ఇప్పటికే అధికారులు వెల్లడించారు. జూన్ 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించగా.. గురువారం వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించారు. రూ. 500 అపరాధ రుసుంతో జులై 24 వరకు, రూ. 2000తో జులై 28 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్షలను ఆగస్టు 4 నుంచి 11 వరకు నిర్వహించనున్నట్టు ఈ నెల 14న రోజువారీ షెడ్యూల్‌ను సైతం జారీ చేశారు. ప్రతిరోజూ మూడు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు.

# ఎన్డీయే ప్రభుత్వ తొలివిజయం

**జలవివాదాలపై రెండు రాష్ట్రాల సిఎంల సమావేశం..**

## బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు:

### కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై కేంద్ర ప్రభుత్వం జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయడం భారత ప్రభుత్వ తొలివిజయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రం లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్ర మానికి విచ్చేసిన కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలను కేంద్ర ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించు కోవాలన్న అభిమతంతో ముందుకు సాగుతుంద న్నారు. కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని, ఎవరిపై ఎక్కువ, తక్కువ మక్కువలు లేవని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. గతంలో బిఆం ఎస్ ప్రభుత్వం ఏపి ప్రభుత్వంతో రహస్య ఒప్పం దాలు కుదుర్చు కుని కృష్ణ నీటి జలాలను తాకట్టు పెట్టిందని బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఆరోపించారు. కాళేశ్వరం లో ఏస్థాయిలో అవినీతి జరిగిందో.. అధికారుల ఆక్రమ ఆస్తులే నిదర్శనమని బండి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసిఆర్ కుటుంబం భారీ ఎత్తున దోచుకుందని బండి తీవ్రంగా దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో రెండు రాష్ట్రాలు తలోమాట చెప్పడం ఎంతమాత్ర సరికాదని హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న జల వివాదాలను సమరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలన్న ఉద్దేశంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రభుత్వ విజయం అన్నారు. ఇరు రాష్ట్రాలు వేరు వేరు ఎజెండాలతో సమావేశానికి హాజరయ్యారని, అయినప్పటికి ఆయా ఎజెండాలోని అంశాలపై నిపుణులు ఉన్నతాధికారులతో కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించిందన్నారు. కేంద్రం జలవివాద విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పూర్తిగా స్వాగతిస్తున్నానన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

# పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దు

**గురుకులాల్లో విద్యార్థుల మరణాలు బాధాకరం**

**బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్**

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజుల్లో గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇది చాలా బాధకరం అని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. గత యేడాది అనేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దాదాపు 100 మంది విద్యార్థులు మృతి చెందా రన్నారు. ఈ సంవత్సరం పాఠశాలలు ప్రారంభమైన వెంటనే మళ్లీ విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నాయన్నారు. గురుకులాల్లో విద్యార్థుల మరణాల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి మేము ఇప్పటికే తీసుకెళ్లామని, సాధారణంగా బోనాల పండుగకు మేకలు, కోళ్లను బలిగా ఇస్తారు. కానీ ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మాత్రం పసిపిల్లలను బలితీసుకుంటుందని మండిపడ్డారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలన్న లక్ష్యంతో గురుకులాలను ప్రారంభించినా, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. గురుకులాల్లో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెలంగాణ బిసి గురుకులాల సొసైటీ కార్యదర్శి సైదులుకు ఇప్పటికే రిప్రజెంటేషన్ ఇచ్చామని తెలిపారు. అనేక పాఠశాలల్లో సొంత భవనాలు లేవు, వానాకాలంలో కొన్నిటిలో వరదనీరు వస్తుంది, మరికొన్నింటిలో ఫుడ్ పాయిజన్ ఘటనలు తీవ్రంగా జరుగుతున్నాయి. ఈ ఇబ్బందులను పరిష్కరించాలంటూ, సమీక్ష చేసి కౌన్సిలింగ్ ఇచ్చేలా నిర్వాహకులను అప్రమత్తం చేయాలని కోరామన్నారు. పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని, ప్రాణాలు హరించొద్దని సైదులుకి ముందుగా వివరించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు తప్పిదాలు చేయడం, నిర్లక్ష్యం ప్రదర్శించడం అలవాటైపోయిందన్నారు. ఫలితంగా పేద విద్యార్థుల ప్రాణాలు కోల్పోతున్నారు. కనీస మానవతా దృష్టికోణం కూడా లేదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం తూతూ మంత్రంగా సస్పెన్షన్లు మాత్రమే చేస్తూ, నామమాత్రపు చర్యలకే పరిమితమవుతుందని, ఇది దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల ప్రాణాలంటే లెక్కలేదా? గడచిన 48 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా ఏడు గురుకుల విద్యార్థులు మరణించడం బాధాకరం అన్నారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని తనుషా మహాలక్ష్మి ఆత్మహత్య చేసుకుందని, మహబూబ్ నగర్ జిల్లా మల్దకల్‌లో హరికృష్ణ అనే విద్యార్థి పురుగుల మందు తాగి మృతి చెందాడని, ఫుడ్ పాయిజన్ ఘటనలు ఒక్కసారిగా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కేవలం ప్రకటనలకే పరిమితం. అవి కార్యరూపం దాల్చడంలేదు. గతంలో గురుకులాల్లో తనిఖీలు చేయాలని, అక్కడే రాత్రి బస చేయాలని ముఖ్యమంత్రి ప్రకటించారు. కాని అవేవీ అమలులో మాత్రం చూపలేదన్నారు.



నర్సాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో బిటి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకట్‌స్వామి తదితరులు

# మహిళలను కోటీశ్వరుల్ని చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి వివేక్ వెంకటస్వామి

**నర్సాపూర్, జూలై 17, ప్రభాతవార్త:** మహిళలను ఆర్థిక అభివృద్ధికి చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ మేరకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు భూగర్భ శాస్త్ర శాఖల, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని సాయి కృష్ణ గార్డెన్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొని కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జి వివేక్ వెంకటస్వామి తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లాఅదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహాశీల్దార్ శ్రీనివాస్. ఎంపిడివో మధులత, ఏపిఎం గౌరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.. ఈ మేరకు ఈ సమావేశంలో కొత్త రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి షాదీముభారక్ చెక్కులతో పాటు నియోజకవర్గంలోని మాసాయపేట మండలంలోని హకీంపేట, నాగ్సాన్‌పల్లి గ్రామాల్లో బిటి రోడ్డు నిర్మాణాలకు ఆయన చేతుల మీదుగా శంఖుస్థాపనలు చేశారు. మంత్రి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల పాలనలో పేదలకు కొత్తగా రేషన్ కార్డులు, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 18 నెలల ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.

# రేపటి నుంచి ఇంజినీరింగ్ బి-కేటగిరీ సీట్ల కౌన్సెలింగ్

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** తెలంగాణ ఉన్నత విద్యామండలి 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలకు బి కేటగిరీ సీట్ల అడ్మిషన్లకి షెడ్యూల్‌ను ప్రకటించింది. బి కేటగిరీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 19న నుంచి ప్రైవేటు కాలేజీలు షెడ్యూల్‌ను జారీ చేసుకోవచ్చని ప్రకటించింది. ఆగస్టు 10లోపుగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ షెడ్యూల్‌ను జారీ చేశారు. బి కేటగిరీ మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో ఉంచబడిందని తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా, జాతీయ, రాష్ట్ర స్థాయి కౌన్సెలింగ్ షెడ్యూల్‌కి అనుగుణంగా బి కెటగిరీ స్టీల షెడ్యూల్‌ను కొనసాగించాలని సూచించారు. జోసా ప్రత్యేక రౌండ్లతో సహా బి కేటగిరీ సీట్లకు అడ్మిషన్ ప్రక్రియ జూలై 19, 2025న ప్రారంభమై ఆగస్టు 10, 2025 నాటికి ముగుస్తుందని ప్రకటించారు.

# బీబీనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడులు

## లెక్కతేలని 61,430 నగదు స్వాధీనం

**బీబీనగర్, జూలై 17, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక దాడులను గురువారం నిర్వహించారు. ఏసీబీ డిఎస్పి జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుండి ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. డి.ఎస్.పి జగదీష్ చంద్ర ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. సబ్ రిజిస్ట్రార్ తాటికొండ నరేష్ 93 డాక్యుమెంట్లు రిజిస్టర్ చేసుకున్న డాక్యుమెంట్లను తన వద్ద ఉంచుకొని, డీల్ కుదిరించుకునేందుకు ప్రయత్నించిన డీల్ కుదరనందునే బాధితులు ఏసీబీ నీ ఆశ్రయించారని, వచ్చిన ఫిర్యాదు వాస్తవమేనని నిర్ధారించుకోవడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని ఉన్నత అధికారులకు వివరించడంతో వారి ఆదేశాల మేరకు బీబీనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు చేపట్టడం జరిగిందని ఏసీబీ డిఎస్పి వివరించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా 12 మంది డాక్యుమెంట్ రైటర్లు, వారి ఏజెన్సీలకు కార్యాలయం పనుల్లో భాగస్వాములను చేస్తూ డీల్ కొనసాగిస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లెక్కకు రాని 61,430 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

**సదాశివపేట రిజిస్ట్రార్ కార్యాలయంలో..**

**సదాశివపేట:** సదాశివపేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై గురువారం ఎసిబి అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. వారు రావడంతోనేప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు షాపులు మూసుకొని వెళ్ళిపోయారు. అధికారుల సోదాలు ఉదయం 11 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతూ ఉన్నాయి. ఎసిబి డిఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం .. అక్కడ 12 మంది ప్రైవేట్ డాక్యుమెంట్ ఫైటర్లు ఉన్నట్లు గుర్తించామని వారిని వెరిఫై చేయడం ద్వారా 7,550 తేడాలు గుర్తించినట్లు తెలిపారు. 30 డాక్యుమెంట్లను డిస్పాచ్ చేయకుండా ఉంచారని నగదుకు సంబంధించిన రిజిస్టర్ మెయింటెన్ చేయడం లేదని ఆయన అన్నారు. ఈ విషయాలను పై అధికారులకు వివరిస్తామని ఎసిబి డిఎస్పీ సుదర్శన్ తెలిపారు.

# దాశరథి శతజయంతి వేడుకలు చేయలేరా?

**ప్రభుత్వం స్పందించకపోవడంపై డా. కెవి రమణాచారి ఆవేదన**

**దాశరథి కవితా వైభవంపై ప్రసంగించిన డా. గౌరీశంకర్, డా. శివారెడ్డి, డా. తిరునగరి శరత్‌చంద్ర తదితరులు**

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 17, ప్రభాతవార్త :** దాశరథి అందించిన నినాదాన్ని అందుకొని తెలంగాణ ఉద్యమమే నిర్వహింపబడింది... తెలంగాణ కోసం ఆరాటం పోరాటం ఆరంభమైంది ... ఆఖరికి తెలంగాణ సాధించుకోవడమూ జరిగింది... ఏర్పడిన ప్రభుత్వం దాశరథి జయంతి ఉత్సవాలను గొప్పగా నిర్వహిస్తూ వచ్చింది.... దశాబ్దాకాలం సాగినా తీరా శతజయంతి సంవత్సరం వచ్చేసరికి శతజయంతి ఉత్సవాలను జరిపించకపోవడం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయం, అక్రమం, సంవత్సరకాలంగా ఏమాత్రం చలనం లేకపోవడాన్ని సభాముఖంగా ఖండిస్తున్నా, చాలా బాధపడుతున్నా, ఇది మనకుమనం ద్రోహం చేసుకున్నట్లేనని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి వాపోయారు. దాశరథి తెలంగాణ కవులకు ప్రతినిధి, ప్రాంతాలకతీతమైన క్రాంతిదర్శి, రూపానికి సామాన్యుడైనా సాహిత్యలోకానికి త్రివిక్రముడు, విప్లవ కవివీరుడని అభివర్ణించారు. సారస్వత పరిషత్తు దాశరథి శతజయం త్యోత్సవం నిర్వహించడం ఇదొక ఘనకార్యం... పరిషత్తుతో ఆయన గొప్పస్థానానికి నిదర్శనమన్నారు. నా తెలంగాణ కోటి రతనాలవీణ-జాన.. ఓ నిజాం పిశాచమా కానరాడు నిన్ను పోలిన రాజు మాకెన్నడేనని, తీగలనుతెంపి అగ్నిలోకి దుమికినావు..అని చెప్పిన మహానుభావుడని, ఆయన కలం, గళం చాలా గొప్పవని కొనియాడారు. ఉర్దూలోని గజళ్లను తెలుగులోకి అనువదించి అందించారని, తలనిండ పూదండ దాల్చినరాణి.. మొలకా నవ్వులతోటి మురిపించబోకే తదితర లలితగీతాలను ఆకాశవాణి ద్వారా తెలుగుజాతికందతటికీ అందించారని గుర్తు చేశారు.

యువత దాశరథి గురించి చదవండి.. తెలు సుకోండి... ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, రాష్ట్రం, దేశం అభున్నతికోసం ఎంతోకంత పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో దాశరథి రచనల్నీ ప్రచురితం చేసి ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం పూనుకోవాలని సూచించారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వాధ్యక్షుడు, పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన డా. దాశరథి కృష్ణమాచార్య శతజయంత్యు త్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యుడు డా. ఎ.సిల్మానాయక్, వక్తలు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, నిజాం కళాశాల తెలుగుశాఖ అధ్యాపకుడు డా. తిరునగరి శరత్‌చంద్ర, పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు, ఇందిర తదితరు లతో కలిసి డా. దాశరథి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘననివాళు లర్పించి ప్రసంగించారు. సభకు డా. జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో దాశరథికి పరిషత్తుతో ఉన్న అనుబం ధాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆచార్య టి.గౌరీశంకర్ దాశరథి కవిత్వం-వ్యక్తిత్వం అనే అంశంపైన; డా. తిరునగరి శరత్‌చంద్ర దాశరథి సినీగీతాలు అంశంపైన ప్రసంగించారు.




సభలో ప్రసంగిస్తున్న రమణాచారి, శివారెడ్డి, చెన్నయ్య, గౌరీశంకర్, శరత్‌చంద్ర తదితరులు

# ఇండియాతో వాణిజ్య డీల్ దాదాపు ఓకే

## ఒక్క లెటర్ పంపితే పూర్తయినట్లే : ట్రంప్

**వాషింగ్టన్, జూలై 17:** భారత్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం తుదిదశకు చేరుకుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఒక్క లెటర్ పంపితే ఇండియాతో డీల్ కుదిరినట్టే అని స్పషం చేశారు. బహ్రెయిన్ క్రౌన్ ప్రిన్స్ సల్మాన్ బిన్ హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతో ద్వైపాక్షిక సమావేశం సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన భారత్‌తో ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఆగస్టు 1 నుంచి అమెరికా విధించే టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి. ఆ రోజు తమకు ఎంతో కీలకమైనదని, అలాగే తమ దేశానికి చాలా సంపద రానున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నాం. మేం 100 బిలియన్ డాలర్లకు పైగా సేకరించాం. మంగళవారం కూడా మరో దేశంతో ఒప్పందం కుదిరింది. ఇప్పుడు భారత్‌తో మరో డీల్ ఓకే కానుంది. ఆగస్టు 1న అమెరికా ఖజానాకు పెద్ద మొత్తంలో డబ్బు వచ్చే రోజు అవుతుంది. ఇప్పటివరకు స్టీల్, ఆటోమొబైల్ తప్ప టారిఫ్‌లు పెద్దగా అమల్లోకి రాలేదు. అయితే ఆ రోజుతో భారీ మార్పులు ఉండనున్నాయని ట్రంప్ వెల్లడించారు. భారత్ మార్కెట్‌లలోకి అమెరికాకు పూర్తి ప్రవేశం కల్పించేలా రెండు దేశాల మధ్య చర్చలు జరుపుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఇప్పటివరకు మా ఉత్పత్తులకు భారత్ సహా పలు దేశాల్లో ప్రవేశం లేదు. ఇప్పుడు టారిఫ్‌ల కారణంగా ఆయా దేశాలు ప్రవేశం కల్పిస్తున్నాయి.

భారత్‌తో డీల్ చివరి దశలో ఉంది. ఒక లెటర్ పంపితే అది ఉత్తమ డీల్ కానుంది. ఆ లేఖలో 30శాతం, 35శాతం, 25శాతం, 20శాతం టారిఫ్‌లు చెల్లించాలని చెబుతామని ట్రంప్ వెల్లడించారు. 20శాతం టారిఫ్ తప్పదా?ట్రంప్ చెప్పిన మాటలను పరిశీలిస్తే భారత్‌పై



టారిఫ్‌లు 20శాతం నుంచి 35 శాతం మధ్యలో ఉండొచ్చని తెలుస్తోంది. ఇండోనేషియాపై అమెరికా 19శాతం టారిఫ్ ను విధించింది. ఈ క్రమంలో అమెరికాతో ఉన్న ద్వైపాక్షిక బంధం నేపథ్యంలో మన దేశంపై అంతకంటే తక్కువగా టారిఫ్‌లను ట్రంప్ విధిస్తారని భారత్ భావించింది. కానీ అది సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. అమెరికా ఉత్పత్తులపై భారతదేశం విధిస్తున్న అధిక టారిఫ్‌లు ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో ప్రధాన సమస్యగా ట్రంప్ గతంలో కూడా పలుమార్లు చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నప్పటికీ, ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు విధించే దేశాల్లో భారత్ ఒకటి. అయితే, ఇండియా టారిఫ్‌లను తగ్గించేందుకు సన్నద్ధంగా ఉన్నారు అని ఇటీవల బ్రైట్‌బార్ట్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. భారత్, అమెరికా మధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు (బీటీఏ) ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల మేరకు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఐదో రౌండ్ చర్చలు జరపడానికి మా బృందం తిరిగి అమెరికాకు వెళ్లింది. కాబట్టి ఆ ఒప్పందం ఇరు దేశాల నాయకుల నిర్ణయాల ప్రకారం జరుగుతుందని అధికారులు చెప్పారు.

## ఎస్‌వీఎస్ బ్రాండ్ పేరుతో కల్లు ప్యాకెట్లు!

### ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల్లో పట్టుబడిన కల్లు ప్యాకెట్లు

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** నిత్యం ఉదయాన్నే అనేక కంపెనీలకు చెందిన పాల ప్యాకెట్లను చూస్తాం. విజయ, దొండ్ల, హెరిటేజ్ ఇలా అనేక రకాల ప్యాకెట్లు మార్కెట్లోని దుకాణాల్లోను, హోటళ్లలో లభిస్తాయి. కాని ఒక హోటల్లో తినుబండరాలతోపాటు ఎస్‌వీఎస్ బ్రాండ్ పేరుతో కల్లు ప్యాకెట్లు పట్టుబడడం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందిని అశ్చర్యానికి గురి చేసింది.గుండ్ల పోచంపల్లి అయోధ్యనగర్ ప్రాంతంలో అనుమతులు లేకుండా హోటల్‌లో కల్లు అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో సీఐ సుభాష్ చందర్,బాలరాజు, ఎస్సైలు అఖిల్, రవిచంద్ర సిబ్బంది కలిసి హోటల్‌పై దాడి చేసి కల్లు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.శంకర్‌గౌడ్ అనే వ్యక్తి హోటల్ నడిస్తు ఉంటాడు.తన హోటల్లో తిను బండరాలతోపాటు 270 లీటర్ల కల్లు ప్యాకెట్లు లభ్యమైనట్లు సీఐ సుభాష్ చందర్ తెలిపారు.ఎస్‌వీఎస్ కల్లు ప్యాకెట్లు ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేసి తీసుక వచ్చాయని ప్రశ్నించిన యజమాని పేరు చెప్పకపోవడంతో నిందితుడు శంకర్ గౌడ్‌తోపాటు కల్లు ప్యాకెట్లను మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. మల్కాజిగిరిలో పరిధిలో కల్లును అనుమతి లేకుండా అమ్మకాలు జరుపు తుండడంతో20 లీటర్ల పట్టుకొని కల్లును నేలపాలు చేసి షాద్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఏఈఎస్ జీవన్ కిరణ్ తెలిపారు.మల్కాజ్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సైదాబాద్ ప్రాంతంలో అనుమతి లేకుండా కల్లు అమ్మకాలు జరుపుతున్న ఇద్దరి వ్యక్తులతను ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 750 లీటర్ల కల్లును స్వాధీనం చేసకున్నారు. కల్లు శాంపిల్‌ను తీసుకొని, పల్లె బిక్షపతి, బోడిగె శ్రీనివాస్ గౌడ్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### పాట్నా ఆస్పత్రిలో కాల్పులు..

## ప్రత్యర్థుల దాడిలో ఖైదీ మృతి



**పాట్నా, జూలై 17:** బీహార్ రాజధాని పాట్నాలోని పారస్ ఆసుపత్రిలో గురువారం ఉదయం జరిగిన దారుణ సంఘటన ఒకటి రాష్ట్రంలో తీవ కలకలం రేపింది. ఐసీయూలో చికిత్స పొందుతున్న ఓ ఖైదీపై దుండగులు కాల్పులు జరిపి హత్య చేసిన ఘటన సీసీటీవీ కెమెరాల్లో రికార్డైంది. ఈ దాడిలో చందన్ మిశ్రా అనే జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న నిందితుడు మరణించాడు. సీసీటీవీ ఫుటేజ్ ప్రకారం, నలుగురు వ్యక్తులు ఆయుధాలతో ఆసుపత్రి కారిడార్‌లోకి ప్రవేశించి, చందన్ మిశ్రా ఉన్న ఐసీయూ గదిలోకి వెళ్లి, అతనిపై అనేక రౌండ్లు కాల్పులు జరిపి, అక్కడ్నుంచి పరారయ్యారు. మృతుడు చందన్ మిశ్రా, బక్సర్ జిల్లాకు చెందిన నేరస్థుడు. 2011లో రాజేంద్ర కేసరి అనే వ్యాపారి హత్య కేసులో దోషిగా తేలి బియూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అతను వైద్య కారణాలతో 15 రోజుల పెరోల్‌పై ఆసుపత్రిలో చేరాడు. పాట్నా ఎస్‌ఎస్‌పీ కార్తికేయ శర్మ వెల్లడించిన వివరాల ప్రకారం, చందన్ మిశ్రాపై బక్సర్‌లో అనేక హత్య కేసులు ఉన్నాయి. ఈ దాడి వెనుక ప్రత్యర్థి గ్యాంగ్ ఉండవచ్చని, ముఖ్యంగా చందన్‌షేరు గ్యాంగ్ మధ్య గత వైరం కారణంగా ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తూ, దుండగులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన బీహార్‌లో రాజకీయ దుమారానికి కారణమైంది. కాంగ్రెస్ పార్టీ ఈ సీసీటీవీ వీడియోను సోషల్ మీడియాలో పంచుకుంటూ, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తింది. రాష్ట్రంలో గూండా రాజ్ నడుస్తోందని ఆరోపించింది. ఆర్‌జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్, బీహార్‌లో ఎవరూ సురక్షితంగా లేరా? 2005 కంటే ముందు ఇలాంటి సంఘటనలు జరిగాయా? అని ప్రశ్నించారు. ఇండిపెండెంట్ ఎంపీ పప్పూ యాదవ్ కూడా ఈ ఘటనను ఖండిస్తూ, రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలని డిమాండ్ చేశారు. ఈ హత్యతో పాటు, ఇటీవల పాట్నాలో జరిగిన ఇతర హత్యలు రాష్ట్రంలో నేరాల రేటు పెరుగుతున్నాయనే ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. పోలీసులు ఈ కేసులో లోతైన దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూలై 17:** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులోముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. సొసైటీ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారంటూ రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్‌రెడ్డి, లక్ష్మయ్యపై 2016లో అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గత నెల 20న వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్‌చేసిన హైకోర్టు, గురువారం ఉత్తర్వులు వెలువరించింది. ఫిర్యాదుదారు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది.

## పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు దంపతులు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జూలై 17, ప్రభాతవార్త :** సీపీఐ మావోయిస్టు, జననాట్య మండలి వ్యవస్థాపక సభ్యులు,సీనియర్ మావోయిస్టు దంపతులు మాల సంజీవ్ అలియాస్ లింగు దాదా మరియు అతని భార్య బొంతం పార్వతి అలియాస్ దీన లు కలిసి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సమక్షంలో గురువారం జనజీవన స్రవంతిలో కలిశారు. సీపీ సుధీర్‌బాబు ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయఎం కార్యాలయం లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ లోని యాప్రాల్ ప్రాంతానికి చెందిన మాల సంజీవ్ 1980లో గద్దర్ నేతృత్వంలో సీపీఐ పీపుల్స్ వార్ లో జన నాట్య మండలి లో అప్పటి సభ్యులైన దప్పు రమేష్, దయ, విద్యా, దివాకర్ తదితరులతో కలిసి భారత దేశం లో సుమారు 16 రాష్ట్రాలలో పీపీల్స్ వార్ గురించి ప్రచారం చేస్తూ గద్దర్ ముఖ్య అనుచరుడు గా పేరు తెచ్చుకున్నారు. 1982 లో కరీంనగర్ హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన పంజాల సరోజ అలియాస్ విద్య ను వివాహం చేసుకున్నారు. కాగా 2002 సంవత్స రంలో ములుగు అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో సంజీవ్ తప్పించుకోగా విద్య మృతి చెందడం జరిగిందని సీపీ తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ పదర మండలానికి చెందిన బొంతం పార్వతి అలియాస్ దీన సైతం 1992 లో నల్లమల ప్రాంతం లో మూవోయిస్ట్ దళం లో చేరారు .పీపుల్స్ గ్రూప్ లో అప్పర్ ప్లా ట్యూ , దళం ,పానగల్ దళం , జన నాట్య మండలి లో చేరి 1998 లో ఏరియా కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టి అందులోనే బాధ్యతలు చేపట్టారు. 2004 లో విశాఖ పట్నం జిల్లా పరిధిలో ఏ ఓ బి ఎస్ జెడ్ సి లో గాలికొండ ఏరియా దళం లో ఎసిఎం గా , 2007 లో దండ కారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ లో తర్వాత చైతన్య నాట్య మంచ్ లో చేరి అదే సమయంలో మాల సంజీవ్ మరియు దీన లు వివాహం చేసుకున్నారు. ఇరువురు కలిసి దండ కారుణ్య ప్రాంతం లో గిరిజనులను మూవోయిస్ట్ పార్టీ వైపు ఆకర్షించే విధంగా పాటలు పాడుతూ బాధ్యతలు నిర్వహించారు. కాగా సంజీవ్ 2002 లో ములుగు జిల్లాల్లో అయిలాపూర్ అడవుల్లో జరిగిన ఈఓఎఫ్‌లో , 2005 లో చత్తీస్ ఘడ్ బీజాపూర్ నేషనల్ పార్క్ ఏరియాలో ఈ ఓ ఎఫ్ నుండి తప్పించుకున్నారు. దీన సైతం 2017 లో మాడ్ డివిజన్ లో జరిగిన ఈ ఓ ఫ్ సంఘటన నుండి తప్పించుకున్నారు. అయితే ఇరువురుపై తలా 20 లక్షలు రూపాయిలు రివార్డ్ ఉన్నట్లు సీపీ వెల్లడించారు. లొంగిలోయిన సంజీవ్, పార్వతిలకు పూర్తి సహాయ సహకారాలు అందించే బాధ్యత తనదే అని సీపీ తెలిపారు.

## ధిక్కరణ కేసులో ఐఏఎస్‌లపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త :** చేపల సీడ్ విషయంలో రాష్ట్ర హైకోర్టు ఉన్నతాధికారులను మందలించింది. చేపల మేతకు సంబంధించిన నగదు చెల్లింపులు చేయాలని గతంలో తాము ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయని ప్రభుత్వ అధికా రులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని పశు సంవర్ధకశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప కుమార్ సుల్తానియా, మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక, డిప్యూటీడైరెక్టర్ టీ శ్రీనివాస్, నాగర్ కర్నూల్, వనపర్తి కలెక్టర్లకు ఫారం1 నోటీసులు జారీచేసింది. కాగా 2023-24 ఏడాదికి తాము అందజేసిన చేపల సీడ్‌కు నగదు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తున్నారంటూ వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శాకాపురానికి చెందిన పుట్టా ఫిష్ సీడ్ ఫాం యజమాని బాలరాజు, ఇతర ఫాం యజమానులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై మూడు వారాల్లో నిర్ణయం తీసుకుని, పిటిషనర్లకు తెలియజేయాలని అధికారులను కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను అమలు చేయడంలేదని పిటిషనర్లు కోర్టు ధిక్కరణ పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. చెల్లింపుల కోసం పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని పిటిషనర్ల తరఫున న్యాయవాది డీఎల్ పాండు తెలిపారు. ప్రతివాదులైన అధికారులు నేరుగా తమ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని కోర్టు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ ఈనెల 30కి వాయిదా పడింది.

## 23 నుంచి బిఆర్క్ అడ్మిషన్ల కౌన్సెలింగ్

### 31 వరకు దరఖాస్తుకు అవకాశం..

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆర్కిటెక్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే బి ఆర్క్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ ఈ నెల 23 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 21న జారీ చేయనున్నారు. బి ఆర్క్ అడ్మిషన్లకి సంబంధించిన అడ్మిషన్ల కమిటీ సమావేశం గురువారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్‌తో పాటు కంప్యూటర్ ఆన్‌లైన్ అడ్మిషన్స్ ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి, బి ఆర్క్ -2025-26 విద్యా సంవత్సరం అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ కుమార్ పాల్గొన్నారు. ఈ నెల 21న బి ఆర్క్ అడ్మిషన్లకి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. ఈ నెల 23 నుంచి 31 వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి.

## బనకచర్ల ప్రాజెక్టును ప్రోత్సహించింది కెసిఆర్

### ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న హరీశ్‌రావు

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** గోదావరిలో మూడు వేల టి ఎంసి ల నీటి వరద ఉంది,ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా మనకు సమస్య లేదు,రాయల సీమ ను రతనాల సీమ చేస్తాను, బెసీన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈ రోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నదని టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ హరీష్ రావు వాదనలలో పస లేదని ఢిల్లీలో నీటి పారుదల అంశాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సిఎం లు, నీటి పారుదల శాఖ మంత్రులు, అధికారుల సమావేశంలో ఏ అంశాలపై ఏమీ మాట్లాడారో స్వయంగా కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చెప్పిన కూడా హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని దుయ్యబట్టారు. మీటింగ్‌లో ఏయే అంశాలు, ఏమి మాట్లాడారో స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.హరీష్ రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప ఆర అంగుళం మెదడు పెంచుకోలేదు, అడ్డగోలు వాదన అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడని విమర్శించారు. సిఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షణ చేయాలనే తలంపు ఆయనలో ఏమాత్రంలేదని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదా లో మాజీ సిఎం, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ కు సవాల్ విసిరారని గుర్తుచేసుకున్నారు. అసెంబ్లీ వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా మేమే ఫామ్ హౌస్ కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము మీరు పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదని మీరు మళ్ళీ సిగ్గులేకుండా సవాళ్ల గురించి మాట్లాడుట్జున్నారు. తెలంగాణ కు అడ్డగోలుగా ద్రోహం చేసినా మీరే మళ్ళీ సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తున్నారు.మీకు దమ్ముంటే అసెంబ్లీ లో పెట్టె చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ లు వచ్చి మీ వాదన చెప్పండని ఆయన సవాల్ విసిరారు.అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తాది,ప్రెస్ మీట్ పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరని హరీష్‌రావుకు హితవు చెప్పారు.

**'సుగుణ ఎమ్మెస్సార్ ఆత్మకుశాంతి చేకూరాలి' :పిసిసి చీఫ్**

మాజీ ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం. సత్యనారాయణ రావ్ సతీమణి సుగుణ మృతి బాధకరమని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంతాపం వ్య క్తంచేశారు. ఎమ్మెస్సార్ సతీమణి సుగుణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుగుణ ఎమ్మెసార్ కుటుంబసభ్యులు బంధువులు మనోధైర్యం కోల్పోవద్దని ఆమె లేని లేటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తంచేశారు.

## సిఐడి చేతికి 'హెచ్‌సిఎ' అక్రమాల కేసు

### కస్టడీకి తీసుకొని నిందితులపై విచారణ

### తొలిరోజు అసోసియేషన్ ఎన్నికపై ఫోకస్

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్సీ కవితపై

### తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిఐడికి లేఖ

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిధుల గోల్‌మాల్, అక్రమాల కేసు సీఐడీ చేతికొచ్చింది. దీంతో లోతుగా దర్యాప్తు చేసేందుకు నిందితులను ఆరు రోజులు కస్టడికి ఇవ్వాలని కోర్టును కోరడంతో అనుమతిచ్చింది. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులు గోల్‌మాల్‌పై జగన్‌మోహన్ రావుతో పాటు నిందితులపై విచారణ ప్రారంభించింది. గురువారం తొలిరోజు హెచ్‌సీఏ ఎన్నికపై ఆరా తీసింది. శ్రీ చక్ర క్లబ్ ఏర్పాటులో సంతకాల ఫోర్జరీ చేసి ఎన్నిక అయిన విధానంపై ప్రశ్నించింది. ఇప్పటికే అరెస్ట్ అయిన అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు,




ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటె, శ్రీచక్ర క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్, ఆయన భార్య శ్రీ చక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవితను సీఐడీ కస్టడీకి తీసుకుంది. కోర్టు ఆదేశాల మేరకు న్యాయవాది సమక్షంలోనే వారిని ఒక్కో అంశంపై క్లియర్‌గా మోసాలపై ప్రశ్నిస్తుంది. అయితే జగన్మోహన్‌రావు అక్కడక్కడ తడబడుతూ సమాధానాలు చెప్పినట్లు తెలుస్తుంది.

**ఐపిఎల్ టికెట్ల వివాదంపై సూత్రధారులెవరు?**

ఐపీఎల్ టికెట్ల వివాదంలో జగన్మోహన్‌రావుయే ప్రధాన సూత్రదారి. ఆయన డైరెక్షన్‌లోనే బ్లాక్‌లో విక్రయాలు, తదితర మోసాల పర్వం సాగిందనేది వాస్తవమే కదా అని ఆయనను అడిగినట్లు తెలుస్తుంది. తమకే ఎలాంటి సంబంధం లేదని సమాధానమిచ్చినట్లు సమాచారం. అయితే మోసం జరిగినట్లు ఎప్పుడు తెలిసింది. నిధులు ఎక్కడ మళ్లించారనే విషయాలపై ప్రశ్నిస్తున్నారు. అయితే ఎవరెవరు హస్తం ఉందనేది అడగడంతో దాటవేసినట్లు అర్థమవుతుంది. అయితే ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రోత్సాహంతోనే జరిగిందనే ఆరోపణలతో సీఐడీకి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లేఖలో పేర్కొంది.

**జగన్మోహన్‌రావుపై ప్రభుత్వం బిసిసిఐకి లేఖ..**

హెచ్‌సీఏ ప్రెసిడెంట్ నుంచి జగన్‌మోహరావు రూ.కోట్ల రూపాయాల మోసాలకు పాల్పడ్డారని, క్రీడాకారులను వంచించడంతో అతన్ని సస్పెండ్ చేసి ఎన్నికను రద్దు చేయాలని ఇటీవల బీసీసీఐకు సర్కార్ లేఖ రాసింది. విజిలెన్స్ రిపోర్ట్‌ను కూడా అందజేసింది.ఆయన మోసాల ఆరోపణలపై అనర్హత వేటు వేయాలని విన్నవించింది. నూతన కమిటిని ప్రకటించాలని వివరించింది. గత 10 ఏళ్లలో బీసీసీఐ నుంచి దాదాపు రూ.500-600 కోట్ల నిధులు వచ్చినా, క్రికెట్ అభివృద్ధికి సంబంధించిన పనులు జరగలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.క్రికెట్ అభివృద్ధి కోసం బీసీసీఐ నుంచి హెచ్‌సీఏకు భారీగా నిధులు వచ్చినా.. హైదరాబాద్‌లో మాత్రం క్రికెట్ అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని.. హైదరాబాద్‌లో క్రికెట్ కోసం ఎలాంటి కొత్త ఆస్తులు కొనలేదని తెలిపారు. హెచ్‌సీఏలో అవినీతి జరిగిందని స్పష్టంగా అర్థమవుతుందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది.

## అమర్‌నాథ్‌యాత్ర తాత్కాలిక రద్దు

### భారీ వర్షాలు, వరదలకు మహిళ మృతి

**రుద్రప్రయాగ్, జూలై 17:** భారీ వర్షాలతో అమర్‌నాథ్‌యాత్రకు సవాళ్లు ఎదురవుతున్నాయి. పెద్ద ఎత్తున వరదలు రావడం, భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. అందువల్లనే యాత్రను రద్దుచేస్తున్నట్లు ఉత్తరాఖండ్ సర్కారు ప్రకటించింది. అమర్‌నాథ్ యాత్రలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వర్ష బీభత్సానికి ఓ నిండు ప్రాణం బలైంది. కొండచరియలు విరిగిన ఘటనలో ఓ భక్తురాలు ప్రాణాలు పోగొట్టుకుంది. భారీ వర్షాల కారణంగా గందర్ బాల్ జిల్లా, బల్తల్ ఏరియాలోని అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే దార్ల పరిస్థితి దారుణంగా తయారయ్యింది. కొండ చరియలు విరిగి బురదమట్టితో కలిసి కిందకు జారిపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధ వారం బల్తల్ దారిలో కొండపైకి వెళుతున్న కొంతమంది భక్తులు బురదలో కొట్టుకు పోయా రు. ఓ మహిళ చనిపోయింది. మరికొంత మంది గాయపడ్డారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్), పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ దళాలు రంగంలోకి దిగాయి. కొండపై చిక్కుకుపోయిన వారిని అక్కడి నుంచి సురక్షితమైన ప్రదేశానికి తరలించాయి. ఇక, భారీ వర్షం కారణంగా అమర్‌నాథ్ యాత్ర సైతం రద్దయింది. యాత్ర పునఃప్రారంభంపై ఎలాంటి క్లారిటీ లేదు. వర్షం



కారణంగా యాత్ర సాగే రెండు దారులు బాగా పాడయ్యాయి. దీంతో ది బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ రంగంలోకి దిగింది. యాత్ర సాగే రెండు దార్లను బాగుచేస్తోంది. జనం చూస్తుండగానే విషాదం.

## వైభవంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

### రూ.344 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు

### 5,474 మందికి లోన్ బీమా చెక్కులు

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త :** ఇందిరా మహిళా శక్తి సంబురాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాన్ని తలపిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వినూత్న కార్యక్రమాలతో మహిళా స్వయం సహాయక బృందాలు సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఇందిరా మహిళా శక్తి సంబురాలు బతుకమ్మ వేడులకు తలపిస్తున్నాయి.ప్రతి నియోజకవర్గంలో వేల సంఖ్యలో మహిళా సభ్యులు పాల్గొంటు తమకు దక్కిన గౌరవాన్ని చాటుతున్నారు. ఆర్థిక విజయాలు సాధించిన మహిళ సంఘాలు మంత్రుల నుంచి సన్మానాలు అందుకున్నాయి.ఈ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటు వడ్డీ చెక్కులను పంపిణి చేస్తున్నారు. మహిళా శక్తిని అభినందిస్తూ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను వివరిస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేస్తున్నారు. మహిళా సంఘాలచే నిర్వహించబడే ఆర్టీసీ నూతన అద్దెబస్సులను, వివిధ వ్యాపారాల ప్రారంభోత్సవాలు చేస్తూ మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నారు.

ఈ సంబురాల్లో భాగంగా మహిళల విజయగాథలు, ప్రభుత్వ ప్రోత్సాహంతో సాగిస్తున్న వ్యాపారాలు, పొందుతున్న ఆదాయం, తమ వ్యాపార అనుభవాలను వేదికలపై వివరించారు. వేల కోట్ల రూపాయల రుణ సదుపాయం కల్పించడంతో పాటు అన్ని వ్యాపారాల్లో తమకు అవకాశం కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 7 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు శుక్రవారంతో ముగియ నున్నాయి. పది రోజుల పాటు నియోజకవర్గాల్లో మహిళా సందోహమే కనిపించింది. ఇందిరా మహిళా శక్తి ఉత్సవాలు మహిళా సాధికారతకు వేదికగా నిలిచాయి. ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా ఈ దఫా మహిళా సంఘాలకు రూ. 344 కోట్ల ను ప్రభుత్వం చెల్లించింది.ఇందులో గ్రామీణ మహిళ సంఘాలకు రూ. 300 కోట్లు , పట్టణ మహిళా సంఘాలకు రూ. 44 కోట్ల చెల్లింపులు చేసింది.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, వారి చే సొంత వ్యాపారాలను ప్రారంబింప చేసేందుకు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో బాగంగా ప్రతి ఏటా కనీసం రూ.25 వేల కోట్లకు తగ్గకుండా బ్యాంక్ లింకేజ్ ద్వారా మహిళా సంఘాలకు ప్రభుత్వమే రూణాలను సమకూర్చుతోంది. మహిళలు తీసుకున్న లోన్లకు సకాలంలో వడ్డీలు చెల్లిస్తోంది. దీంతో పాటు ప్రమాద బీమా, లోన్ బీమా వంటి స్కీంలను అమలు చేస్తుంది. దీంతో ప్రమాద వశాత్తు మహిళా సభ్యురాలు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.10 లక్షల ప్రమాద బీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఎవరన్న మహిళలు నష్టాలతో బ్యాంకు లోన్లు చెల్లించలేని పరిస్థిలో ఉంటే, ఇతర మహిళలకు భారం కాకుండా ప్రభుత్వమే రూ.2 లక్షల వరకు లోన్ బీమా చెల్లిస్తుంది. ఇప్పటివరకు 410 మంది సభ్యులకు ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి రూ. 10 లక్షల రూపాయలు చెల్లించగా, లోన్ బీమా కింద 5474 మంది సభ్యులకు రూ. 2 లక్షల వరకు చెల్లింపులు చేసింది. ప్రమాద బీమా, లోన్ బీమా తోపాటు ప్రజా ప్రభుత్వం సకాలంలో వడ్డీలు చెల్లిస్తుండటంతో ఉత్సాహంగా మహిళా సంఘాల్లో కొత్త సభ్యులు ఉత్సాహంగా చేరుతున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత 1.67 లక్షల మంది మహిళలు మహిళా సంఘాల్లో కొత్తగా సభ్యులుగా చేరారు. దీంతో పాటు మహిళా సంఘాల్లో చేరే సభ్యుల అర్హత వయసును సడలించారు.


గతంలో 18 నుంచి 60 సంవత్స రాల వయసులో గల మహిళలకే అవకాశాలుండగా...ఇప్పుడు 15 65 ఏండ్ల మహిళలకు మహిళా సంఘాల్లో చేరే అవకాశం కల్పించారు. దీంతో పాటు దివ్యాంగ మహిళలకు ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేసే ప్రక్రియ ఊపందుకుంది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలకు ప్రాధాన్యత విశేషంగా పెరుగుతోంది. దీంతో మహిళా స్వయం సహాయక సంఘాల్లో ప్రస్తుతం ఉన్న 64 లక్షల సభ్యత్వాన్ని కోటి వరకు చేర్చే కార్యచరణను అమలు చేస్తున్నారు.ఇందిరా మహిళా శక్తి సంబురాలను విజయవంతం చేసిన సహచర మంత్రులు, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు.

## 24న ఫోన్‌ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇస్తా: కేంద్రమంత్రి బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 17:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన పాపాల కారణంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ నెల 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలంటూ జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయనకు లేఖ రాశారు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించారు. ఈ లేఖపై బండి సంజయ్ స్పందిస్తూ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుంబం, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. పడకగదిలో దంపతుల మాటలను కూడా ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారని మండిపడ్డారు. తనకు తెలిసిన, తన వద్ద ఉన్న సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని అన్నారు.

### ఎసిబి సోదాల సమాచారం లీక్..

## ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు




ఎలక్షన్‌రెడ్డి (ఫైల్)

**హైదరాబాద్ (నాచారం), జూలై 17, ప్రభాతవార్త :** పోలీసు శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హెచ్సీఏ అక్రమాల వ్యవహారంలో ఏసీబీ సోదాల సమాచారాన్ని లీక్ చేశారనే ఆరోపణ నేపథ్యంలో ఉప్పల్ ఇన్స్‌పెక్టర్ ఎలక్షన్ రెడ్డిని గురువారం విధుల నుంచి సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్షన్ రెడ్డి హెచ్సీఏ సెక్రటరీ దేవరాజ్‌కు సహకరించినట్లుగా శాఖాపరమైన విచారణలో వెల్లడైందని తెలియడంతో ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేశారు. మరోవైపు హెచ్సీఏ జనరల్ సెక్రటరీ దేవరాజును అరెస్ట్ చేసేందుకు సిఐడి రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది.

# తెర

## పంచమి ... ఓ శక్తి



హరి హర వీరమల్లు అనేది ఒక భారీ చిత్రం. ఇందులో నటించే అవకాశం రావడమే గొప్ప విషయం. అలాంటిది నాకు పంచమి అనే శక్తివంతమైన పాత్ర లభించిందని హరి హర వీరమల్లు కథానాయిక నిధి అగర్వాల్ చెప్పుకొచ్చారు. జూలై 24న విడుదల కానున్న హరి హర వీరమల్లు సినిమా టీం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. అందులో భాగంగా తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన కథానాయిక నిధి అగర్వాల్.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. క్రిష్ నా పాత్ర గురించి, కథ గురించి వివరించారు. ఆయన చెప్తున్నప్పుడే ఈ సినిమా చేయాలనుకున్నాను. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. పవన్ కళ్యాణ్‌కి, నాకు మధ్య సన్నివేశాలు బాగుంటాయి. అలాగే నా పాత్ర కనిపించే పాటల్లో కూడా వైవిధ్యం ఉంటుంది. పంచమి పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే.. పవన్ కళ్యాణ్‌తో ఒక్క సినిమా చేసినా ఒకటే. పవన్ కళ్యాణ్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. క్రిష్ నన్ను పంచమి పాత్రకు ఎంపిక చేశారు. అలాగే జ్యోతి కృష్ణ సరైన సమయానికి దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు స్పెషల్. జ్యోతి కృష్ణ సాంకేతికంగా గొప్పగా ఆలోచిస్తారు. సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకొని.. ఈ తరానికి తగ్గట్టుగా పని చేస్తారు. ఎ.ఎం. రత్నం గొప్ప నిర్మాత. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. సినిమాని నమ్మి ఇన్నేళ్లు బలంగా నిలబడ్డారు. చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. రత్నంలా అందరూ ఉండలేరు. ఐదేళ్ల పాటు ఈ సినిమాని తన భుజాలపై మోశారు. ఆయనకు హ్యాట్సాఫ్.ట్రైలర్ రాకముందు కొందరు ఈ సినిమా ఎలా ఉంటుందనే అనుమానాలు వ్యక్తం చేశారు. అందరి అనుమానాలను ట్రైలర్ పటాపంచలు చేసింది. మేము ఊహించిన దానికంటే ట్రైలర్‌కి ఇంకా అద్భుతమైన స్పందన లభించింది. ఎంత పెద్ద స్టార్స్ అయితే అంత హంబుల్‌గా ఉంటారేమో అని పవన్ కళ్యాణ్, ప్రభాస్‌లను చూస్తే అనిపించింది. పవన్ కళ్యాణ్ పాత్రలో సులభంగా ఒదిగిపోతారు. ప్రభాస్ చాలా మంచి మనిషి. అందరూ చెప్పినట్టుగానే ఆయన నిజంగానే డార్లింగ్. హరి హర వీరమల్లులో భరతనాట్యం నేపథ్యంలో ఒక సన్నివేశం ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ సమయం ఛాలెంజింగ్‌గా అనిపించింది. పీరియడ్ సినిమాలకు కీరవాణి పెట్టింది పేరు. పైగా ఆస్కార్ విజేత. వీరమల్లుకి అద్భుతమైన సంగీతం అందించారు. ముఖ్యంగా నేపథ్య సంగీతం గురించి అందరూ మాట్లాడుకుంటారు. ఈ సినిమాలో తార తార, కొల్లగొట్టినాదిరో గీతాలు నాకు బాగా నచ్చాయి. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఓ కల్పిత పాత్రను తీసుకొని హరి హర వీరమల్లు కథ రాశారు. పవన్ కళ్యాణ్ రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారు. ఓ రకంగా ఇండియానా జోన్స్ సినిమాకి ఇండియన్ వెర్షన్ లాగా ఈ సినిమా ఉంటుందని చెప్పవచ్చు. పవన్ కళ్యాణ్‌తో సహా టీం అందరం ఎంతో కష్టపడి పనిచేశాం. అందరం కలిసి ఓ మంచి సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఈ చిత్రానికి ప్రేక్షకులు ఘన విజయాన్ని అందిస్తారని నమ్మకం ఉంది అని చెప్పుకొచ్చారు నిధి అగర్వాల్ .

### మానవజాతికి పురుడు పోసిన బ్రమ్మారా..

## ప్రణమిల్లరా...



అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పరదా. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా పరదా సినిమా నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రామంతే తత్ర దేవతా అంటూ సాగిన ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆడది ఎవరు.. ? ఆమెకు ప్రపంచంలో ఉన్న స్థానం ఏంటి.. ? కానీ, సమాజం ఆమెను ఎలా చూస్తుంది.. ? అసలు ఆడదాన్ని సమాజం ఎలా చూడాలి.. ? అనే విషయాలను మొత్తం ఈ ఒక్క పాటలో పొందుపరిచారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రామంతే తత్ర దేవతా అంటే.. ఎక్కడ స్త్రీలను గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. కానీ, కొన్ని మూఢనమ్మకాల వలన చాలామంది అసలు ఆడదాన్ని మనిషిగా చూడడం లేదని ఈ సాంగ్‌లో చెప్పుకొచ్చారు. వనమాలీ అందించిన లిరిక్స్ ఒక్కో పదం ఒక్కో తూటాలా కనిపిస్తుంది. ఇక ఆ లిరిక్స్‌ను అంతే పవర్ ఫుల్ వాయిస్‌తో ఆలపించాడు సింగర్ అనురాగ్ కులకర్ణి. మానవజాతికి పురుడు పోసిన బ్రమ్మారా.. ప్రణమిల్లరా. అమృతమూర్తిగా అవతరించిన అమ్మరా.. అపరంజిరా అనే లైన్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ఇక వీడియోలో అనుపమ భర్త చనిపోతే.. ఆమెను కూడా సతీసహగమనం చేయడానికి తీసుకెళ్తున్నట్లు చూపించారు. అనుపమను కాపాడడానికి సంగీత, రాగ్ మయూర్ ప్రయత్నిస్తున్నట్లు చూపించారు.

### లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు థియేటర్లు దొరకవా?

#### అనుపమ ఎమోషనల్

లేడీ ఓరియెంటెడ్ సినిమాలు అంటే చాలు అందరూ వెనక్కి వెళ్ళిపోతారని, థియేటర్లు దొరకవని ప్రముఖ నటి అనుపమ ఆవేదన వ్యక్తం చేసారు. అప్పుడెప్పుడో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న పరదా చిత్రం లేట్ అవుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ మూవీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈవెంట్‌లో అనుపమ ఎమోషనల్‌గా మాట్లాడారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు థియేటర్లు దొరకడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఒక ఏడాది ముందే పూర్తయినా, విడుదల కోసం చాలా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. ఇది చిన్న సినిమా కాదని, ఇందులో చెప్పే విషయం చాలా పెద్దదని ఆమె అన్నారు. ఈ సినిమా గురించి చివరగా జనవరిలో మాట్లాడుకున్నాం. ఆల్మోస్ట్ ఆరు నెలల తర్వాత ఇప్పుడు ఈవెంట్ చేస్తున్నాం. చాలా టైం పట్టింది. ఏం చేయగలం. ప్రతిసారి మేమేదో ఒక మంచి డేట్ అనుకుని రిలీజ్ చేయాలని భావిస్తాం. ప్రమోషన్‌కి అంతా రెడీ అయేటప్పటికి వేరే సినిమాలు వస్తాయి. పెద్ద సినిమాలు వస్తే మాకు థియేటర్లు దొరకట్లేదు. మేం నెక్స్ట్ వీక్ రిలీజ్ చేద్దాం అనుకుంటే, ఈ సినిమాలు పుష్ అవుతాయి. మళ్ళీ మా సినిమా డిలే అవుతుంది. చాలా రోజుల నుంచి ఇది ఒక లూప్ లో జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేసారు. హీరో సత్యదేవ్, నిర్మాత సురేష్ బాబు హాజరయ్యారు.

### అంతా కలలాగే కరిగే

## చిన్నతనమే ఏమై పోయే..



విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్డమ్. ఇదొక స్పై యాక్షన్ థ్రిల్లర్. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ పాన్ ఇండియా మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. ఇందులో భాగ్యశ్రీ భోర్సే హీరోయిన్ గానటిస్తుండగా.. సత్యదేవ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరియల్ ఆడియన్స్‌ను ఆకట్టుకోగా.. తాజాగా అన్నా అంటేనే అనే సాంగ్ రికల్ వీడియోని లాంచ్ చేశారు. చిన్నతనమే ఏమై పోయే.. నన్ను ఒదిలే నీదే చేయే.. అంతా కలలాగే కరిగే అంటూ సాగిన 'అన్నా అంటేన్నే పాట మ్యూజిక్ లవర్స్‌ను అలరిస్తోంది. అనిరుధ్ రవిచందర్ ఈ పాటకు బ్యూటిఫుల్ మెలోడియస్ ట్యూన్ కంపోజ్ చేయడమే కాదు, ఎంతో అద్భుతంగా ఆలపించారు. అన్నదమ్ముల మధ్య అనుబంధాన్ని చాటిచెప్పేలా లిరిసిస్ట్ కృష్ణ కాంత్ సాహిత్యం అందించారు.

ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. కింగ్‌డమ్‌కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా అన్న అంటేనే గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ, బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే అన్న అంటేనే.. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కింగ్‌డమ్ కోసం అద్భుతమైన కథను ఎంచుకొని, ఆ కథను అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అంచనాలను పెంచుతూనే ఉంది.

తాజాగా విడుదలైన అన్న అంటేనే గీతం దర్శకుడి బలమైన భావోద్వేగ దృష్టిని ప్రతిబింబిస్తుంది.



### ఆయన వలనే

## వైరల్ వయ్యారి నయ్యా

నిజంగా ఈరోజు నాకు వైరల్ వయ్యారి ట్యాగ్ వచ్చిందంటే, అది మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ వల్లే. డీఎస్పీ వైరల్ అయితే.. నేను వయ్యారిని.. అని కథానాయికగా నటిస్తున్న శ్రీలీల అన్నారు. గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి హీరోగా పరిచయమవుతున్న జూనియర్ సినిమాలో ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ప్రపంచ వ్యాప్తంగా 1000కి పైగా స్క్రీన్స్‌లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడారు. మామూలుగా ఒక సాంగ్ ఇచ్చిన తర్వాత వాళ్ళ బాధ్యత అయిపోతుందని చాలామంది అనుకుంటారు. కానీ ఆయన పాట బయటికవచ్చిన తర్వాత కూడా ఆ ఫాంట్ ఎలా ఉండాలి.. ఆ స్టెప్ ఎలా ఉండాలి అని.. సాంగ్ షూట్ జరిగేటప్పుడు సెట్‌కి వచ్చి మా అందరికి ఒక గ్లూకోస్ ఇస్తారు. అందుకే ఆయనొక రాక్ స్టార్. ఇలాంటి పాటలు ఇచ్చినందుకు దేవికి థ్యాంక్స్. సెంథిల్ కుమార్ నా మెంటర్ నా కౌన్సిలర్. జీవితంలో ఎవరికైనా ఏ బాధ ఉన్నా ఆయనతో రెండు నిమిషాలు మాట్లాడితే వాళ్ళు చల్లగా అయిపోతారు. ఆయన చుట్టూ ఒక డివైన్ ఆరా ఉంది. షూటింగ్ అయిపోయిన తర్వాత నిజంగా ఆయన్ను నేను చాలా మిస్ అయ్యాను. ఎన్ని కష్టాలు ఉన్నా ఈ సినిమా కోసం ఆయన ఎంత స్ట్రాంగ్ గా ఉన్నారో నాకు తెలుసు. ఆ దేవుడు ఎల్లప్పుడు ఆయనతో ఉండాలని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు.

## మై బేబి కంట తడిపెట్టిస్తుంది




నిమిషా సాజయాన్ హీరో హీరోయిన్లు గా నెల్సన్ వెంకటేశన్ దర్శకత్వంలో నటించిన తమిళ సూపర్ హిట్ మూవీ డీఎన్ఏను మై బేబి పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సురేష్ కొండేటి. ఆయన యష్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ తో కలిసి తన ఎస్ కే పిక్చర్స్ పై మై బేబి చిత్రాన్ని ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు సురేష్ కొండేటి నిర్మాతగా, దుప్పాడిగట్టు సారిక రెడ్డి, పి.సాయిచరణ్ తేజ కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సురేష్ కొండేటి మాట్లాడుతూ మై బేబి సినిమా తమిళ వెర్షన్ డీఎన్ఏ చూశాక ఈ సినిమాను ఎలాగైనా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అనిపించింది. వాళ్లు చాలా ఎక్కువ రేట్ చెప్పారు. నేను గతంలో చేసిన సినిమాల గురించి వాటి సక్సెస్ గురించి చెప్పాను. అప్పుడు నా మీద నమ్మకంతో వాళ్ల ఈ సినిమా రైట్స్ మా సంస్థకు ఇచ్చారు. ఈ చిత్రానికి నాతో పాటు యష్ ఫిలిం ఫ్యాక్టరీ నుంచి సాయిచరణ్ గారు తోడయ్యారు. ప్రీమియర్ షో వేశాం. మురళీ మోహన్ లాంటి సీనియర్ నటులు చూసి కంటతడి పెట్టుకున్నారు. అప్పుడే ఈ మూవీ ఎంత పెద్ద సక్సెస్ అవుతుంది అనేది అర్థమైంది. ఈ చిత్రానికి అన్ని ఏరియాల నుంచి క్రేజీగా బిజినెస్ జరిగింది. నేను ప్రొడ్యూస్ చేసిన చిత్రాల్లో అన్నింటికన్నా ఎక్కువ థియేటర్స్‌లో మై బేబి రిలీజ్ కాబోతోంది. దాదాపు 350 స్క్రీన్స్‌లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా విడుదలకు వస్తోంది. నైజాంలో 130కి పైగా స్క్రీన్స్ పడుతున్నాయి. ఇన్ని థియేటర్స్ లో నా సినిమా రావడం హ్యాపీగా ఉంది. ఈ నెంబర్స్ ఇంకా పెరుగుతాయి. మంచి మదర్ సెంటిమెంట్ ఉండి, అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న చిత్రమిది. ఐదు అద్భుతమైన ఫైట్స్ ఉంటాయి. డీఎన్ఏ అనే టైటిల్ మనకు రీచ్ కాదని, మై బేబి అనే టైటిల్ పెట్టాం. ఈ టైటిల్ గురించి చెబితే ఒరిజినల్ మూవీ ప్రొడ్యూసర్స్ కూడా ఈ టైటిల్ మేము పెడితే మా మూవీ ఇంకా పెద్ద సక్సెస్ అయ్యేది అన్నారు. మై బేబి సినిమా ట్రైలర్ లాంఛ్‌కు వచ్చిన భరద్వాజ గారికి థ్యాంక్స్. ఆయన ఎంతో బిజీగా ఉన్నా మా కోసం వచ్చారు. మై బేబి సినిమాను థియేటర్స్‌లో చూసి ఆదరించాలని కోరుతున్నా. అన్నారు. దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ సురేష్ కొండేటి ఎన్నో మంచి చిత్రాలను మనకు అందించాడు. అప్పట్లో ఓటీటీలు లేవు కాబట్టి మరో భాషలోని సినిమా మనం చూడాలంటే డబ్బింగ్ లోనే చూడాలి. అలా సురేష్ కొండేటి చేసిన చిత్రాలన్నీ మంచి సక్సెస్ అందుకున్నాయి. "మై బేబి" సినిమా కూడా ప్రీమియర్ షోస్ నుంచి అద్భుతమైన టాక్ తెచ్చుకుంటోంది. ట్రైలర్ చూస్తే స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న చిత్రమిదని తెలుస్తోంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందాలి, సురేష్ కు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా.. అన్నారు. కో ప్రొడ్యూసర్ సాయిచరణ్ తేజ మాట్లాడుతూ మంచి మూవీస్ ప్రొడ్యూస్ చేయాలని ప్రయత్నిస్తున్న క్రమంలో సురేష్ కొండేటి గారు పరిచయమయ్యారు. ఆయన జడ్జిమెంట్ ను మేము నమ్ముతున్నాం.'మై బేబి' సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే ఆశిస్తున్నాం. ఇకపై కూడా సురేష్ గారితో కలిసి సినిమాలు చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఇది మా సంస్థకు తొలి సినిమా. ఈ ప్రయత్నంలో విజయం సాధించేలా మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నా.. అన్నారు.



## ఓజి ఆగేది లేదు..

టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్స్‌లో ఒకరైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న చిత్రాల్లో అత్యధిక అంచనాలు ఉన్న సినిమా ఓజి. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ భారీ ప్రాజెక్ట్ విడుదల తేదీ ఆల్రెడీ సెట్ చేసుకొని సిద్ధంగా ఉంది. అయితే ఈ రిలీజ్ డేట్ పై వస్తున్న ఊహాగానాలపై నిర్మాత డీవీవీ దానయ్య లేటెస్ట్‌గా క్లారిటీ ఇచ్చేసారు. డీవీవీ దానయ్య ఇటీవల మాట్లాడుతూ ఓజి సినిమా చెప్పిన డేట్ సెప్టెంబర్ 25నే వస్తుంది అని కన్ఫర్మ్ చేసేసారు. అయితే ఇదే డేట్‌లో బాలయ్య భారీ చిత్రం అఖండ 2 ఉండేసరికి క్లాష్ ఉంటుంది ఏదొక సినిమా తప్పుకోవాలి అని అనుకున్నారు చాలా మంది. కానీ ఈ క్లాష్ అద్న వాయిదాల విషయంలో తమ ఓజి మాత్రం వెనక్కి వెళ్లడం లేదు అని క్లారిటీ ఇచ్చేసారు. సో అనుకున్న సమయానికే ఓజి బ్లాస్ట్ ఉంటుంది. ఇక ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.

## నేనే కావాలని వచ్చేశావ్..

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా సార్ మేడమ్..ఎ రెగ్యులర్ లౌ స్టోరీ అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విదిదలైన సార్ మేడమ్ టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సార్ మేడమ్ ట్రైలర్ రిలీజ్ చేశారు. నాతో వస్తే లైఫ్ ఎలా ఉంటుందో ఆలోచించకుండా నేనే కావాలని వచ్చేశావు. మా అమ్మానాన్నే నన్ను ఇలా చూసుకోలేదని వాళ్ళే తిట్టుకునే విధంగా నిన్ను చూసుకుంటా అని విజయ్ సేతుపతి డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ మధ్య వచ్చే గొడవలు చాలా ఎంటర్టైనింగ్ గా ఉన్నాయి. పెళ్లి చూపులు, పెళ్లి లాంటి బ్యూటిఫుల్ ఎమోషన్‌తో మొదలైన ట్రైలర్ మమ్మల్నిద్దర్నీ విడదీసేయండి అని నిత్యామీనన్ చెప్పిన డైలాగ్‌తో ఊహించని మలుపు తీసుకోవడం



ఇంట్రెస్టింగ్గా ఉంది. పరోటా మాస్టర్‌గా విజయ్ సేతుపతి కనిపించిన సీన్స్ నవ్వులు పూయించాయి. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లో మాస్ యాక్షన్ కూడా ఉండడం మరింత క్యూరియాసిటీ పెంచింది.

### ప్రపంచవ్యాప్తంగా

## బకాసుర రెస్టారెంట్

ఈ ఆగస్టు 8న తెలుగు సినీ ప్రియులకు బకాసుర రెస్టారెంట్ పేరుతో ఓ విందుభోజనం రెడీ అవుతోంది. ఈ సినిమా చూసిన వాళ్లకు ఓ మంచి విందు భోజనం ఆరగించిన ఫీల్ కలగబోతుందని చెబుతోంది చిత్ర టీమ్. తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం బకాసుర రెస్టారెంట్, ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమోతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. దర్శకుడు మాట్లాడుతూ ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది. సినిమా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మీ హృదయాలను హత్తుకునే ఎమోషన్‌ను ఇస్తుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే సంతృప్తిని పొందుతారు అన్నారు. ఆగస్టు 8న అత్యధిక థియేటర్స్‌తో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రవీణ్, వైవా హర్ష, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్ధస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు, నిర్మాతలు: లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ .



# ఆకాశంలో పుస్తక పఠనం !



సాహిత్యానికి ఆదరణ, పుస్తక పఠనానికి పునరుజ్జీవనం తీసుకురావడానికి రీడింగ్ క్లబ్‌ల ఏర్పాటు ఎప్పటి నుంచో ఉన్నదే. నలుగురు ఔత్సాహికులు కలిసి.. ఏ గదిలోనో మేడమీద, కేఫే దగ్గరో, ఏ చెట్టుకిందో కూర్చుని మరీ వీటిని కొనసాగిస్తుంటారు. కానీ ఆకాశంలో విహరిస్తూ రీడింగ్ సెషన్లు నిర్వహించడం ఎప్పుడైనా చూశారా.. ఒడిశాకు చెందిన వాకింగ్ బుక్ ఫెయిర్స్ సంస్థ, ఇండియా వన్ ఎయిర్ కలిపి ఒడిశాలో జరిగే రాజ పర్బా పండుగను పురస్కరించుకుని ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టాయి. 'లిటరరీ విమెన్ ఫ్లైయింగ్ బుక్ క్లబ్' పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇందులో 11 మంది మహిళలు పాల్గొన్నారు. భువనేశ్వర్ నుంచి జయపుర్ వరకూ.. సెస్‌నా గ్రాండ్ కారావాన్ అనే తొమ్మిది సీట్ల సింగిల్ ఇంజిన్ విమానంలో ఈ జర్నీ మొదలైంది. దీన్ని ఇండియా వన్ యిర్‌కు చెందిన ఫైలట్లు హేమాంజలి భైరం, మౌల్య నారాయణ స్వామి అనీనా కురిర్‌లు నడిపారు. వివిధ నేపథ్యాల నుంచి వచ్చిన మహిళా పాఠకులు ఇందులో పయనించారు. అంతా కలిసి 'ఏ రీడింగ్ లిస్ట్ ఫర్ లిటరరీ విమెన్' నుంచి కొన్ని పుస్తకాలను ఎంచుకుని చదివారు. వాటి గురించి భిన్న కోణాలను స్పృశిస్తూ చర్చలు సాగించారు. సాహితనయం, విమానయానాల్లో మహిళల ప్రాధాన్యతను నొక్కి చెప్పడమే దీని లక్ష్యమని చెబుతున్నారు. వాకింగ్ బుక్ ఫెయిర్స్ సహ వ్యవస్థాపకురాలు శతాబ్ది మిశా. మంచి ఆలోచన కదూ.

# భారీ కొండలపై అద్భుత రూపాలు

**ఆమె కుంచె పడితే క్రూరమృగాలు సైతం ప్రేమమూర్తులుగా దర్శనమిస్తున్నాయి. నగిషీలు చెక్కకుండా. ఉలి పట్టకుండానే బండరాళ్లు... భారీ కొండలు జంతువుల రూపాలుగా మారిపోతున్నాయి. ఈ సృష్టి అంతా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నామోజు లావణ్యది. ఆమె కథ ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**

మాది యాదాద్రి భువనగిరి, నాన్న సురేందర్ సైన్స్‌బోర్డు ఆర్టిస్టుగా పనిచేసేవారు. అమ్మ అన్నపూర్ణ గృహిణి నాకో తమ్ముడు శివ కోవిడ్ దశలోకి అడుగు పెట్టి వరకు ఉన్నంతలో హాయిగా గడిపేవాళ్లం అయితే మా జీవితాల్ని తలకిందులు చేసింది. ముఖ్యంగా నాన్న మరణంతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. దాంతో బతుకుతెరువు కోసం నేను చిత్రకళను ఎంచుకోవచ్చు. అలాగని వేనెక్కడా ప్రత్యేకంగా శిక్షణ తీసుకోలేదు. చిన్నప్పటి నుంచీ నాన్న బొమ్మలు గీస్తుంటే గమనించిన అనుభవంతోనే అయిదో ఏట నుంచే కుంచె పట్టుకున్నా అలాగని చదువుని నిర్లక్ష్యం చేయలేదు. కామెర్‌లో డిగ్రీ పూర్తిచేశా మార్షల్ ఆర్ట్స్‌లోనూ శిక్షలు తీసుకున్నా. 'అందరూ బీటెక్, ఎంటెక్‌లు చేస్తూ... లక్షల ప్యాకేజీలు తీసుకుంటుంటే... నువ్వు బొమ్మలు గీసుకుంటూ ఇలానే ఉండి పోతావా' అంటూ చాలామంది నిరుత్సాహపరిచారు. బండరాళ్లపై బొమ్మలు వేస్తే ఏ ప్రయోజనం? పెళ్లి చేసి పంపించేయండి అని ఇంట్లోవాళ్లనూ మాటలతో బాధపెట్టేవారు. కానీ, నేనవి పట్టించుకోలేదు. కుటుంబ సభ్యులూ అండగా నిలిచారు.

**ఒంటి చేత్తోనే అద్భుతాలు..**

సుద్దముక్కతో మార్కింగ్ కూడా లేకుండానే నేను బొమ్మలేయగలను. ఇటీవలే యాదగిరిగుట్టలో అరణ్య భవనాల్లో భారీ కొండలు, బండరాళ్లపై పులి, ఏనుగు, సింహం, ఎలుగుబంటి, ఖడ్గమృగం, రామచిలుక... వంటి పశు పక్ష్యాదుల్ని చిత్రీకరించారు. వీటిని భువనగిరి జిల్లా స్టేషన్‌శాఖ చూసిన అధికారిణి మెచ్చుకున్నారు. 'వైల్డ్ లైఫ్' అనే అంశంపై మరిన్ని జంతువుల పెయింటింగ్స్ వేసే అవకాశం ఇచ్చారు. అదయ్యాక స్వర్ణగిరి ఆలయంలోని పద్మనాభస్వామి మూర్తిని లైవ్ బోర్డుపై చిత్రీకరించారు. దాన్ని గుడికే కానుకగా ఇచ్చా. ఈ పెయింటింగ్స్ ఇన్‌స్టాలో వైరల్ అయ్యాయి. ఆపై ఖైరతాబాద్ గణేష్, వేయిస్తంభాల గుడి, భద్రాద్రి రామాలయం, చార్మినార్ వంటి వాటిని చిత్రీకరించారు. భవిష్యత్తులో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అక్కడికి వెళ్లే ప్రముఖ ఆలయాల్లోని దేవతామూర్తులు, స్థానిక వన్యప్రాణుల చిత్రాలు గీసి మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలనూ, సంపదనూ కాపాడాలనే సందేశాన్ని వ్యాప్తి చేయాలనుకుంటున్నారు. ఈ కళను. విస్తరించేందుకు చిన్నారులకు శిక్షణ తరగతులు చేస్తారు. నిజానికి ఈ రంగంలో మహిళలు తక్కువ కానీ, ప్రస్తుతం నా పనికి వస్తున్న ఆదరణతో ఈ రంగంలో మరింత ముందుకి వెళ్లాలనే ఉత్సాహాన్నిస్తోంది.





# చర్మానికీ కావాలి బ్రష్ !

**చర్మం మెరవాలంటే కేర్ తీసుకోవాల్సిందే అందుకు ఖరీదైన క్రీములు, లోషన్లు, స్క్రాబ్లు వాడాల్సిందే కదా? ఓసారి డ్రై బ్రషింగ్ ప్రయత్నించమంటున్నారు నిపుణులు..**

ముఖం అందంగా ఉంటే చాలా? శరీరమంతా ఆరోగ్యంగా కనిపించాలనుకునే రోజులివి. రసాయనాలున్న ఉత్పత్తులను వాడే బదులు సహజ మెరుపు తీసుకొచ్చే ప్రయత్నమే డ్రై బ్రషింగ్. దీనికి కేటాయించేదీ మూడు నిమిషాల్లో, యూరోపియన్ రాయల్స్ నుంచి వచ్చిన ఈ ప్రక్రియలో ఏం చేయాలంటే.. బ్రష్ తీసుకుని పాదాల నుంచి మెడ వరకు వృత్తాకారంలో రుద్దుకుంటూ రావడమే ఇందుకు ప్రత్యేకమైన బ్రష్లు మార్కెట్లో దొరుకుతాయి. వాటినే ఉపయోగించాలి. మరీ ఒత్తిడి పెట్టకూడదు.



మృదువుగా రుద్దుకుంటూ రావాలి. ఈ డ్రై బ్రషింగ్ పూర్తయ్యాక స్నానం చేసి, శరీరానికి పోషకాలున్న నూనెల్ని కానీ, మాయిశ్చరైజర్ కానీ రాస్తే మేలు. ఈ విధంగా చేయడం వల్ల మృతకణాలు తొలగడమే కాదు, రక్తప్రసరణ మెరుగవుతుంది. కణితుల పునరుద్ధరణ జరిగి సహజ మెరుపు సాధ్యమవుతుంది ముఖానికీ ప్రత్యేకమైన బ్రష్లుంటాయి.. వీలుంటే వాటిని వాడండి. లేదంటే వదిలేయడమే మేలు. మరి.... ప్రయత్నించారా ఓసారి?

**చెలి చిట్కా**

**వయసునుబట్టి పేస్‌ప్యాక్ ఉపయోగించడం అలవాటు చేసుకోండి. తలారా స్నానం చేయడానికి ముందుగ అయిల్‌బాగా మసాజ్ చేసుకోవాలి. లేదా నిమ్మరసం పెరుగు శనగపిండి కలిపి శరీరానికి మర్ధన చేసి స్నానం చేయండి.**

# బరువు తగ్గించే మూంగ్‌దాల్ చీలా !

**అధిక బరువును తగ్గించుకోవడం కోసం అమ్మాయిలు పడేపాట్లు అన్నీ ఇన్నీ కావు కదా!** అయితే, ఈసారి మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ మూంగ్‌దాల్ చీలానూ చేర్చుకుని చూడండి. బరువు ఇట్టే తగ్గుతారు. ఇదేంటో కొత్తరకం వంటకం అనుకుంటున్నారా? అదేనండీ సింపుల్‌గా చెప్పాలంటే పెసరట్టు. అందు కోసం పెసర పప్పును నానబెట్టి అందులో మిరపకాయ, జీలకర్ర, రుచికి తగినంత ఉప్పు, పసుపు, కొత్తిమీర, అన్నింటినీ వేసి మిక్సీ పట్టండి. దాన్లో కొంచెం నీళ్లను కలిపి అట్టులా వేసు కుంటే సరి ఇందులోని ప్రొటీన్ మెటబాలిజాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆకలినీ అదుపులో ఉంచు తుంది. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ కావడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయులూ అదుపులో ఉంటాయి. పెసర్లలోని ఫైబర్ పొట్టనిండిన భావనను కలిగించి ఎక్కువ ఆహారం తీసుకోకుండానూ సాయపడుతుంది. తద్వారా బరువు వేగంగా తగ్గుతాం! మరి మీకూ కావాలా? ఈ మూంగ్‌దాల్ చీలా!



# పోషకాల అవిసెలు..

**చాక్లెట్లు నుంచి ఓట్‌మీల్ వరకు అన్ని రకాల ఆహారపదార్థాల్లో అవిసెలు కనిపిస్తున్నాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లూ, లిగ్నన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే వీటిని, మహిళలు రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల, హృదయ సంబంధిత, రుతుక్రమ, క్యాన్సర్‌లకు సంబంధించిన వ్యాధులనుతగ్గిస్తాయని టొరంటో విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది.**



- అవిసెలు మహిళల్లో వచ్చే రొమ్ముక్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్లు రాకుండా నివారిస్తాయని కెనడా న్యూట్రిషన్ కౌన్సిల్ పేర్కొంది. వీటిల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు క్యాన్సర్ కణతుల్ని పెరగకుండా నియంత్రిస్తాయి. యుక్తవయసు వారిలో క్యాన్సర్ వచ్చిన వారుంటే రోజూ ఆహారంలో అవిసెలను తీసుకోవడంవల్ల వీటిలో ఉండే లిగ్నన్లు క్యాన్సర్ కణాలతో పోరాడి, వృద్ధి చెందకుండా కాపాడతాయి.
- రుతుక్రమం ఆగిన మహిళలల్లోనే హృద్రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువున్నాయని తెలిసింది. ఇందుకోసం కొంతమంది మహిళలకు సంవత్సర కాలంపాటు రోజూ నాలుగు చెంచాల అవిసెగింజలు ఇచ్చారు. వీటిలో ఉండే లిగ్నన్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించడమే కాకుండి, రక్తనాళాల్లో కొవ్వు పేరుకోకుండా కాపాడాయి. అంతేకాదు రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయని తేలింది. టైఫ్-2 డయాబెటిస్ మెరుగుపడింది.
- ప్రసవానంతరం లేదా నెలసరి ఆగిన మహిళల్లో అరికాళ్లూ, చేతులూ మంట పెడుతుంటాయి. పరిశోధనలో భాగంగా కొంతమంది మహిళలకు రోజూ రెండు చెంచాల అవిసెలు, తృణధాన్యాలను పెరుగు, సలాడ్లు, జ్యూస్‌ల్లో కలిపి ఇచ్చారట. వారం రోజుల్లోనే 57 శాతానికి అరికాళ్ల మంటలు తగ్గినట్లు వారు గమనించారు.

# ఆఫీసులో మీ కోసం

**స్వీయ ప్రేమ, సెల్ఫ్ కేర్.. పేరేదైతేనేం.. మహిళల మానసిక ఆరోగ్యానికి ఇది తప్పని సరి అంటున్నారు నిపుణులు. దీన్ని అనుసరించి. 'మీ టైమ్'పై దృష్టి పెడుతున్న వారూ పెరుగుతున్నారు. అయితే ఇది ఇంటికే పరిమితమా? ఆఫీసులోనూ పాటించండి.**

- ఓవైపు ఒత్తిడి పెరిగిపోతుంది. ఏది ముందు చేయాలన్నది త్వరగా తోచదు. తెల్చుకునేలోగా సమయం వృథా. ఇలాంటప్పుడు పనిని పక్కనపెట్టి 12 నిమిషాల సర్దేయండి. కళ్లముందు గజిబిజి తగ్గితే మనసూ నెమ్మదిస్తుంది. ఆలోచనలూ వస్తాయి.
- చాలామంది డెస్క్ దగ్గరే తినడానికి ఇష్టపడతారు. సమయం కలిసివస్తుంది. నలుగురిలో తినడం ఇబ్బంది అని కారణాలు చెబుతారు. ఒంటరిగానైనా తినండి పర్లేదు. కానీ డెస్క్. వదలండి ఈ ఒత్తిడి వాతావరణం నుంచి కాస్త పక్కకు వెళితేనే మనసుకు విశ్రాంతి. ఒక్కోసారి తినడానికీ సమయం ఉండదు కదా! అందుకే డెస్క్‌లో నట్స్, డ్రైఫూట్స్‌కి చోటివ్వండి. అవసరమైనప్పుడు ఆకలినీ తీరుస్తాయి. డీహైడ్రేషన్ కూడా కొన్నిసార్లు ఇందుకు కారణమే. కాబట్టి, నీళ్లు, ఇన్‌ఫ్యూజ్‌డ్ వాటర్ వంటివి గుర్తుంచుకుని తాగండి.
- గంటలకొద్దీ కూర్చొని చేస్తే శరీరానికే కాదు, మనసుకీ అనారోగ్యమే. ఫోన్‌కాల్స్, చిన్న మీటింగ్స్ ఉంటే పక్కకి వెళ్లండి. మనసుకు విశ్రాంతి దొరకడమే కాదు, సృజనాత్మక ఆలోచనలూ వస్తాయి. రెండు గంటలకోసారి లేచి, అలా అలా నాలుగు అడుగులు వేయడం, కొద్దిపాటి స్ట్రెచింగ్ వంటివి ఒత్తిడిని దూరం చేసి, పనితీరును మెరుగు పరుస్తాయి. అదేపనిగా స్క్రీన్‌నీ చూడొద్దు. అడపాదడపా కళ్ల వ్యాయామాలు చేయాలి.
- ఆఫీసన్నాక కలిసి పని చేయక తప్పదు. చిన్న చిన్న సాయాలూ చేయాలి. కానీ కొందరు అదేపనిగా కదిలిస్తుంటారు. లేదా ఏదీ సొంతంగా చేయకుండా మన సాయం కోరుతుంటారు. పోన్లే అని చేస్తే మన పని వెనకపడుతుంది.
- ఎవరైనా కదిలిస్తారనిపిస్తే హెడ్‌సెట్ పెట్టేసుకోండి. ఎవరి పిలుపూ వినిపించదు. లేదా మొహమాటానికి పోకుండా కాస్త ముఖ్యమైన పనిలో ఉన్నా. ఇది పూర్తవగానే మాట్లాడుకుందాం అని చెప్పేయండి. వాళ్లనీ నొప్పించరు. ఈ పనికీ అడ్డుకాదు. అనవసర కంగారు అసలే ఉండదు.
- చివరగా మీకంటూ సమయం ఇచ్చుకోండి. ప్రతి గంట రెండు గంటలకో అయిదు నిమిషాల బ్రేక్. ధ్యానమే చేస్తారో.. నచ్చిందే చదువుతారో.. నింపాదిగా కాఫీనే తాగుతారో కేటాయించుకోవడం మాత్రం తప్పనిసరి. ఇది రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది.



# పిల్లలు మిమ్మల్ని సీక్రెట్‌గా గమనిస్తారు జాగ్రత్త..

**చెవులలో విన్న దానికంటే కళ్లతో చూసిందే ఎక్కువగా నమ్ముతారు పిల్లలు. ఏ విషయాన్నైనా త్వరగా గ్రహించగలుగుతారు కూడా! ఇక వాళ్లు నేర్చుకునే ప్రతి విషయానికీ ఆద్యులు తల్లిదండ్రులే. అది ప్రవర్తనైనా.. పేరెంట్స్ ఎలా చేస్తే అలా సైలెంట్‌గా ఫాలో అయిపోతుంటారు. అందుకే చిన్నారుల్ని 'సీక్రెట్ అబ్జర్వర్స్' అంటారు. ఇలా పిల్లలు నేర్చుకున్న విషయాలు వాళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. కాబట్టే తల్లిదండ్రులు తమ అలవాట్లు, ప్రవర్తన, నడవడిక.. వంటివన్నీ చక్కగా ఉండేలా జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. మరి, ఇంతకీ పిల్లలు తమ తల్లిదండ్రుల వద్ద నుంచి సిక్రెట్‌గా గ్రహించే ఆ విషయాలేంటి? అవి వారి భవిష్యత్తుకు ఎలా ఉపయోగపడతాయి తెలుసుకుందాం..**

**ఒత్తిడి మంత్రం...**

ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఒత్తిడితో జీవించాల్సిన రోజులొచ్చాయి. అలాగని ఈ ఒత్తిడికి కారణమైన అంశాల్నే తలచుకుంటూ కూర్చుంటే మాసిక ప్రశాంతత కోల్పోవడం తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే ఒత్తిడిని జయించే మార్గాల్ని అన్వేషిస్తున్నారు చాలామంది. వీరు పాటించే రొటీన్‌ని పిల్లలు గమనిస్తుంటారు. దాంతో మానసిక సమస్యల్ని ఎలా అధిగమించాలో వాళ్లకు అర్థమవుతుంది. తద్వారా పెద్దయ్యాక వాళ్లలో సమస్యల్ని సొంతంగా పరిష్కరించుకునే నేర్పు అలవడుతుంది.



**బ్యాలన్స్ చేస్తున్నారా?** ఇటు ఇంటిని, అటు కెరీర్‌ని బ్యాలన్స్ చేసుకోలేక సతమతమవుతుంటారు చాలామంది మహిళలు. ఈ ఒత్తిడిలో కుటుంబ సభ్యులు, పిల్లలకూ తగిన సమయం కేటాయించలేకపోతారు. దీని వల్ల మీరు పిల్లల్ని, మిమ్మల్ని మిస్సయిన భావన కలుగుతుంది. ఇది వారి చిన్న మనసులపై ప్రతికూలప్రభావం చూపుతుంది. పిల్లలకు సెలవులొచ్చినప్పుడు వెకేషన్‌కి ప్లాన్ చేసుకోవడం. పిల్లలు రిలాక్స్ అవడంతో పాటు అటు పిల్లలూ సంతోషపడతారని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు తమ వాళ్లకోసం తగిన సమయం కేటాయించడం ఎంత ముఖ్యమో కూడా పిల్లలు తెలుసుకోగలుగుతారు.

**మీ కోసం.. కాసేపు !**

ఇంట్లో అన్ని పనుల్నీ చక్కగా పూర్తిచేస్తాం.. ఆఫీస్‌లోనూ 'గుడ్ జాబ్' అంటూ మన్ననలందుకుంటాం. కానీ మన కోసం కాస్త సమయం కేటాయించుకోలేకపోతాం. దీనివల్ల ఒకానొక సమయంలో జీవితంపై అసహనం ఏర్పడుతుంది. ఇలా మీ హడావిడిని దగ్గర్నుంచి గమనించిన పిల్లల మనసు పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. అందుకే తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నా తమ కోసం ప్రత్యేకంగా కాస్త సమయం కేటాయించుకోవాలంటున్నారు నిపుణులు.



**మాటల్లో గౌరవం ..** ఇంట్లో దంపతులిద్దరూ మెలిగే విధానం కూడా పిల్లలపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ ఇద్దరూ కోపంగా మాట్లాడుకోవడం, తరచూ గొడవలు పడడం.. వంటివి చేస్తే వాళ్లూ మానసికంగా ఒత్తిడికి గురవుతారు. అదే ప్రేమగా మాట్లాడుకోవడం, గౌరవం ఇచ్చిపుచ్చుకోవడం, ఒకరు చెప్పేది మరొకరు శ్రద్ధగా వినడం, సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం వంటివన్నీ దంపతులు మరింత ప్రేమగా దగ్గరయ్యేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ఇలా వాళ్లు హ్యాపీగా ఉంటే పిల్లలూ సంతోషంగా ఉండగలుగుతారు. తల్లిదండ్రుల్ని చూసి గౌరవ మర్యాదలు, ఎవరితో ఎలా మట్లాడాలి వంటి విషయాలు నేర్చుకోగలుగుతారు. ఇవి వారి భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయి. అలాగే తమ జీవితంలోకొచ్చే భాగస్వామికీ ఎంత విలువివ్వాలో కూడా వారికి అవగతమవుతుంది, ఇదే వారి అనుబంధాన్నీ దృఢం చేస్తుంది.

**కలుపుగోలుగా !** ఈ రోజుల్లో కెరీర్‌లో రాణించాలన్నా, వ్యక్తిగతంగా తమను తాము నిరూపించుకోవాలన్నా అందరితో కలుపుగోలుగా ఉండడం అవసరం. ఇదే వాళ్ల స్నేహ పరిధిని పెంచుతుంది. అయితే ఈ విషయాన్నీ పిల్లలు తమ తల్లిదండ్రుల నుంచే నేర్చుకోగలరంటున్నారు నిపుణులు. అందుకే పేరెంట్స్ తమ స్నేహితులు, బంధువులతో కలుపుగోలుగా మెలగడం ముఖ్యమంటున్నారు. ఈ క్రమంలో ప్రత్యేక సందర్భాల్లో ఒకరి ఇంటికి మరొకరు లంచ్/డిన్నర్‌కి వెళ్లడం, అప్పుడప్పుడూ గెట్ టు-గెదర్ ఏర్పాటు చేసుకోవడం, అవసరాల్లో ఒకరినొకరు ఆదుకోవడం.. వంటివన్నీ పిల్లలపై సానుకూల ప్రభావం చూపుతాయి. ఇవే వారి సామాజిక పరిధిని విస్తరించడంతో పాటు అనుబంధాల విలువనూ తెలిసేలా చేస్తాయి.

# మనసాదేవి

**ఆధ్యాత్మికం**



మనసాదేవి హిందూ ధర్మంలో ఒక ప్రత్యేక స్థానం కలిగిన దేవత. ఆమెను ప్రధానంగా బంగాళాఖాత తీర ప్రాంతాలలో, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, అసోం, ఒడిశా మరియు బంగ్లాదేశ్ ప్రాంతాలలో విశేషంగా పూజిస్తారు. ఆమెను సాధారణంగా "సర్ప దేవత"గా భావిస్తారు. సర్ప భయాన్ని నివారించేందుకు, విష జంతువుల నుండి రక్షణ కోసం, మరియు శాంతి, సంపద కోసం భక్తులు ఆమెను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. మనసాదేవి పుట్టుకకు సంబంధించి పౌరాణిక కథనాలు వివిధ రూపాల్లో లభిస్తాయి. కొన్ని పురాణాలలో ఆమె మహర్షి కశ్యపుని కుమార్తెగా చూపబడింది. మరికొన్ని శైవ సంప్రదాయాలలో ఆమె శివుని మనస్సులోంచి ఉద్భవించిన శక్తిరూపిణిగా పేర్కొనబడింది. ఆమె భర్త జ్రుతు కాగా, కుమారుడు అస్టికుడు. అస్టికుడు జనమేజయుడు నిర్వహించిన సర్పయాగాన్ని ఆపిన ప్రాచీన ఘట్టంలో కీలక పాత్రధారి. మనసాదేవిని కొలిచే ప్రధాన ఉత్సవం నాగపంచమి సందర్భంగా జరుగుతుంది. ఆ రోజున భక్తులు పాలు, పట్టు వస్త్రాలు, పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో చెట్ల కింద లేదా తాత్కాలిక మండపాలలో ఆమెను భక్తులు విశ్వాసపూర్వకంగా పూజిస్తుంటారు.

**ప్రసిద్ధ ఆలయాలు:** హరియాణాలోని మనసాదేవి ఆలయం (పంచకుల) అత్యంత ప్రాచుర్యం పొందిన తీర్థక్షేత్రంగా ఉంది. అలాగే పశ్చిమ బెంగాల్‌లోని బెహులా బిషహరా ఆలయం, తారాపీఠం వద్ద ఉన్న మనసా పీఠం ప్రాచీన విశ్వాసాలకు కేంద్రంగా నిలుస్తున్నాయి. అసోంలోని గ్రామీణ దేవాలయాలూ ప్రత్యేక భక్తిపూర్వకంగా గుర్తించబడుతున్నాయి. మనసాదేవి ఆరాధన భక్తికి, భయ నివారణకు, శాంతికి ప్రతీకగా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఆమెపై నమ్మకంతో ప్రార్థించేవారికి రక్షణ కలిగిస్తారని విశ్వసించబడుతుంది.

**సి. హెచ్.ప్రతాప్**

# ఆటలు బాలలకు బలం !

**మీ పిల్లలను ఒడిలో చేర్పిస్తున్నారా?** అయితే చదువులతో పాటు ఆరుబయట ఎక్కువగా ఆడుకునేలా.. అలాగే వేర్వేరు ఆటాడేలా ప్రోత్సహించండి. చిన్నప్పుడే ఇలా ఆడుకునే పిల్లలకు పై తరగతులకు చేరుకునే సరికి మరిన్ని చలన నైపుణ్యాలు అబ్బుతున్నట్టు ఫిన్‌లాండ్ అధ్యయనం పేర్కొంటోంది. రోజుకు కనీసం అరగంట సేపు స్వతంత్రంగా ఆడినా నైపుణ్యాలు మెరుగవుతుండటం విశేషం. రెండు, అంతకన్నా ఎక్కువ ఆటలాడిన పిల్లల్లో మరింత మెరుగైన ఫలితలూ కనిపిస్తున్నట్టూ తేలింది. సుమారు 600 మంది పిల్లలను పరిశీలించి ఈ విషయాలను గుర్తించారు. ఒకటి కన్నా ఎక్కువ ఆటలాడిన పిల్లలు బాగా నడుస్తుట్టు, పరుగెడుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. చేయి చూపు మధ్య సమన్వయం, చేతులతో వస్తువులను పట్టుకోవటం, విసిరేయటం కూడా బాగా అబ్బుతున్నట్టు బయటపడింది. తరచూ ఆరుబయట ఆడుకునే పిల్లల్లో ప్రాథమిక చలన నైపుణ్యాలు మెరుగ్గా ఉండటంతో పాటు పక్కలకు గెంతే పరీక్షలోనూ మంచి సామర్థ్యం కనబరుస్తుండటం గమనార్హం. కూర్చోవటం, నిల్చోవటం, నడవటం, పరుగెత్తటం, గెంతటం వంటి వాటిని ప్రాథమిక చలన నైపుణ్యాలుగా పరిగణిస్తారు. చురుగ్గా కదలటానికి, లక్ష్యాలను సునాయాసంగా పూర్తి చేయటానికివి తోడ్పడతాయి. విషయ గ్రహణ సామర్థ్యం, మాట జ్ఞానేంద్రియాల అభివృద్ధికీ దోహదం చేస్తాయి.





## ఉమెన్స్ ప్రో గోల్ఫ్‌లో ఆధిక్యంలో అమన్‌దీప్

**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ప్రో గోల్ఫ్ టూర్‌లో తనకు వరుస విజయాలను అందించిన ఫామ్‌లోకి నెమ్మదిగా తిరిగి వస్తున్న అమన్‌దీప్ డ్రాల్ మొదటి రౌండ్‌ల రెండు షాట్‌ల ఆధిక్యాన్ని సాధించింది. క్లోవర్ గ్రీన్స్‌లో జరిగిన హీరో డబ్ల్యూపిజిటి తొమ్మిదవ లెగ్‌లో 16వ మరియు 17వ హోల్స్‌లో అమన్‌దీప్ రెండు చివరి బోగీలను పడగొట్టింది. అయినప్పటికీ ఆమె అనుభవజ్ఞులైన నేహా త్రిపాఠి, సెహెర్ అత్వాల్ కంటే మంచి ఆధిక్యాన్ని కలిగి ఉంది. వారు ఒక్కొక్కరు 71కి 1-అండర్ కార్డ్ చేశారు. మరో ఐదుగురు క్రీడాకారులు విధాత్రి ఉర్స్, అనఘా వెంకటేష్, జాస్మిన్ శేఖర్, స్నేహా సింగ్ మరియు జహన్వీ వాలియా తలా 72 స్కోరుతో టైడ్ -4వ స్థానంలో నిలిచారు. ఈ సీజన్‌లో ఎనిమిది ప్రారంభాల్లో ఒక విజయం సాధించిన అమన్‌దీప్ 2వదానిలో ఒక బర్డీతో ఏడు రంధ్రాల తర్వాత సమానంగా రాగా, ఆ తర్వాత ఆరోదానిలో బోగీ ద్వారా నిష్క్రమించింది. అయితే ఆ తర్వాత ఆమె ఎనిమిదో నుండి 12వ వరకు నాలుగు బర్డీలతో గొప్ప పరుగును సాధించి వాటిలో ఎనితేదీన ఒక బర్డీని జోడించింది. ఆ సమయంలో ఆమె 5-అండర్‌లో ఉంది. రెండు బోగీలు ఆమె 3-అండర్‌కు జారవిడిచినా ఆధిక్యాన్ని కొనసాగించింది. తొమ్మిది నుండి 12వ రౌండ్ వరకు నేహా నాలుగు బర్డీలతో పాటు, ఒక బర్డీ నాలుగు బోగీలను బాగా ఆడింది. సెహెర్ అత్వాల్ మూడు బోగీలకు వ్యతిరేకంగా నాలుగు బర్డీలు చేసింది. ఆ మూడు బోగీలు 9వ మరియు 12వ హోల్స్ మధ్య వచ్చాయి. నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచిన అమెచ్యూర్ సాన్వి సోము మూడు ఈగల్స్‌లో ఒకటితో సహా 73 రౌండ్లతో టాప్ అమెచ్యూర్‌గా నిలిచింది. ఆమెకు ఒక ఈగిల్, ఒక బర్డీ, రెండు బోగీలు, డబుల్ బోగీ ఉన్నాయి. మరో ఇద్దరు క్రీడాకారిణులు, కరిష్మా గోవింద్, అమెచ్యూర్ ఆయుషి దత్తా కూడా అదే రంధ్రంలో ఈగల్స్ నమోదు చేశారు.

కృతి చౌహాన్ మరియు లావణ్య జాడోన్ 73 పరుగులు సాధించడంతో సాన్వి తొమ్మిదో స్థానంలో నిలిచింది. రిధిమా దిలావరి, గౌరీ కర్వాడే, దుర్గా నిట్టూర్ మరియు అన్వీ దహియా సహా నలుగురు క్రీడాకారిణులు 74 పరుగులు సాధించి 12వ స్థానంలో నిలిచారు.

## జపాన్ ఓపెన్‌లో చిరాగ్, లక్ష్య జోడీ ఔట్

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్-2025లో సాత్విక్, లక్ష్య జోడీ రెండో రౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం టోక్యోలో జరిగిన జపాన్ ఓపెన్‌లో అగ్రశ్రేణి భారత షట్లర్లు రెండో రౌండ్‌లో ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నారు,లక్ష్యసేన్, సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జంట మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పురు షుల డబుల్స్ ద్వయం సాత్విక్ మరియు చిరాగ్ ఐదవ సీడ్ చైనా ద్వయం చేతిలో ఓటమిపాలయ్యారు. లక్ష్య సేన్ స్వదేశీ ఫేవరెట్ కోడై నరోకా చేతిలో వరుస గేమ్‌లలో (19-21, 11-21) ఓడిపోయారు. మాజీ ప్రపంచ నంబర్ 1 భారత ద్వయం సాత్విక్ చిరాగ్ 44 నిమిషాల్లో చైనా ద్వయం లియాంగ్ కెంగ్ వీ మరియు వాంగ్ చాంగ్ ద్వయంపై వరుస గేమ్‌లలో (22-24, 14-21) పరాజయం చెందారు.

## బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్: 19 మంది సభ్యుల భారత్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** ఇండోనేషియాలోని సోలోలో ఈ నెల 18 నఉండి ప్రారంభం కానున్న 2025 బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు యువ క్రీడాకారిణి తన్వి శర్మ 19 మంది సభ్యుల భారత బృందానికి నాయకత్వం వహించనుంది. ఈ మేరకు భారత్ జట్టును భారత్ బాడ్మింటన్ అసోసి యేషన్ ఖరారు చేసింది. గత నెలలో జరిగిన యుఎస్ ఓపెన్ సూపర్ 300 ఫైనల్‌కు అద్భుతమైన పరుగుతో ఖ్యాతిని సంపాదించిన తన్వి శర్మ, 2025 బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి అతిపెద్ద పతక ఆశాకిరణ మవుతుంది. 16 ఏళ్ల శర్మ బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 1 స్థానంలో ఉంది. ఈ టోర్నమెంట్ ఖండాంతర ఛాంపియన్‌షిప్‌లు రెండు విభాగాలలో జరుగుతాయి. టీమ్ ఈవెంట్ ఈనెల 18నుండి 22 వరకు, వ్యక్తిగత



పోటీ ఈ నెల 23 నుండి 27 వరకు జరగనుంది. కాగా 1997లో తొలిసారి జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ నుండి ఇప్పటివరకు మొత్తం తొమ్మిది పతకాలను గెలుచుకుంది. 2012లో పివి సింధు, 2018లో లక్ష్య సేన్ చరిత్రలో ఆసియా జూనియర్ ఛాంపియన్లుగా నిలిచిన ఏకైక ఇద్దరు షట్లర్లుగా ఉన్నారు. భారత్ తరపున పతకాలు సాధించిన ఇతర మహిళల జట్టు 2002లో కాంస్య పతకాన్ని మాత్రమే కాకుండా ఖండాంతర టోర్నమెంట్‌లో దేశానికి తొలి పతకాన్ని కూడా అందించింది, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ప్రణవ్ చోప్రా-ప్రజక్తా సావంత్ (2009లో కాంస్య), సమీర్ వర్మ (2011లో రజతం), సింధు (2011లో కాంస్య), భారత మిశ్రమ జట్టు (2011లో కాంస్య), సమీర్ వర్మ (2012లో కాంస్య), మరియు లక్ష్య సేన్ (2016లో కాంస్య). సేన్ మరియు సింధు ఒక్కొక్కరు స్వర్ణం మరియు కాంస్య పతకాలతో బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశం యొక్క అత్యంత విజయవంతమైన క్రీడాకారిణులుగా కొనసాగుతున్నారు.



## భారత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ అర్హత

### ఉజ్బెకిస్థాన్‌పై 3-2 తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** భారత బాలుర అండర్ 17 వాలీబాల్ జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్ అర్హత సాధించింది. థాయ్‌లాండ్‌లోని రాట్చబురిలో జరిగిన ఆసియా వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో సెమీఫైనల్‌కు చేరుకోవడం ద్వారా భారత బాలుర వాలీబాల్ జట్టు తొలిసారిగా ప్రపంచ అండర్ 17, ఛాంపియన్‌షిప్‌కు తన స్థానాన్ని బుక్ చేసుకుంది. వర్గీకరణ రౌండ్ ఓపెనర్‌లో రజత పతక విజేత ఉజ్బెకిస్తాన్‌పై 3-2 తేడాతో (25-21, 25-16, 19-25, 1825, 15 -13) ఉత్కంఠభరితమైన విజయంతో ఆ జట్టు టోర్నమెంట్‌లో తన అజేయ పరంపరను కొనసాగించింది. మొదటి రెండు సెట్లను గెలిచిన తర్వాత, భారత జట్టు నెమ్మదించడంతో ఉజ్బెకిస్తాన్ జట్టు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్న చేసింది. వారు అద్భుతమైన రీతిలో తిరిగి పోరాడి స్కోరును సమం చేసి వత్తిడి తెచ్చింది. అయితే, భారత జట్టు తిరిగి నిర్ణయాత్మక సెట్‌ను గెలుచుకోవడం ద్వారా నిర్ణయాత్మక విజయాన్ని సాధించి ఉజ్బెకిస్తాన్‌ను సెమీఫైనల్‌కు దూరం చేసింది. దీంతో భారత్ ఇప్పుడు తన గ్రూప్‌లో 6 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది, జపాన్ తర్వాత. గ్రూప్ విజేతను నిర్ణయించడానికి సెమీఫైనల్ మ్యాచ్ కోసం రెండు జట్లు తలపడతాయి.

అంతకుముందు, భారత జట్టు థాయిలాండ్, చైనా మరియు ఆస్ట్రేలియాపై వరుసగా మూడు వరుస సెట్ల విజయాలను నమోదు చేసి పూల్ తిలో అగ్రస్థానంలో నిలిచింది మరియు టోర్నమెంట్‌లో టాప్8లో తన స్థానాన్ని నిర్ధారించడానికి సహాయపడింది.

## టీమిండియా హెడ్ కోచ్‌కు టెండర్

### గంభీర్ వైఫల్యాల టెస్ట్ రిపోర్ట్.. ప్రశ్నార్థకంగా టీమిండియా ప్రదర్శన




**న్యూఢిల్లీ:** శుభ్మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు చారిత్రాత్మక మైదానం లార్డ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ను సమర్థవంతంగా ఎదుర్కొంది. కానీ ఓటమిపాలైంది. ఈ ఓటమి తర్వాత, భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలోని టెస్ట్ క్రికెట్ జట్టు ప్రదర్శన ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో మూడో టెస్ట్‌లో ఓటమితో, ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సిరీస్‌ను కోల్పోయే ప్రమాదం భారత జట్టుపై పొంచి ఉంది. గౌతమ్ గంభీర్ నాయకత్వంలో పరిమిత ఓవర్ల ఫార్మాట్లో భారత్ కొన్ని కీలక విజయాలు సాధించినప్పటికీ, టెస్ట్ ఫార్మాట్లో నిరంతర వైఫల్యాలు అతని కోచింగ్ పదవీకాలంపై ప్రశ్నార్థకంగా మారాయి. ఇంగ్లాండ్‌తో ఈ సిరీస్‌ను భారత్ ఓడిపోతే, బిసిసిఐ గంభీర్ భవిష్యత్తును పునరాలోచించే అవకాశం ఉందనే చర్చ క్రికెట్ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు, గంభీర్ సారథ్యంలో భారత్ మొత్తం 13 టెస్టులు ఆడింది. వాటిలో ఎనిమిది ఓడిపోయింది, నాలుగు మాత్రమే గెలిచింది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. గంభీర్ హెడ్ కోచ్ గా పగ్గాలు చేపట్టాకా టీమిండియా స్వదేశంలో న్యూజిలాడ్‌తో 0-3 తేడాతో ఓడిపోయింది. ఇది 12 సంవత్సరాల తర్వాత తొలి స్వదేశీ టెస్ట్ సిరీస్ ఓటమి. దీని తర్వాత, ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా భారత్ 1-3 తేడాతో ఓడిపోయింది. ఇంగ్లాండ్‌తో జరిగిన ప్రస్తుత సిరీస్‌లో టీమిండియా లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టును కోల్పోయింది, తరువాత ఎడ్జ్‌బాస్టన్‌లో తిరిగి పుంజుకుని సిరీస్‌ను 1-1తో సమం చేసింది. కానీ మళ్ళీ మూడవ మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. టీమిండియా ఈ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌ను కాపాడుకోవడానికి అగ్ని పరీక్షగా మారింది. భారత్ ఇప్పుడు మాంచెస్టర్లోని ఓల్డ్ ట్రాఫోర్డ్లో నాల్గవ టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ జూలై 23న ప్రారంభమవుతుంది. దీని తర్వాత, సిరీస్‌లోని చివరి, ఐదవ మ్యాచ్ లండన్‌లోని ది ఓవల్ మైదానంలో జరుగుతుంది. భారత్ సిరీస్ గెలవాలంటే, ఈ రెండు మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. ఇక సిరీస్‌ను డ్రా చేసుకోవాలంటే, భారత్ ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతో పాటు మరొక మ్యాచ్‌ను గెలవాల్సి ఉంటుంది. వీటి అధారంగా టీమిండియా హెడ్ కోచ్ పదవి అధారపడి ఉంటుందని క్రికెట్ బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

## డాలర్ x రూపాయి 86.07




15 పైసలు క్షీణించిన భారత్ కరెన్సీ

**ముంబై, జూలై 17:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఏకంగా 15 పైసలు క్షీణించాయి. గురువారం నాటి కరెన్సీ ట్రేడింగ్‌లో చివరి నిమిషంలో డాలరుకు రూపాయి 86.07 రూపాయలుగా చెలామణి అయింది. విదేశీ నిధులు ఎక్కువగా విత్‌డ్రాచేయడం, ప్రపంచస్థాయిలో ముడిచమురు ధరలు ఒక్కసారిగా అనిశ్చితి నెలకొనడంతో రూపాయి మరింతగా క్షీణిం చింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాల జోరు కూడా కొంత రూపాయి క్షీణతకు తోడయింది. వీటితో పాటుగా ప్రస్తుతం కొనసాగుతూ వస్తున్న భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాపై చర్చలు కూడా రూపాయి మారకంపై ఒత్తిడిని పెంచాయని ఫోరెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇంటర్‌బానయంక్ ఫారిన్ ఎక్చేంజీ వివరాల ప్రకారం చూస్తే డాలరుతో రూపాయి 85.93 వద్ద మారకం జరిగింది. ఒకదశలో అమెరికా డాలర్ 85.80 నుంచి 86.09 మధ్యలో కూడా ట్రేడ్ అయినట్లు తేలింది. చివరిగా 15 పైసలు క్షీణించి ముందురోజు ట్రేడింగ్‌తో పోలిస్తే 86.07వద్ద నిలిచింది. బుధవారం 85.92గా చెలామణి అయింది. ఆసియా కరెన్సీలు కూడా భారీగా క్షీణించాయి.అయితే ఇవేమీ రూపాయికి అంతగా మద్దతు ఇవ్వలేకపోయా యి. 86 స్థాయికి మించి కట్టడిని చేయలేకపోయాయి. ఆర్‌బిఐ త్వరలో వీఆర్ఆర్ఆర్ వేలంపైనా ఈ డాలర్ రూపాయి మారకం విలువల ప్రభావం ఉంటుందని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వయిజర్స్ ఎల్ఎల్‌పీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలి పేర్కొన్నారు. ఇక శుక్రవారం అంటే వారాంతంలో డాలరుతో రూపాయి మారకం విలువలు 85.75నుంచి 86.25 మధ్యలో ఉండవచ్చని ఆయన అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం ఇప్పటికే భారత ప్రతినిధి బృందం అమెరికాలో మకాంవేసింది.

నాలుగురోజుల చర్చల పరంగా చూస్తే కొంతమేర ఈవారాంతానికే ముగిసి ఒప్పందం ఖరారు కావచ్చని అంచనా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇటీవల తాము ఇండోనేసియాతో చేసుకున్న ఒప్పందం తరహాలోనే ఉంటుందని వెల్లడించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్‌ముడిచమురు 0.06శాతం క్షీణించి బ్యారెల్‌కు 68.48 డాలర్లుగా కొనసాగింది. డాలరు బలపడటంతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తమ ఈక్విటీ వాటాలు సుమారు 1858.15 కోట్ల విలువైనవాటిని విక్రయించినట్లు తేలింది.




## అమెరికాలో చైనా ఓఎల్ఇడి ఐఫోన్ల బ్యాన్



**చైనా, జూలై 17:** చైనాకు చెందిన బో (బిఒఇ) డిస్‌ప్లే వాడుతున్న ఐఫోన్లపై అమెరికా నిషేధం విధించనున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఇటీవల అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ ప్రాథమిక రూలింగ్‌తో ఈ ప్రచారానికి మరింత బలం పుంజుకొంది. దీంతో చివరికి ఐఫోన్ తయారీదారు ఆపిల్ స్వయంగా ఈ అంశంపై క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది. చైనాకు చెందిన డిస్‌ప్లే తయారీ సంస్థ బో (బిఒఇ) 2021 నుంచి ఐఫోన్‌కు ఓఎల్ఈడీ ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. ఈ సంస్థ డిస్‌ప్లే తయారీలో తమ వాణిజ్య రహస్యాలను వినియోగిస్తోందని దక్షి ణ కొరియా దిగ్గజం శామ్‌సంగ్ ఆరోపించింది. ఈ విషయాన్ని అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటీసీ) ముందు ఉంచింది. ఈసందర్భంగా ఐటీసీ, శామ్‌సంగ్ వాదనకు మద్దతు ఇచ్చిం ది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టెక్నాలజీని వాడకుండా బో సంస్థపై ఆదేశాలు జారీ చేసింది. శామ్‌సంగ్ రహస్య టెక్నాలజీని అక్రమంగా వినియోగించి తయారుచేసిన ఓఎల్ఈడీ స్క్రీన్‌లను బో, దాని అనుబంధ సంస్థలు వాణిజ్య నిబంధన లకు విరుద్ధంగా అమెరికాలో విక్రయించాలని చూశాయని పేర్కొంది.

ఈ నేపథ్యంలో ఈ ప్యానెల్స్‌ను అమెరికాకు షిప్పింగ్ చేయకుండా నిషేధం విధించింది. దీంతోపాటు.. ఇప్పటికే ఉండిపోయిన స్టాక్‌ను కూడా విక్రయించ కూడదని తేల్చి చెప్పింది. ఆపిల్‌కు ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు బో కూడా ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. వీటిని ఐఫోన్ 15, 16లో వాడుతున్నారు. 17లో కూడా వినియోగించే అవకాశం ఉంది. దీంతో వీటిని వాడిన ఫోన్లపై నిషేధం ఉంటుందనే ప్రచారం జరిగింది. దీనిపై ఆపిల్ స్పందించింది. ఈ కేసులో ఆపిల్ భాగం కాదు. మా ఉత్పత్తులపై ఈ తీర్పు ప్రభావం ఏమీ ఉండదు.. అని 9టూ5మ్యాక్‌కు యాపిల్ కంపెనీ వెల్లడించింది.

## పతంజలి ఫుడ్స్ ఒక్కో షేరుకు 2 షేర్లు బంపర్ బోనస్

**ముంబై, జూలై 17:** పతంజలి గ్రూపునకు చెందిన పతంజలి ఫుడ్స్ బోనస్ షేర్లను ప్రకటించింది. 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయనుంది. అంటే ఒక పతంజలి ఫుడ్ షేరు ఉన్న వారికి రెండు షేర్లు ఉచితంగా లభిస్తాయన్న మాట. ఈ మేరకు జూలై 17న జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. బోనస్ షేర్లను ప్రకటిం చడం ఇదే తొలిసారి. రికార్డు తేదీని వెల్లడిం చాల్సి ఉంది.

బోనస్ షేర్లలో భాగంగా రూ.2 ముఖ విలువ కలిగిన 72,50,12,628 షేర్లను జారీ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రికార్డు తేదీ నాటికి ఎవరి దగ్గరైతే ఫుల్లీ పెయిడ్అప్ ఈక్విటీ షేర్లు ఉంటాయో వారికి ఈ బోనస్ షేర్లు లభిస్తాయి. రెండు నెలల్లోపు అంటే సెప్టెంబర్ 16లోపు బోనస్ షేర్ల జారీ ప్రక్రియను పూర్తి చేస్తారు. బోనస్ షేర్ల ప్రకటన నేపథ్యంలో కంపెనీ షేర్లు 1,861.40 వద్ద స్వల్ప లాభాల్లో ట్రేడవుతున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.